



రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడమే కాదు.. వాటిని నిర్దేశిత గడువులోగా కార్యరూపంలోకి తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం. విశాఖ వేదికగా నిర్వహించిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా 303 ప్రాజెక్టులకు సంబంధించి రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు రావడం రాష్ట్రంపై పారిశ్రామికవేత్తల నమ్మకానికి నిదర్శనం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, వేగవంతమైన అనుమతులు, పారిశ్రామిక సంస్కరణలతో పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం. ఏఐ, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్, పునరుత్పాదక ఇంధనం వంటి భవిష్యత్ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నాం. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి చేరాలన్నదే మా సంకల్పం. ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా.. ప్రతి ప్రాజెక్టును పట్టాలెక్కించి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం.

ఏపీకి 303 ప్రాజెక్టులు

రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులు

- పెట్టుబడుల రక్షణకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్
- పారిశ్రామిక సంస్కరణల్లో ఎస్క్రో ఖాతా ట్రెండ్ సెట్టర్
- వన్ ఫ్యామిలీ వన్ ఏఐ లక్ష్యం... పీ4తో పేదల జీవన ప్రమాణాలు పెంచుతాం
- గోదావరి-కావేరి అనుసంధానంతో దక్షిణాది నీటి సమస్యలకు పరిష్కారం
- 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపులో సీఎం చంద్రబాబు
- ఉపరాష్ట్రపతి, గవర్నర్, కేంద్ర మంత్రి ప్రశంసలు

2

4
పారిశ్రామిక ఒప్పందాల అమలుపై
ఏటా ఆడిట్ రిపోర్ట్

6
సమర్థ నాయకత్వంతో
అద్భుతాలు సృష్టించొచ్చు

రెండో రోజూ పెట్టుబడుల వెల్లువ

- మంత్రి లోకేష్ సమక్షంలో రూ.1,05,634 కోట్ల విలువైన 24 అవగాహన ఒప్పందాలు
- ఈ పెట్టుబడులతో రాష్ట్రంలో 75,055 ఉద్యోగావకాశాలు
- ఏరోస్పేస్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, సెమీకండక్టర్ల రంగాల్లో భారీ పెట్టుబడులు

విశాఖలో జరుగుతున్న సీఐఐ 31వ భాగస్వామ్య సదస్సులో రెండో రోజు కూడా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయి. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ సమక్షంలో 24 కంపెనీలు రూ. 1,05,634 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్ర యువతకు 75,055 ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయి. విమాన, అంతరిక్ష రంగం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా కేంద్రాలు, సెమీకండక్టర్లు, ఆరోగ్య సంరక్షణ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపారు.




16
- మరిన్ని కథనాలు లోపలి పేజీలలో

విశాఖ వేదికగా పెట్టుబడుల సత్తాచాటిన బ్రాండ్ ఆంధ్ర

సిఐఐ సమ్మిట్.. సూపర్ సక్సెస్

- రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు..
- 1.18 లక్షల ఉద్యోగాల అంచనా
- చంద్రబాబు దార్శనికత.. లోకేష్ కార్యాచరణ వేగం
- అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు
- పారిశ్రామిక సామర్థ్యాన్ని చాటుకున్న బ్రాండ్ ఏపీ








20

అభివృద్ధిలో
ఏపీ పరుగులు
- విజనరీ లీడర్ సారథ్యంలో స్వర్ణాంధ్ర సాధన పయనం
- సీఐఐ సదస్సులో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్



- వివరాలు 18 లో..

రూఫ్‌టాప్‌లో దేశానికే
ఏపీ ఆదర్శం
- పలు కంపెనీల ఎంవోయూలు సంతోషం
- సీఐఐ సదస్సులో కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి



- వివరాలు 19 లో..

అభివృద్ధిలో
పోర్టులే కీలకం
- సుదీర్ఘ సముద్రతీరం ఏపీకి పెద్ద వరం
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



- వివరాలు 19 లో..

పారిశ్రామికవేత్తలలో
ఏపీపై విశ్వాసం
- విశాఖ సీఐఐ సమ్మిట్ సూపర్ సక్సెస్
- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంస



- వివరాలు 19 లో..

31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

సీఐఐ సదస్సుతో ఏపీకి 303 ప్రాజెక్టులు

రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులు

- పెట్టుబడుల రక్షణకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్
- పారిశ్రామిక సంస్కరణల్లో ఎస్క్రో ఖాతా ట్రెండ్ సెట్టర్
- వన్ ఫ్యామిలీ వన్ ఏఐ లక్ష్యం...
- పీ4తో పేదల జీవన ప్రమాణాలు పెంచుతాం
- గోదావరి-కావేరి అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలకు పరిష్కారం
- 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణపై ఉపరాష్ట్రపతి, గవర్నర్, కేంద్ర మంత్రి ప్రశంసలు



విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, నిర్దేశిత గడువులోగా వాటిని కార్యరూపంలోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విశాఖపట్నంలో రెండు రోజుల పాటు నిర్వహించిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు–2026 ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి మొత్తం 303 ప్రాజెక్టుల ప్రతిపాదనలు వచ్చాయని, తద్వారా రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించినట్లు వెల్లడించారు.

స్వచ్ఛ షహర్ కేటగిరీలో దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా విశాఖ నిలవడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. ఇలాంటి అద్భుతమైన నగరంలో సీఐఐ భాగస్వామ్య సదస్సును నిర్వహించుకున్నామని తెలిపారు. ‘నేవిగేటింగ్ ద న్యూ వరల్డ్ ఆర్డర్’ థీమ్‌తో ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్, థాట్ లీడర్‌షిప్ అంశాలపై రెండు రోజుల పాటు సదస్సు జరిగిందన్నారు. వివిధ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, కేంద్ర మంత్రులు ఇందులో పాల్గొన్నారని చెప్పారు.

రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి పెట్టుబడులను తీసుకురావడం, ప్రాజెక్టులను కార్యరూపంలోకి తీసుకురావడమే తమ సంకల్పమన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుతో పాటు ఆరు సన్నాహక సమావేశాల ద్వారా పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు. చేనేత క్లస్టర్ల నుంచి ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్ వరకు వివిధ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని వివరించారు. కియా సంస్థ ఏడాదికి అదనంగా రెండు లక్షల కార్ల తయారీ కోసం రూ.18,878 కోట్ల పెట్టుబడికి ముందుకు వచ్చిందని, రిలయన్స్ సంస్థ రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలతో ఒప్పందం చేసుకుందని వెల్లడించారు. 2024 నుంచి వచ్చిన 714 పెట్టుబడి ప్రతిపాదనల్లో 522 ప్రతిపాదనలు వాస్తవ రూపం దాల్చుతున్నాయని తెలిపారు.



13 లైసెన్సుల ద్వారా ఐదు రోజుల్లోనే అనుమతులు

పారిశ్రామిక అనుమతుల విషయంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. నాలా చట్టాన్ని రద్దు చేశామని, కేవలం 13 లైసెన్సుల ద్వారా ఐదు రోజుల్లోనే అనుమతులు ఇచ్చే విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఆటోమేటిక్ అప్రూవల్స్, సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానాలను అమల్లోకి తెచ్చామని, ప్రతి ప్రాజెక్టుకు నిర్దేశిత గడువులోగా అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతా విధానాన్ని ప్రారంభించామని, పారిశ్రామిక సంస్కరణల్లో ఇది ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించేందుకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్టును కూడా అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ చట్టం దేశవ్యాప్తంగా అమలైతే పెద్దఎత్తున పెట్టుబడుల ప్రవాహం వస్తుందని అభిప్రాయపడ్డారు. పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు వాటిని సంరక్షించడం, కార్యరూపంలోకి తీసుకురావడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు.

ఏఐ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో కొత్త లక్ష్యాలు

గతంలో ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకుని తెలుగువారిని ప్రపంచస్థాయి నిపుణులుగా నిలిపామని, ఇప్పుడు ‘వన్ ఫ్యామిలీ వన్ ఏఐ’ విధానం ద్వారా నైపుణ్యం కలిగిన వారిని తయారు చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రతి ఇంటిపైనా సౌర ఫలకాలను ఏర్పాటు చేసి అధిక విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం ఉండగా, ఆంధ్రప్రదేశ్ ఒక్కటే 160 గిగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుందని తెలిపారు. కేంద్రం సహకరిస్తే ఈ లక్ష్యాన్ని మించి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు డ్వాక్రా మహిళలకు చేయూత అందిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్టును పూర్తి చేసుకున్నామని, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ, సౌత్ కోస్టల్ రైల్వే జోన్ వంటి ప్రాజెక్టులు కూడా సాకారమయ్యాయని తెలిపారు.

రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలను పెంచేందుకు పీ4 కార్యక్రమాన్ని

(తరువాయి 3లో..)





31st CII PARTNERSHIP SUMMIT 2026 ® VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

సీఐఐ సదస్సుతో ఏపీకి 303 ప్రాజెక్టులు
రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులు

(2వ పేజీ తరువాయి..)

చేపట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే లక్ష మంది మార్గదర్శులు 11 లక్షల కుటుంబాలను దత్తత తీసుకుని వారికి మద్దతుగా నిలిచారని వెల్లడించారు. కేవలం డబ్బు మాత్రమే జీవన ప్రమాణాలను పెంచలేదని, వారికి అందించే చేయూత, సాధికారతతోనే మెరుగైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమాజంలోని ఉన్నతస్థాయి వర్గాలు పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలనే సంకల్పంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ప్రస్తుతం నీటి భద్రత కీలక అంశంగా మారిందని, గోదావరి–కావేరి నదుల అనుసంధానం దక్షిణాది రాష్ట్రాలకు పరిష్కారం చూపుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. నీటి పంపకాల విషయంలో రాష్ట్రాల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయని, గోదావరి–కావేరి అనుసంధానంతో ఈ విభేదాలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. తమిళనాడు–కర్ణాటక, తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ సహా అన్ని రాష్ట్రాలు నీటి వివాదాలను పరిష్కరించుకుని ముందుకు సాగాలని సూచించారు.

మనమంతా ముందుగా భారతీయులమని, ఆ తర్వాతే రాష్ట్రాలు, ప్రాంతాలని పేర్కొంటూ సామరస్యపూర్వకంగా నీటి పంపకాలు జరగాలని ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో ఏపీ దేశంలో రెండో స్థానంలో నిలిచిందని, ప్రజలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించడంలో రాష్ట్రం ముందుందని తెలిపారు. ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దూసుకువెళ్తోంది: ఉపరాష్ట్రపతి

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ, రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సులో పెట్టుబడి ఒప్పందాలతో పాటు కీలక అంశాలపై మేధోమథనం జరిగిందన్నారు. వచ్చే ఏడాది నిర్వహించే సదస్సుకు కూడా పారిశ్రామికవేత్తలను



ఇప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించడం ఆయన ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఎదురైన ఇబ్బందులను అధిగమించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం అసాధారణమని ప్రశంసించారు.

పోర్టులు, విమానాశ్రయాలు, ఎలక్ట్రానిక్స్, అంతరిక్షం, రక్షణ, పర్యాటక రంగాల్లో రాష్ట్రం పెట్టుబడులను ఆకర్షిస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా దేశం ముందుకు సాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో సాంకేతికత కీలకమైన అభివృద్ధి చోదక శక్తిగా నిలుస్తుందని, ఏఐ వంటి అధునాతన సాంకేతికతను పాలన, పౌరసేవల్లో వినియోగించడం అభినందనీయమన్నారు.

ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యారంగం, ఆవిష్కర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కోవిడ్ సమయంలో భారత్ అభివృద్ధి చేసిన టీకాను 100 దేశాలకు అందించడం ద్వారా దేశం తన సామర్థ్యాన్ని చాటిందన్నారు. ఒప్పందాలకే పరిమితం కాకుండా అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, 'వర్క్ టుగెదర్, గ్రో టుగెదర్, షేర్ ప్రాస్పెరిటీ' విధానంతో ముందుకు సాగాలని సూచించారు.

చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి: గవర్నర్, కేంద్ర మంత్రి

రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, విశాఖలో తొమ్మిదోసారి సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సదస్సు విజయవంతమైందని పేర్కొన్నారు. ఆసియా నుంచి ఆఫ్రికా వరకు వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలకు ఉన్న విశ్వాసం వెల్లడైందన్నారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులతో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీల్ ప్లాంట్, తూర్పు కోస్తా రైల్వే జోన్ వంటి ప్రాజెక్టులు కేంద్ర సహకారంతో సాకారమవుతున్నాయని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, విద్యుత్ రంగంలో సంస్కరణలతో ముఖ్యమంత్రి చంద్రబాబు విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ప్రశంసించారు. ఏపీలో యువత నైపుణ్యాలను పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, 'వన్ ఫ్యామిలీ వన్ ఏఐ ఛాంపియన్' విధానం ద్వారా సాంకేతిక నైపుణ్యాలను ప్రోత్సహించనున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత ఉందని, ఈ నేపథ్యంలో ఏపీ యువతకు నైపుణ్య శిక్షణ అందించడం కీలకమన్నారు. స్వచ్ఛ ఇంధన రంగంలో 114 గిగావాట్ల ఉత్పత్తి కోసం ఏపీ ఒప్పందాలు చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం కేంద్రం కేటాయించిన రూ.లక్ష కోట్లకు పైగా బడ్జెట్‌ను ఏపీ గరిష్ఠంగా వినియోగించుకుంటోందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఏపీకి ఇప్పటికే 7.8 లక్షల యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు దేశంలోనే సమర్థంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రుల్లో ఒకరని ప్రశంసించారు.

మరోవైపు ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ, భారత పరిశ్రమల సమాఖ్య మధ్య ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. రెండు రోజుల సదస్సులో 65 దేశాలకు చెందిన ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొనగా, వ్యాపార సంస్థల మధ్య, ప్రభుత్వం–పరిశ్రమల మధ్య జరిగిన సమావేశాల ద్వారా పెద్దఎత్తున ఒప్పందాలు కుదిరాయి. ముగింపు కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీఐఐ అధ్యక్షుడిగా నియమితులైన సుచిత్రా ఎల్లా పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఘనస్వాగతం









విశాఖపట్నం (చైతన్య రథం): సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌కు గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర బొబ్బిలి కళాకారులు తయారు చేసిన వీణను మంత్రి లోకేష్ ఉప రాష్ట్రపతికి బహుకరించారు. ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు ఉన్నారు.





31st CII PARTNERSHIP SUMMIT 2026 | VISAKHAPATNAM Growth • Partnership • Prosperity | చైతన్యరథం

పారిశ్రామిక ఒప్పందాల అమలుపై..

ఏటా ఆడిట్ రిపోర్ట్

- పెట్టుబడులు వేగంగా కార్యరూపం దాల్చేలా నిరంతర పర్యవేక్షణ
- 2024 జూన్ నుంచి వచ్చిన పెట్టుబడులకు చట్టపరమైన రక్షణ
- పరిశ్రమల అనుమతులకు సెల్ఫ్ సర్టిఫికేషన్... రియల్ టైమ్‌లో క్లియరెన్స్‌లు
- మొత్తం రూ.32.49 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర పెట్టుబడి ప్రతిపాదనలు
- 25 సెక్టోరల్ పార్కుల ఏర్పాటు... ఎంఎస్ఎంఈలకు మరింత ప్రోత్సాహం
- టెక్నాలజీ అర్థం కాకుండా విమర్శించేవాళ్లు ముందు నేర్చుకోండి
- సీఐఐ భాగస్వామ్య సదస్సు అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు



విశాఖపట్నం (చైతన్య రథం): పారిశ్రామిక పెట్టుబడుల ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చేలా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. కుదుర్చుకున్న ఎంఓయూల అమలు పురోగతిపై ప్రతి ఏడాది ఆడిట్ రిపోర్ట్ విడుదల చేస్తామని ప్రకటించారు. 2024 జూన్ నుంచి రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులకు రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకువస్తామని, ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్టును రూపొందించి కేంద్రం ఆమోదానికి పంపుతామని తెలిపారు. విశాఖపట్నంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు సందర్భంగా శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు అనుమతుల ప్రక్రియను మరింత సరళతరం చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. సెల్ఫ్ సర్టిఫికేషన్‌తోనే ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన అనుమతులను రియల్ టైమ్‌లో అందిస్తున్నామని వెల్లడించారు. ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

అమలులోకి ఎస్క్రో ఖాతా

పారిశ్రామిక ప్రోత్సాహకాల చెల్లింపుల్లో విశ్వసనీయత, పారదర్శకత ఉండేలా ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. ఈ ఖాతా నవంబరు 12 నుంచి అమల్లోకి వచ్చిందని చెప్పారు. ఎంఎస్ఎంఈలకు అందించే ప్రోత్సాహకాలను కూడా ఇదే ఖాతా ద్వారా చెల్లిస్తామని వెల్లడించారు. 2024 జూన్ నుంచి తాజా సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ముందు వరకు రాష్ట్రానికి 714 ప్రాజెక్టులకు సంబంధించి రూ.22.60 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. వీటి ద్వారా 19.3 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉందన్నారు. వీటిలో 526 ప్రాజెక్టులకు భూమి, ప్రోత్సాహకాల ఆమోదం లభించిందని, రూ.17.10 లక్షల కోట్ల పెట్టుబడితో 12.9 లక్షల ఉద్యోగాలకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఇప్పటివరకు 303 ప్రాజెక్టులు నిర్మాణం ప్రారంభమైన లేదా నిర్మాణానికి సిద్ధమైన దశకు చేరుకున్నాయని చెప్పారు. వీటి విలువ రూ.7.30 లక్షల కోట్లు కాగా, 7.7 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉందన్నారు. సదస్సుకు ముందు ఐదు దేశాల్లో, అలాగే దేశంలోని ఆరు నగరాల్లో మొత్తం 11 పెట్టుబడి రోడ్‌షోలు నిర్వహించామని తెలిపారు.

విశాఖలో ఏఐ, డేటా సెంటర్లు, కాకినాడలో సముద్ర ఆధారిత పరిశ్రమలు, అమరావతిలో క్వాంటమ్, అనంతపురంలో రక్షణ రంగం, తిరుపతిలో ఎలక్ట్రానిక్స్‌పై ప్రాంతీయ సదస్సులు నిర్వహించామన్నారు. అక్టోబరు 7 నుంచి 26 వరకు జరిగిన ప్రాంతీయ సదస్సుల్లో 194 ఒప్పందాలు కుదిరాయని, వీటి విలువ రూ.86,522 కోట్లు కాగా, 1,47,951 ఉద్యోగాలకు అవకాశం ఉందన్నారు.

నవంబరు 12, 13 తేదీల్లో విశాఖలో జరిగిన ప్రధాన సదస్సులో 109 ఒప్పందాలు కుదిరాయని, రూ.9,02,434 కోట్ల పెట్టుబడులతో 2,00,358 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడిందని వివరించారు. ప్రాంతీయ సదస్సులు, ప్రధాన సదస్సు కలిపి 303 కొత్త ఒప్పందాలు, సుమారు రూ.9,88,957 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు, 3,48,309 ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. దీంతో 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల విలువ రూ.32.49 లక్షల కోట్లకు చేరిందని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వంపై, పారిశ్రామిక విధానాలపై ఉన్న విశ్వసనీయత కారణంగానే కియా సంస్థ మరో ప్లాంటు విస్తరణకు ముందుకొచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. విశ్వసనీయత అనేది రాత్రికి రాత్రే రాదని, దశాబ్దాల కృషి వల్లే వస్తుందన్నారు. రూ.18,878 కోట్ల పెట్టుబడితో పెనుకొండ ప్లాంటు వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని రెండు లక్షల వాహనాల మేర పెంచేందుకు కియా ముందుకొచ్చిందని, దీని ద్వారా అదనంగా 12 వేల ఉద్యోగాలకు అవకాశం ఉందని చెప్పారు. గతంలో కియా సంస్థకు భూమి, నీరు అందించడం ద్వారా పరిశ్రమ ఏర్పాటుకు సహకరించామని, ఇప్పుడు ఆ సంస్థ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ విధానాలతో పారిశ్రామిక ప్రగతి

గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల పారిశ్రామిక రంగంలో ప్రభావవంతమైన మార్పు కనిపిస్తోందని సీఎం అన్నారు. రాష్ట్రంలో 25 సెక్టోరల్ పార్కులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడంతో పాటు భారీ పరిశ్రమలకు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఎంఎస్ఎంఈలకు మద్దతు అందిస్తామని, వివిధ రంగాలకు ఉపయోగపడేలా ఉమ్మడి సదుపాయాల కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. భూములు తీసుకుని పరిశ్రమలు స్థాపించని వారి విషయంలో నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అమరావతిని క్వాంటమ్ కంప్యూటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. క్వాంటమ్ కంప్యూటర్లను రాష్ట్రంలోనే తయారు చేసేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, భవిష్యత్తులో మేడ్ ఇన్ అమరావతి క్వాంటమ్ కంప్యూటర్లు విదేశాలకు ఎగుమతి అయ్యే పరిస్థితి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖలో ఐటీ, పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు డేటా సెంటర్లు, ఏఐ రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

టెక్నాలజీతో అసాధ్యాలు సైతం సుసాధ్యం

ఉపగ్రహాల్లో డేటా సెంటర్ల ఏర్పాటు, అంతరిక్షం నుంచి విద్యుత్ ఉత్పత్తి వంటి వినూత్న అంశాలపై అధ్యయనాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. అంతరిక్షం నుంచి విద్యుత్ అందిస్తామంటే ఎగతాళి చేస్తున్నారని, తుపాను విషయంలోనూ ఇలాగే అన్నారని చెప్పారు. అయితే తుపాను అతలాకుతలం చేసిన తర్వాత టెక్నాలజీని తక్కువ చేసి మాట్లాడిన వాళ్ల నోళ్లు మూతపడ్డాయన్నారు. టెక్నాలజీ అర్థం కాకుంటే నేర్చుకోవడం మంచిదని, ప్రస్తుతం టెక్నాలజీతో అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చన్నారు. వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని సీఎం తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తుల శుద్ధి రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు రైతులకు మేలు చేసేలా ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలో వ్యవసాయ రంగానికి ఏఐ స్టాక్ రూపొందిస్తున్నామని, రైతులకు అవసరమైన సలహాలు అందించేందుకు సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మొండలీజ్ సంస్థతో కలిసి కోకో మిషన్ ఏర్పాటు చేస్తున్నామని, అరకు కాఫీ ఉత్పత్తి, ప్రచారం కోసం ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. స్కిల్ సెన్సస్ ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరులను గుర్తించి, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తామని చెప్పారు. విశ్వవిద్యాలయాల నుంచి ఐటీఐలు, పాలిటెక్నిక్ సంస్థల వరకు అన్నింటినీ అనుసంధానిస్తామని తెలిపారు.

మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీకి ప్రాధాన్యత

రాష్ట్రంలో రోడ్డు, రైలు, విమాన, జల రవాణా అనుసంధానాన్ని మరింత పెంచుతామని ముఖ్యమంత్రి తెలిపారు. నదుల అనుసంధానం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యతలని చెప్పారు. ప్రతి జిల్లాలోని ప్రతి ప్రాంతానికి నీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. వ్యవసాయంతో పాటు సేవారంగం, రవాణా, సరకు నిర్వహణ రంగాల అభివృద్ధి ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఉద్యోగాలు రావాలి, అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు అవసరమని, పెట్టుబడులు ఆకర్షించాలంటే మెరుగైన విధానాలు ఉండాలని సీఎం అన్నారు. దీనికి అవసరమైన విధానాలను తీసుకొచ్చామన్నారు.

రూ.1కే ఎకరం భూమి ఇస్తే చాలా విమర్శలు వచ్చాయని, కానీ పెద్ద ఎత్తున కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. రాష్ట్రాల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలని, పొరుగు రాష్ట్రాల మధ్య సమన్వయం ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. తుపాన్ల సమయంలో పొరుగు రాష్ట్రాల సాయం కోరగా, అవి సహకరించాయని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతోనే నదుల అనుసంధాన ప్రతిపాదన తెచ్చామన్నారు. పరస్పరం సహకరించుకుంటూనే అభివృద్ధి విషయంలో పొరుగు రాష్ట్రాలతో పోటీపడతామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి సహకారం లభిస్తోందని, కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో అభివృద్ధి సాధించాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయమని చెప్పారు. విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం జరిగిందని, 2019-24 మధ్య కాలంలో విభజన వల్ల జరిగిన నష్టం కంటే ఎక్కువ నష్టం జరిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

విశాఖ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

విశాఖలో ఐటీ, పర్యాటక రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంటును పునరుద్ధరించామని, అనకాపల్లిలో స్టీల్ సిటీ వస్తోందని చెప్పారు. విశాఖ నుంచి వివిధ దేశాలకు సముద్రగర్భ కేబుళ్లు వేస్తున్నారని పేర్కొన్నారు. విశాఖకు వచ్చే ప్రతినిధులు నగర వాతావరణం, ప్రజల ఆతిథ్యంతో సంతృప్తి చెందుతున్నారని తెలిపారు. అరకు అందాలను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేస్తామని, వచ్చే భాగస్వామ్య సదస్సుకు వచ్చే ప్రతినిధులను అరకు లోయకు తీసుకెళ్తామని చెప్పారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో పెట్టుబడుల ఆకర్షణతో పాటు అంతర్జాతీయ పరిస్థితులు, వివిధ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి తెలిపారు. పెట్టుబడులు, విజ్ఞాన భాగస్వామ్యానికి ఈ సదస్సు వేదికగా నిలిచిందన్నారు.

మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీలు భరత్, తెన్నేటి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం



ఏపీ ప్రభుత్వంతో దిగ్గజ కంపెనీల ఒప్పందాలు

- సీఐఐ సదస్సు రెండో రోజు సీఎం సమక్షంలో 12 ఎంఓయూలు
- జేఎస్‌డబ్ల్యూ, ఇండియన్ ఆయిల్, ఎయిర్ ట్రంక్-జేసీకే ఇన్ ఫ్రా కంపెనీల ఒప్పందాలు
- ప్రతిష్టాత్మక పీ4 కార్యక్రమానికి చేయూతగా ఐటీసీ, హీరో మోటార్స్ కార్ప్
- ఐటీసీ, హీరో మోటార్స్ కార్పొరేషన్ సంస్థలకు సీఎం చంద్రబాబు అభినందనలు



విశాఖ (చైతన్య రథం): సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెండో రోజూ దిగ్గజ కంపెనీలు ఏపీ ప్రభుత్వంతో పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకున్నాయి. జేఎస్‌డబ్ల్యూ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, గ్రీన్ జెన్, ఎయిర్ ట్రంక్–జేసీకే ఇన్ ఫ్రా, డిక్సన్ టెక్నాలజీస్, కాకినాడ సీపోర్ట్స్ లాంటి ప్రముఖ సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వివిధ ప్రభుత్వ శాఖలతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే తొలిసారి పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములుగా మారుతూ ఐటీసీ, హీరోమోటార్స్ కార్పొరేషన్ ఒప్పందం చేసుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రూ.1,41,585 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి 12 ఒప్పందాలను వివిధ కంపెనీలు చేసుకున్నాయి. ఈ ప్రతిపాదిత పెట్టుబడుల ద్వారా 10,919 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రకాశం జిల్లా కందుకూరులో మైనింగ్ కార్యకలాపాల కోసం జిందాల్ గ్రూప్ రూ.15 వేలకోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ పెట్టుబడి ద్వారా 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. తిరుపతి జిల్లాలో ఆర్బిటల్ డేటా సెంటర్, రాకెట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వంతో అగ్నికుల్ కాస్మోస్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. రూ.510 కోట్ల పెట్టుబడితో 350 మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో రూ.250 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు హాథోర్ రాకెట్ ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. పునరుద్పాక ఇంధన రంగంలో గ్రీన్ జెన్ రెన్యూబుల్ ఎనర్జీ రూ.8 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఏపీనెడ్ క్యాప్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ రంగంలోనే రూ.6,600 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు గానూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కూడా ఒప్పందం చేసుకుంది. డేటా సెంటర్ క్యాంపస్‌ల ఏర్పాటు, 1400 మెగావాట్ల టెలికామ్ సెంటర్ల ఏర్పాటు కోసం ఐటీ విభాగంతో ఎయిర్ ట్రంక్ ఇండియా– జేసికే ఇన్‌ఫ్రా ఒప్పందం చేసుకుంది. రూ.1,03,018 కోట్ల



ప్రతిపాదిత పెట్టుబడితో 3,120 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఎయిర్ ట్రంక్– జేసీకే ఇన్ ఫ్రా సంస్థలు ఒప్పందంలో పేర్కొన్నాయి. డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా రూ.700 కోట్ల పెట్టుబడితో 2,300 మందికి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం కుదుర్చుకుంది. ఇక కాకినాడ పోర్టులో మెకనైజ్డ్ బెర్త్, రీగ్యాసిఫికేషన్ ప్లాంట్, షిప్ బిల్డింగ్, రిపేర్ కాంప్లెక్సు ఏర్పాటు కోసం ఏపీ మారిటైమ్ బోర్డుతో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. రూ.6452 కోట్ల పెట్టుబడితో మెకనైజ్డ్ బెర్త్, రీగ్యాసిఫికేషన్ యూనిట్ ఏర్పాటు చేయటుతో 852 మందికి



ఉద్యోగాలను కల్పించాలని నిర్ణయించినట్టు వెల్లడించింది. రాజధాని అమరావతిలో ఒబెరాయ్ హోటల్ ఏర్పాటు కోసం ఏపీసీఆర్‌డీఏ ఈఐహెచ్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. రూ.175 కోట్ల పెట్టుబడితో, 150 మందికి ఉద్యోగాల కల్పించనున్నట్టు తెలిపింది.

పీ4కు చేయూతగా ఒప్పందాలు

రాష్ట్రంలో అమలు చేస్తోన్న ప్రతిష్టాత్మక పీ4 కార్యక్రమానికి సంబంధించి సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెండు ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర వ్యాప్తంగా 28 జిల్లాల్లో 1,120 మంది ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించేందుకు హీరో మోటార్ కార్పొరేషన్‌తో స్వర్ణాంధ్ర ఫౌండేషన్ ఒప్పందం చేసుకుంది. 10వ తరగతి చదివి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు రూ.2.9 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ అందించేలా హీరో మోటార్స్ కార్పొరేషన్ ఈ ఒప్పందం చేసింది. బ్రిజ్ మోహన్ ముంజాల్ స్కాలర్‌షిప్‌లను విద్యార్థులకు అందించేందుకు గానూ రూ.32.48 కోట్ల మేర ఆర్థిక సాయం అందించేలా హీరో మోటార్స్ కార్పొరేషన్ ఈ ఒప్పందం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 100 గ్రామాల్లోని 25 వేల మంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా ఐటీసీ లిమిటెడ్ స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ తో ఒప్పందం చేసింది. 25 వేల మంది బంగారు కుటుంబాలకు జీవనోపాధి, జీవన ప్రమాణాలు పెంచేలా ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి సమక్షంలో కుదిరిన 11 ఎంఓయూలు, 1 జీవో జారీ ద్వారా రూ.1,41,585 కోట్ల పెట్టుబడులు, 10,919 మందికి ఉద్యోగాల జరుగనుంది.

ప్రాజెక్టుల గ్రౌండింగ్ ముఖ్యం

ఒప్పందాలు చేసుకోవటంతో పాటు ప్రాజెక్టులు గ్రౌండింగ్‌పై దృష్టి పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రాజెక్టులు గ్రౌండ్ చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. బ్రిజ్ మోహన్ లాల్ ముంజాల్ స్కాలర్‌షిప్ ను 1120 మంది విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించేలా హీరో మోటార్స్ కార్పొరేషన్ ముందుకు రావటం సంతోషదాయకమని అన్నారు. ఐటీసీ కూడా సామాజిక బాధ్యతగా పీ4కు సహకారం అందిస్తున్నందుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ లాంటి విద్యా సంస్థలు ముందుకు వచ్చి ఏపీని ప్రయోగశాలగా మార్చుకోవాలని.. పరిశోధనలతో నూతన ఆవిష్కరణలు చేయాలని సీఎం వ్యాఖ్యానించారు. ఏపీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు సామాజిక, ఆర్థిక భద్రత అందించటంలో ముందుందని అన్నారు. యాక్సెస్ టూ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో ఏపీ దేశంలో రెండో స్థానంలో ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబం హ్యాపీ, హెల్తీ వెల్తీగా ఉండాలన్నదే తన తాపత్రయం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.




31st CII PARTNERSHIP SUMMIT 2026 ® VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

సమర్థ నాయకత్వంతో అద్భుతాలు సృష్టించొచ్చు

- సాంకేతిక మార్పులకు అనుగుణంగా ముందుకెళ్లాలి
- భారత అభివృద్ధికి వచ్చే 20 ఏళ్లు అత్యంత కీలకం
- ప్రజలతో నిరంతర అనుసంధానమే మంచి నాయకత్వ లక్షణం
- పాల్కీ శర్మతో ఫైర్ సైడ్ ఛాట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు





విశాఖపట్నం (చైతన్య రథం): సమర్థ నాయకత్వం, దూరదృష్టి, సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముందుకెళ్లే ఆలోచన ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆర్థిక సంస్కరణల తర్వాత దేశంలో సాంకేతిక రంగం కొత్త పుంతలు తొక్కిందని, 1990 తర్వాత ప్రపంచం పూర్తిగా మారిపోయిందని చెప్పారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ పాల్కీ శర్మతో జరిగిన ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

తాను తొలినాళ్లలోనే ఐటీ రంగాన్ని ప్రోత్సహించానని, దాని వల్ల హైదరాబాద్‌తో పాటు తెలుగు ప్రజలకు అంతర్జాతీయంగా కొత్త గుర్తింపు వచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా భారతీయులు కనిపిస్తున్నారని, ప్రతి దేశంలోని ఐటీ సంస్థల్లో తెలుగువారు ఉన్నారని చెప్పారు. తెలుగువారు లేని దేశం లేదంటే అతిశయోక్తి కాదన్నారు. చాలా ఐటీ సంస్థలకు భారత సంతతికి చెందినవారే నాయకత్వం వహిస్తున్నారని, నైపుణ్యం కలిగిన యువత అధికంగా ఉండటం దేశానికి శుభసూచకమని తెలిపారు.

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో తన తొలి సమావేశం గురించి చంద్రబాబు ఆసక్తికరంగా వివరించారు. గతంలో రాజకీయ నాయకులతో సమావేశమయ్యేందుకు బిల్ గేట్స్ పెద్దగా ఆసక్తి చూపలేదని, ఆయనతో భేటీ కోసం కొన్ని వారాల పాటు ప్రయత్నించాల్సి వచ్చిందన్నారు. తొలుత పది నిమిషాల సమయం మాత్రమే ఇచ్చినా, చివరకు 45 నిమిషాల పాటు చర్చించారని గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటు చేయడానికి బిల్ గేట్స్ అంగీకరించడం గేమ్ ఛేంజర్‌గా మారిందని చెప్పారు.

డేటా సెంటర్లతో పర్యావరణానికి ముప్పు లేదు

డేటా సెంటర్ల ఏర్పాటుతో పర్యావరణంపై ప్రభావం పడుతుందన్న విమర్శలను పాల్కీ శర్మ ప్రస్తావించగా, ముఖ్యమంత్రి స్పందించారు. డేటా సెంటర్ల వల్ల పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని, నీటి వినియోగంపై కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. గోదావరి జలాల్లో ప్రతి ఏడాది సుమారు మూడు వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని చెప్పారు. పోలవరం ఎడమ కాల్వ ద్వారా విశాఖపట్నానికి వంద టీఎంసీల నీటిని తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. డేటా సెంటర్లకు సుమారు 3.5 టీఎంసీల నీరు అవసరమవుతుందని, గోదావరి జలాలను వినియోగించుకుంటే డేటా సెంటర్లతో పాటు తాగునీరు, సాగునీరు, పారిశ్రామిక అవసరాలకూ సమృద్ధిగా నీటిని అందించవచ్చని తెలిపారు. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్‌ను కూడా గ్రీన్ ఎనర్జీ ద్వారా అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

జనాభా విధానంపై ఆలోచనల్లో మార్పు

డెమోగ్రాఫిక్ డివిడెండ్, జనాభా విధానంపై తన ఆలోచనలను అమలు చేయడం సాధ్యమేనా అన్న ప్రశ్నకు చంద్రబాబు సమాధానమిచ్చారు. గతంలో ఒకరు లేదా ఇద్దరు పిల్లలకే పరిమితం కావాలని తాను సూచించానని, అయితే వివిధ దేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలను పరిశీలించిన తర్వాత తన ఆలోచనలను మార్చుకున్నానని చెప్పారు. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలను కనాలని తాను సూచిస్తున్న విధానాన్ని అమలు చేయడం సులభం కాదని అంగీకరించారు. అయినప్పటికీ దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మేలు జరుగుతుందని భావించిన విషయాన్ని చెబుతూనే ఉంటానన్నారు.

దేశానికి మోదీ సరైన నాయకుడు

జాతీయ రాజకీయాల్లో వివిధ పార్టీలతో పొత్తులు, సైద్ధాంతిక విభేదాల గురించి పాల్కీ శర్మ అడిగిన ప్రశ్నకు చంద్రబాబు స్పందిస్తూ.. 1991కు ముందు లెఫ్ట్‌వింగ్, రైట్‌వింగ్ వంటి రాజకీయ ధోరణులు బలంగా ఉండేవని, ప్రస్తుతం పరిస్థితులు మారాయని చెప్పారు. ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధే ఇప్పుడు ప్రధాన అజెండాగా మారాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి ప్రధాని నరేంద్ర మోదీనే సరైన ఎంపిక అని, ఆయన సరైన నాయకుడని స్పష్టం చేశారు. భారతదేశ అభివృద్ధికి రాబోయే 20 ఏళ్లు అత్యంత కీలకమని, ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోకూడదని అన్నారు.

ఓట్ల తొలగింపుపై అపోహలు వద్దు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై వస్తున్న ఆందోళనలు, విమర్శలపైనా ముఖ్యమంత్రి స్పందించారు. ప్రతి 20 నుంచి 25 ఏళ్లకోసారి ఎస్ఐఆర్ నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటు తొలగిపోయిందంటూ ఫిర్యాదులు రాలేదని చెప్పారు. ప్రతి రాజకీయ పార్టీకి గ్రామస్థాయిలో నెట్‌వర్క్ ఉంటుందని, దాన్ని సమర్థంగా వినియోగించుకుంటే ఏ ఒక్క ఓటూ మిస్ కాకుండా చూసుకోవచ్చన్నారు. ఓట్ల తొలగింపుపై వస్తున్నవి అపోహలేనని, అవి వాస్తవాలు కావని పేర్కొన్నారు. అపోహల ఆధారంగా రాజకీయం చేయడం సరికాదన్నారు.

ప్రజలతో నిరంతర అనుసంధానమే నాయకత్వం

యువతతో పాటు ప్రజల ఆలోచనా విధానాల్లో వస్తున్న మార్పులపై పాల్కీ శర్మ అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. ప్రజలతో నిరంతరం మమేకమై ఉండాలని చంద్రబాబు చెప్పారు. వివిధ వర్గాల అభిప్రాయాలను తెలుసుకుని, వాటికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటే ఆందోళనలకు అవకాశం ఉండదన్నారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో వారి అభిప్రాయాలను ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలతో నిరంతర అనుసంధానం, సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడమే మంచి నాయకత్వ లక్షణాలని పేర్కొన్నారు.

గతంలో అధికారంలో ఉన్నప్పుడు పాలనపై ఎక్కువ దృష్టి పెట్టి రాజకీయ అంశాలను తక్కువగా పట్టించుకున్న సందర్భాలున్నాయని చంద్రబాబు అంగీకరించారు. ఏదో ఒకటి చేయాలనే తపనతో పరిపాలనపైనే ఎక్కువగా దృష్టి సారించడం వల్ల ఎన్నికల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని చెప్పారు. రాజకీయాలు, పరిపాలన మధ్య సమతుల్యత లోపించడమే అందుకు కారణమన్నారు. ఈసారి ఆ రెండింటి మధ్య సమన్వయం పాటిస్తున్నామని, గతంలో ఎదురైన తప్పులు పునరావృతం కాకుండా చూసుకుంటామని స్పష్టం చేశారు. జనసేన, బీజేపీలతో కూటమిగా చక్కటి సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీ 25 శాతానికే పరిమితమైందని పేర్కొన్నారు.

విపత్తుల ప్రభావం తగ్గించేందుకు చర్యలు

కొన్ని సందర్భాల్లో తమ ప్రమేయం లేకుండానే సమస్యలు ఎదురవుతాయని, వాటిని కూడా సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రయత్నిస్తున్నామని చంద్రబాబు చెప్పారు. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ప్రభావం దేశంతో పాటు రాష్ట్రంపైనా పడిందని, దాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం తన వంతు ప్రయత్నాలు చేస్తోందన్నారు. తుఫాన్లు, ఎల్‌నినో వంటి ప్రకృతి విపత్తుల ప్రభావం ప్రజలపై పడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. మహిళల పట్ల కొందరు దారుణంగా ప్రవర్తిస్తున్నారని, వారిని వేధించే వారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని స్పష్టం చేశారు.



31st CII PARTNERSHIP SUMMIT 2026 | VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

ఇంటికో పారిశ్రామికవేత్త.. ఏపీ లక్ష్యం







- రాష్ట్రంలో 25 పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థల అభివృద్ధి
- స్టార్టప్‌లకు అవసరమైన సహకారం, ప్రోత్సాహం అందిస్తాం
- ఆంధ్రప్రదేశ్ స్టార్టప్ ఎక్స్‌ఛేంజ్ కార్యక్రమంలో మంత్రి లోకేష్
- 31 స్టార్టప్‌లకు తొలివిడతగా రూ.2.11 కోట్ల ఆర్థికసాయం
- ఆరుగురు ప్రతిభావంతులైన స్టార్టప్ నిర్వాహకులకు సత్కారం

విశాఖపట్నం (చైతన్య రథం): ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయడమే ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా రాష్ట్రంలోని ఆవిష్కరణలు, స్టార్టప్‌ల సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టార్టప్ ఎక్స్‌ఛేంజ్ (అపెక్స్) కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి చెందిన ఆరుగురు ప్రతిభావంతులైన స్టార్టప్ నిర్వాహకులను అభినందించి, ప్రత్యేక జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్రానికి చెందిన 31 స్టార్టప్‌లకు తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ స్టార్టప్ అండ్ ఇన్నోవేషన్ పాలసీ-2024 కింద తొలివిడతగా రూ.2.11 కోట్ల ఆర్థికసాయాన్ని మంత్రి లోకేష్ చేతుల మీదుగా అందించారు. ఈ ఆర్థికసాయానికి సంబంధించిన ఆమోద పత్రాలు, చెక్కులను ఆయా స్టార్టప్ సంస్థలకు అందజేశారు.

రాష్ట్రంలో 25 పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థల అభివృద్ధి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. “రాష్ట్రంలో 25 విభిన్న పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నాం. సిమెంట్ వంటి సంప్రదాయ రంగాల నుంచి క్వాంటం సాంకేతికత వంటి అత్యాధునిక రంగాల వరకు ఈ వ్యవస్థలను నిర్మిస్తున్నాం. ఎంఎస్ఎంఈ ప్రదర్శనను సందర్శించినప్పుడు అక్కడ ఎన్నో అద్భుతమైన విజయగాథలు విన్నాను. అవి ఎంతో స్ఫూర్తినిస్తాయి. ముఖ్యంగా క్వాంటం కంప్యూటింగ్‌కు అవసరమైన విడిభాగాల తయారీ వైపు కొన్ని కంపెనీలు తమ వ్యాపారాలను మలచుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. ఏపీలో క్వాంటం పర్యావరణ వ్యవస్థను కూడా అభివృద్ధి చేస్తున్నాం. సిమెంట్, స్టీల్, పునరుత్పాదక ఇంధనం, ఇంగాట్, సోలార్, వేఫర్, సెల్ తయారీ, ఎయిర్ కండిషనింగ్, ఆక్వా, క్వాంటం, వైద్య పరికరాలు, ఔషధాలు, డేటా వ్యవస్థ వంటి మొత్తం 25 రంగాలకు సంబంధించిన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నాం. ప్రతి వ్యవస్థలో నిలువు, సమాంతర అనుసంధానం ఉంటుంది. ఒక మొబైల్ ఫోన్ తయారు కావాలంటే అనేక విడిభాగాలు ఒకచోట కలవాలి. బ్యాటరీ, కెమెరా మాడ్యూల్, కెమెరా లెన్స్, స్క్రీన్, ఇతర ఉపకరణాలు, ప్యాకేజింగ్, పరీక్షలు.. ఇలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి. ఈ మొత్తం సరఫరా వ్యవస్థ, తయారీ ప్రక్రియ దాదాపు 100 కిలోమీటర్ల పరిధిలోనే అందుబాటులో ఉండాలి. ఇదే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం పనిచేస్తోంది. నైపుణ్యాభివృద్ధికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం” అన్నారు.

“రాష్ట్రంలో అరుదైన భూ ఖనిజాలు అందుబాటులో ఉన్నాయి. బీచ్ శాండ్ నుంచి వీటి తవ్వకాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచస్థాయి విద్యాసంస్థలతో కలిసి ఒక అత్యుత్తమ నైపుణ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి, దానికి అనుగుణంగా ప్రత్యేక పాఠ్యప్రణాళిక రూపొందించడానికి కృషి చేస్తున్నాం. చిన్న తరహా మాడ్యులర్ అణు రియాక్టర్ల రంగంలో కూడా మన దేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అవసరమైన ఇంజనీర్లను తయారు చేయాల్సిన అవసరం ఉంది” అని వివరించారు.

రతన్ టాటా అందరికీ స్ఫూర్తి

“రతన్ టాటా మనందరికీ నిజమైన స్ఫూర్తి. ఆయన నాయకత్వం మనందరినీ ప్రేరేపిస్తుంది. మనం మరింత ఉన్నత విజయాలు సాధించే దిశగా ముందుకు సాగుతున్నప్పుడు నైతిక విలువలు, నిజాయతీతో కూడిన మార్గదర్శకత్వం ఎంతో ముఖ్యం. రతన్ టాటా గారు భారతదేశానికి అందించిన గొప్ప విలువలు ఇవే. ఆయన ప్రతి భారతీయుడు గర్వపడేలా చేశారు. అందుకే ఈ పర్యావరణ వ్యవస్థకు ఆయన పేరు పెట్టడం జరిగింది. మీ అందరితో కలిసి ఈ సమగ్ర వ్యవస్థను నిర్మించడానికి మేం ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాం” అని మంత్రి లోకేష్ వ్యాఖ్యానించారు.

ఇంటికో పారిశ్రామికవేత్త ఏపీ లక్ష్యం

“ఇంటికో పారిశ్రామికవేత్త ఏపీ లక్ష్యం. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే విధంగా ఒక వ్యవస్థను రూపొందిస్తున్నాం. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నది మన ముఖ్యమంత్రి గారి సంకల్పం, లక్ష్యం. ఆయనకు ఉన్న అపారమైన అనుభవం వల్ల మేం సరైన దిశలో ప్రయాణిస్తూ.. అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతున్నాం. ఆయనకు మద్దతుగా యువతరంతో కూడిన, కొత్త ఆలోచనలతో కూడిన మంత్రుల బృందం ఉంది. ముఖ్యమంత్రి గారి దార్శనికతను సమర్థవంతంగా అమలు చేయడం మా బాధ్యత” అన్నారు.

స్కైరూట్, సాగర్ డిఫెన్స్ సంస్థలే ఉదాహరణ

పెట్టుబడులతో వచ్చే పారిశ్రామికవేత్తలపై నమ్మకంతో, వారికి అండగా నిలవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇందుకు స్కైరూట్, సాగర్ డిఫెన్స్ సంస్థలే ఉదాహరణ. స్కైరూట్‌పై నమ్మకంతో 18 నెలల క్రితం స్పేస్ సిటీలో 300 ఎకరాల భూమిని కేటాయించాం. మరోవైపు సాగర్ డిఫెన్స్ సంస్థ రానున్న రోజుల్లో ఐపీవోకు వెళ్లనుంది. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా సముద్ర రంగంలో ఉపయోగించే డ్రోన్లను సాగర్ డిఫెన్స్ సంస్థ తయారుచేస్తోంది. ఒక పారిశ్రామికవేత్తతో కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చో చెప్పడానికి ఇది మంచి ఉదాహరణ.

పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందిస్తాం

పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించడానికి, వారి ఆలోచనలను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాం. మీకు అవసరమైన భూమి కేటాయించడంతో పాటు పరిచయ పర్యటనలు, వెంచర్ క్యాపిటలిస్టులతో అనుసంధానం కల్పిస్తాం. మీలో పట్టుదల, సాధించాలనే తపన ఉండాలి. మీ విజయాన్ని నిర్ణయించేది, మీ భవిష్యత్తును నిర్దేశించేది ఆ సాధించాలనే తపనే. ఆ పట్టుదలను, ఆ లక్ష్యసాధన తపనను ఎప్పటికీ కోల్పోవద్దు. గొప్ప విజయాలు సాధించి ఏపీకి, దేశానికి గర్వకారణంగా నిలవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కే.రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, హోంమంత్రి వంగలపూడి అనిత, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో ఎం.సూర్యతేజ పాల్గొన్నారు.









31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

తిరుపతి ఈఎంసీలో
రూ.700 కోట్ల పెట్టుబడికి డిక్సన్ సుముఖం

- 2,300మందికి ఉద్యోగావకాశాలు
- ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, సర్వర్ తయారీ యూనిట్ ఏర్పాటుకు మంత్రి లోకేష్ ఆహ్వానం
- కొప్పర్తిలో రూ.450 కోట్లతో విస్తరిస్తున్న ఏఐఎల్ డిక్సన్

విశాఖపట్నం (చైతన్య రథం): డిక్సన్ టెక్నాలజీస్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పంకజ్ శర్మతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో సమావేశమయ్యారు. మంత్రి లోకేష్‌తో భేటీ అనంతరం తిరుపతి – ఈఎంసీ ఐఐలో కొత్తగా రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు పంకజ్ శర్మ సుముఖత వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడి ద్వారా రాష్ట్ర యువతకు 2,300 ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. భారతదేశంలోనే అతిపెద్ద ఎల్ఈడీ టీవీ ప్లాంట్ అయిన డిక్సన్ తిరుపతి హబ్... కొప్పర్తి, తిరుపతిలో విస్తరణ ప్రణాళికలను రూపొందించడంపై మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. డిక్సన్–ఇన్వెంటెక్ జేవీ కింద ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, సర్వర్ తయారీ యూనిట్





ఏపీలో ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. డిక్సన్ ప్రెసిడెంట్ పంకజ్ శర్మ మాట్లాడుతూ... డిక్సన్ టెక్నాలజీస్‌కు భారతదేశంలోనే అతిపెద్ద ఎల్ఈడీ టీవీ ప్లాంట్ (షియోమీ, ఇతర బ్రాండ్లు) ఇన్–హౌస్ ఎల్ఈఎం లైన్‌తో 2018 నుంచి తిరుపతిలో ఉందని తెలిపారు. కడప జిల్లా కొప్పర్తిలో ఏఐఎల్ డిక్సన్ (సీపీ ప్లస్)ను రూ.450 కోట్లతో విస్తరిస్తున్నామని, దీని ద్వారా 7 వేల ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. దీనికి ఇప్పటికే ఎస్ఐపీబీ ఆమోదం లభించిందని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు.

అమరావతిలో స్పోర్ట్స్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయండి

- ఆర్పీఎస్‌జీ గ్రూప్ ఎండీ శాశ్వత్ గోయెంకాతో మంత్రి లోకేష్ భేటీ
- మంగళగిరిలో లగ్జరీ దుస్తుల తయారీ, డిజైన్ కేంద్రం ఏర్పాటుకు ఆహ్వానం
- ఏపీలో రూ.3,286 కోట్లతో 349.8 మెగావాట్ల విండ్ ప్రాజెక్టు అభివృద్ధి

విశాఖపట్నం(చైతన్య రథం): ఆర్పీఎస్‌జీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శాశ్వత్ గోయెంకాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆర్పీఎస్‌జీ వారి లగ్జరీ లైఫ్‌స్టైల్ బ్రాండ్ అయిన ఎఫ్ఎస్‌పి డిజైన్ ప్రైవేట్ లిమిటెడ్ (లగ్జరీ అపెరల్, బ్రైడల్ కౌచర్, ప్రీమియం రెడీ–టు–వేర్ గార్మెంట్స్)ను మంగళగిరిలో సోర్సింగ్ /తయారీ /డిజైన్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. గ్రీన్ పవర్ లిమిటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ పోర్ట్‌ఫోలియోను ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించాల్సిందిగా కోరారు. సోలార్, బీఈఎస్ఎస్, గ్రీన్ హైడ్రోజన్‌లో ఆర్టీసీ (రౌండ్–ది–క్లాక్) గ్రీన్ ఎనర్జీని ఏర్పాటు చేయండి. విశాఖపట్నం, తిరుపతిలో కార్యకలాపాలను పెంచండి. ఆర్పీఎస్‌జీ అనుబంధ ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్‌ను విజయవాడలో ప్రస్తుతం





ఉన్న దానిని విస్తరించాలి. విశాఖపట్నం లేదా తిరుపతిలో కొత్త ఐటీ కార్యకలాపాలు, కార్యాలయాలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించండి. ఆర్పీఎస్‌జీ ఆధ్వర్యాన అమరావతిలో స్పోర్ట్స్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేసి, ప్రత్యేక శిక్షణ సౌకర్యాన్ని కల్పించండి. ఫ్రాంచైజీ ఎకోసిస్టమ్ (లక్నో / డర్బన్ సూపర్ జెయింట్స్) అభివృద్ధికి రాష్ట్రం నుంచి గ్రాస్‌రూట్ టాలెంట్‌ను గుర్తించడానికి ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)లో స్థానిక జట్టును నిలబెట్టే అవకాశాలను పరిశీలించండి. రాష్ట్రవ్యాప్తంగా అసాధారణ ప్రతిభగల యువతను గుర్తించి, స్పాన్సర్ చేయాలని ఆర్పీఎస్‌జీ ఎండీని కోరారు. గ్రామస్థాయి శిక్షణ నుంచి ప్రొఫెషనల్ స్పోర్ట్స్ ఫ్రాంచైజీల వరకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించడానికి పబ్లిక్–ప్రైవేట్–పీపుల్ భాగస్వామ్య నమూనాను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ సూచించారు.

ఆర్పీఎస్‌జీ గ్రూప్ ఎండీ శాశ్వత్ గోయెంకా మాట్లాడుతూ... తమ గ్రూప్ సంస్థ అయిన ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ విజయవాడలో మేధా ఐటీ టవర్ లోపల ఆఫీస్ నిర్వహిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో రూ.3,286 కోట్ల పెట్టుబడితో 349.8 వీఐ విండ్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు 2025లో విశాఖపట్నంలో జరిగిన 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఎంఓయూ చేసుకున్నట్లు చెప్పారు. స్పెన్సర్స్ రిటైల్ పేరిట విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన ఏపీ పట్టణ కేంద్రాలలో హైపర్ మార్కెట్లు, సూపర్ మార్కెట్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నామన్నారు. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని శాశ్వత్ గోయెంకా తెలిపారు.

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లోకేష్ ఘనస్వాగతం

విశాఖపట్నం (చైతన్య రథం): సిఐఐ 31వ భాగస్వామ్య సదస్సు ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేసిన కేంద్ర విద్య, వినియోగదారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషికి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఘన స్వాగతం పలికారు. రెండురోజుల సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించడమేగాక భారీఎత్తున పెట్టుబడులు సాధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మంత్రి లోకేష్ చొరవను జోషి అభినందించారు. కేంద్రమంత్రికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్, విశాఖ ఎంపి ముతుకుమిల్లి భరత్ తదితరులు ఉన్నారు.









31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి గేట్‌వేగా భోగాపురం విమానాశ్రయం





- **యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉంది**
- **ఔత్సాహికుల ఆలోచనలను ఆచరణలో పెట్టడమే బ్రాండ్ ఆంధ్ర ప్రత్యేకత**
- **విశాఖలో సినిమా, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి సహకరిస్తాం**
- **నటుడు రానా దగ్గుబాటితో పాడ్‌కాస్ట్‌లో మంత్రి నారా లోకేష్**

విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖ నగరం రాష్ట్రానికి ప్రవేశ ద్వారం అయితే, భోగాపురం విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి గేట్‌వే లాంటిదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో 'ది పవర్ ఆఫ్ పాసిబిలిటీ: బిల్డింగ్ పార్ట్‌నర్‌షిప్స్, క్రియేటింగ్ ది ఫ్యూచర్' అనే అంశంపై ప్రముఖ సినీనటుడు రానా దగ్గుబాటి నిర్వహించిన పాడ్‌కాస్ట్‌కు మంత్రి లోకేష్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... భోగాపురం విమానాశ్రయం హైదరాబాద్ విమానాశ్రయం కంటే పెద్దదిగా ఎదిగిన రోజే తనకు నిజమైన సంతృప్తి కలుగుతుందని అన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇలాంటి పెద్ద లక్ష్యాలు కీలకమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల అవకాశాలు, బ్రాండ్ ఆంధ్ర, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, పర్యాటక అభివృద్ధి, సినిమా పరిశ్రమ, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ, యువతకు ఉపాధి–వ్యాపార అవకాశాలు తదితర అంశాలపై రానా అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సూటిగా సమాధానాలిచ్చారు.



రాష్ట్రాభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక

రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రభుత్వానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఉంది. విశాఖను దేశానికి ఆర్థిక శక్తి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న నమ్మకంతో పనిచేస్తున్నాం. క్వాంటం కంప్యూటింగ్ ప్రాజెక్టును ఉదాహరణగా వివరిస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఆలోచనను ముందుకు తీసుకొచ్చి, నిపుణులు, ప్రపంచ స్థాయి సంస్థలను ఒకచోట చేర్చి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఆ ప్రయత్నంలో భాగంగా అమరావతిలో భారతదేశంలోనే తొలి 156 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేయబోతున్నాం.

పర్యాటక రంగంలో అపారమైన అవకాశాలు

విశాఖపట్నంలో ప్రస్తుతం సుమారు 17 నక్షత్ర హోటళ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే సీఐఐ భాగస్వామ్య సదస్సు లాంటి భారీ అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించాలంటే మరింత పెద్ద స్థాయిలో ఆతిథ్య రంగ మౌలిక సదుపాయాలు అవసరం. ఆలయ పర్యాటకం, బ్లూ ఫ్లాగ్ బీచ్‌లు, అరకు వంటి ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయాల్సి ఉంది. అరకు లోయలో మారథాన్ నిర్వహణకు మహీంద్రా సంస్థతో చర్చలు జరుపుతున్నాం. చంద్రబాబు అరకు కాఫీని ప్రపంచ బ్రాండ్‌గా తీర్చిదిద్దిన విధానం అద్భుతం. మన ప్రాంతీయ ప్రత్యేకతలపై మనకు నమ్మకం ఉండాలి. వాటికి తగిన గుర్తింపు తీసుకొచ్చేలా ఆ బ్రాండ్‌ను ప్రచారం చేయాలి.

విశాఖలో సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు పెద్దపీట

సినిమా పరిశ్రమ మద్రాసు నుంచి హైదరాబాద్‌కు మారి అక్కడ స్థిరపడినట్టే, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనూ సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే ఏం చేయాలన్న రానా ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ.. "సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తులో అతిపెద్ద అవకాశాల్లో ఒకటి. సినిమాలు, యూట్యూబ్, గేమింగ్ అన్నీ ఇందులో భాగమే. నా కుమారుడు దేవాన్ష్‌కు కూడా సొంత యూట్యూబ్ ఛానల్ ఉంది. రాష్ట్రంలోని పిల్లలు, కళాశాల విద్యార్థుల్లోనూ ఇలాంటి సృజనాత్మకత ఉంది. చేతిలో ఉన్న ఫోన్‌తోనే వీడియోలు రూపొందించే సాంకేతికత ఇప్పుడు అందుబాటులో ఉంది. హైదరాబాద్‌లో నిర్మాతలు, దర్శకులకు స్థలాలు కేటాయించి స్టూడియోలు నిర్మించుకునేలా ప్రోత్సహించడంతో షూటింగ్ నుంచి నిర్మాణానంతర పనుల వరకు అవసరమైన సదుపాయాలు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లోనూ సినిమా నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలు ఒకేచోట అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

ఉమ్మడి ప్రణాళికకు ప్రభుత్వం సిద్ధం

ప్రభుత్వం నుంచి సహకారం, పరిశ్రమ నుంచి చొరవ ఉంటే విశాఖలోనూ సినిమా పరిశ్రమకు మంచి అవకాశాలు సృష్టించవచ్చని రానా వ్యాఖ్యానించారు. లోకేష్ స్పందిస్తూ.. రానా ఇందుకు బాధ్యత తీసుకోవాలని, సినిమా, గేమింగ్ రంగాల్లో ఆయనకున్న అనుభవాన్ని ఉపయోగించి ఆంధ్రప్రదేశ్‌లో సృజనకారులకు అవసరమైన సదుపాయాలపై ఉమ్మడి ప్రణాళిక రూపొందిద్దామని ప్రతిపాదించారు. ఇందుకు రానా స్పందిస్తూ... వైజాగ్‌లో సినిమా రంగంతోపాటు ఇతర సృజనాత్మక రంగాల వారికి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానన్నారు. దీనిపై కార్యాచరణ ప్రణాళికను సోమవారం ఉదయానికల్లా సిద్ధం చేస్తానని రానా చెప్పగా, అదే 'వ్యాపార నిర్వహణలో వేగ'మని లోకేష్ చమత్కరించారు.

ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త

విశాఖలో ఐటీ, డేటా కేంద్రాలు, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెరుగుతున్నాయి. 58కి పైగా దేశాల ప్రతినిధులు, 15 మంది విదేశీ మంత్రులు భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారు. రష్యా, జపాన్,

(తరువాయి 10లో..)







ఎగుమతుల హబ్‌గా జువ్వలదిన్నె

- **అభివృద్ధికి సహకరించాలంటూ సాగర్ డిఫెన్స్‌కు లోకేష్ విజ్ఞప్తి**
- **ఐఐటీ తిరుపతి, ఆంధ్రా వర్సిటీ భాగస్వామ్యంతో స్కిల్లింగ్ సెంటర్ ఏర్పాటుకు సూచన**
- **నెల్లూరుకు అనుబంధ పరిశ్రమలు తీసుకురావాలని ప్రతిపాదన**
- **పరిశీలిస్తామన్న సాగర్ డిఫెన్స్ ఫౌండర్ నికుంజ్ పరాశర్**



విశాఖపట్నం (చైతన్య రథం): సాగర్ డిఫెన్స్ ఫౌండర్ కెప్టెన్ నికుంజ్ పరాశర్‌తో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... పూణే లిక్విడ్ రోబోటిక్స్ కో-ప్రొడక్షన్ మోడల్‌ను జువ్వలదిన్నెలో ఇండో-పసిఫిక్ కోసం ఎక్స్‌పోర్ట్ హబ్‌గా రెప్లికేట్ చేయాలని కోరారు. ఐఐటీ తిరుపతి, ఆంధ్రా యూనివర్సిటీ (మెరైన్ ఇంజనీరింగ్)తో కలిసి మారిటైమ్ అటానమీ, రోబోటిక్స్ స్కిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేయండి. తూర్పు తీరంలో ఈస్టర్న్ నేవల్ కమాండ్, కోస్ట్ గార్డ్ కోసం మానవరహిత నౌకల సీ ట్రయల్స్, ఎమ్మార్వో, ఫ్లీట్ సపోర్ట్ కోసం జువ్వలదిన్నెకు స్థానం కల్పించేందుకు కృషిచేస్తాం. నిర్దేశిత సీ-ట్రయల్ ఏరియాకు ఏపీ ప్రభుత్వం మద్దతు ఇస్తుంది. ఏపీ మారిటైమ్ బోర్డ్ పోర్టులలో హార్బర్ సెక్యూరిటీ, హైడ్రోగ్రాఫిక్ సర్వే కోసం యుఎస్‌వీల పైలట్, కృష్ణా-గోదావరి బేసిన్‌లో చమురు, గ్యాస్ ఆపరేటర్ల కోసం ఆఫ్‌షోర్ తనిఖీ, ఏపీఎస్‌డీఎంఏతో తుఫాను, వరద ప్రతిస్పందన కోసం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయండి. ఎండ్యూర్ ఎయిర్ /సాగర్ యుఏవీ లైన్‌ను ఏపీకి ఆహ్వానిస్తున్నాం. టైర్-2 సప్లయర్లను (కాంపోజిట్స్, బ్యాటరీలు, సెన్సార్లు, ఎలక్ట్రానిక్స్) నెల్లూరుకు తీసుకురండి. జువ్వలదిన్నె చుట్టూ మత్స్యకార కమ్యూనిటీల నుంచి ప్రాధాన్యత హైరింగ్, స్మార్ట్ ఫిషింగ్ ఫ్లీట్ నెట్‌వర్క్‌ను త్వరగా అభివృద్ధి చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

సాగర్ డిఫెన్స్ ఫౌండర్ నికుంజ్ పరాశర్ మాట్లాడుతూ... తమ సంస్థ బోయింగ్ కంపెనీ అయిన లిక్విడ్ రోబోటిక్స్, ఏరియల్ రోబోటిక్స్ సంస్థ ఎండ్యూర్ ఎయిర్ సిస్టమ్స్‌లో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టినట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు.







ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి గేట్‌వేగా భోగాపురం విమానాశ్రయం

(9వ పేజీ తరువాయి..)

యూరప్ తదితర ప్రాంతాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రదర్శనలో ఒక సంస్థ భారీ యంత్ర పరికరాల తయారీతో పాటు క్వాంటం కంప్యూటింగ్‌కు అవసరమైన విడిభాగాలను కూడా తయారు చేస్తోంది. ఇది రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక ప్రతిభకు నిదర్శనం. పెట్టుబడుల ఒప్పందాలు, ఉద్యోగాల కల్పన ఒక లక్ష్యమైతే.. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే మా ప్రధాన ధ్యేయం.

వైఫల్యాలను అవకాశాలుగా మలచుకోవాలి

ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ముందుగా మనపై మనకు నమ్మకం ఉండాలి. ప్రతికూల అభిప్రాయాలను పట్టించుకోకుండా లక్ష్యం వైపు సాగాలి. కొత్త ఆలోచనలను మొదట్లో సమాజం వ్యతిరేకించవచ్చు. అయితే మారేకొద్దీ సానుకూలత లభిస్తుంది. వైఫల్యాన్ని ఎదుగుదలలో భాగంగా స్వీకరించాలి. వైఫల్యం ఎదురైతే సమాజం ఏమనుకుంటుందోనన్న భయాన్ని అధిగమించాలి. ఎఫ్‌ఏఐఎల్ అంటే 'ఫస్ట్ అటెమ్ట్ ఇన్ లెర్నింగ్'. ప్రతి ప్రయత్నం నుంచి నేర్చుకుంటూ మానసికంగా దృఢంగా ఎదగాలి. ఈ విషయంలో చంద్రబాబుని యువత ఆదర్శంగా తీసుకోవాలి. పాతికేళ్ల వయసులో ఎమ్మెల్యే కావాలని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకుని సాధించారు. హెరిటేజ్ ఫుడ్స్ ప్రారంభానికి ముందు ఆయన చేసిన మూడు వ్యాపార ప్రయత్నాలు విఫలమైనప్పటికీ వెనక్కి తగ్గలేదు. స్వయంగా నిలదొక్కుకుని వ్యాపారాన్ని నిర్మించాలన్న లక్ష్యాన్ని వదులుకోలేదు. అదే పట్టుదలను రాజకీయాల్లోనూ కొనసాగించారు. లక్ష్యాన్ని సాధించాలనే తపన, కష్టాలను అధిగమించే పట్టుదల ఉండాలని లోకేష్ వ్యాఖ్యానించారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

యువత రాజకీయాల్లోకి రావాలి. ప్రస్తుతం రాజకీయాల్లో యువతకు మంచి అవకాశాలున్నాయి. విశాఖ మేయర్‌తో పాటు పలువురు యువ మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు ఇటీవల బాధ్యతలు చేపట్టారు. 25 మంది మంత్రుల్లో 17 మంది యువకులే. విదేశాల నుంచి తిరిగొచ్చి



తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన కొండపల్లి శ్రీనివాస్ ఇందుకు ఉదాహరణ. వ్యవస్థలో లోపాలున్నాయని విమర్శించడం కాదు, వాటికి పరిష్కారాలు చూపించే ప్రక్రియలో యువత భాగస్వాములు కావాలి. సమస్య పరిష్కారమయ్యే వరకు సంబంధిత అధికారులు, సంస్థలు, ప్రజాప్రతినిధులను కలుస్తూ పట్టుదలతో పనిచేయాలి. పెద్ద కలలు కనడంతోపాటు వాటిని సాధించేందుకు ప్రణాళికలు రూపొందించడం, ఉమ్మడి లక్ష్యాల కోసం కలిసి పనిచేయడం ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుంది.

వినోదరంగంలో యువతకు శిక్షణ

సినిమా, సంగీతం, యానిమేషన్, గేమింగ్ వంటి రంగాల్లో యువతకు శిక్షణ అందించేందుకు అత్యుత్తమ నైపుణ్య కేంద్రం ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. సంగీత దర్శకులు, సినిమా రంగంలోని అనుభవజ్ఞులతో కలిసి యువతకు శిక్షణ కార్యక్రమా లు రూపొందిస్తాం. సంగీత శిక్షణ కోసం థమన్‌తో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. తిరుపతిలో నూ ఇందుకోసం ఒక అత్యుత్తమ నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసే ఆలోచన ఉంది. దర్శకత్వం, ఛాయాగ్ర హణం సహా వివిధ విభాగాల్లో నిపుణుల అనుభవాన్ని యువతకు అందించాలన్నది మా ఆలోచన. దీనికి కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను జోడిస్తాం. తద్వారా వినోద రంగంలో కొత్త అవకాశాలను సృష్టిస్తాం. యువతలో ఏదో ఒకటి సాధించాలనే బలమైన తపన ఉండాలి. అదే మిమ్మల్ని ముందుకు నడిపిస్తుందని మంత్రి లోకేష్ అన్నారు.

ఏడాదిలో విశాఖలో సినీ నిర్మాణ కార్యకలాపాలు

రాబోయే ఏడాదిలో విశాఖపట్నంలో తమ సంస్థ తరఫున సినీ నిర్మాణ కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా కృషి చేస్తానని నటుడు రానా అన్నారు. విశాఖపట్నం 'సిటీ ఆఫ్ డెస్టినీ'. ఈ నగరానికి ప్రత్యేకమైన ఆకర్షణ ఉందని పేర్కొంటూ.. ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలతో పాటు ప్రపంచానికి ఇంకా పూర్తిగా పరిచయం కాని ఎన్నో అందమైన పర్యాటక ప్రదేశాలున్నాయి. వాటిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేలా ప్రచారం కల్పించాల్సిన అవసరముంది. ఆ దిశగా మా ప్రయత్నాలను కొనసాగిస్తాం. తెలుగు ప్రేక్షకులు ఇతర భాషలు, దేశాల సినిమాలను కూడా ఆదరిస్తారు. భారతీయ వినోద పరిశ్రమ ఆదాయంలో తెలుగు ప్రేక్షకుల వాటా దాదాపు 70 శాతంగా ఉందని, భారత జనాభాలో తెలుగు ప్రజలు దాదాపు పదోవంతు మాత్రమే ఉన్నప్పటికీ.. ఈ స్థాయిలో ఆదరణ ఉండటం మన ప్రత్యేకత. కొరియా, జపాన్ తదితర దేశాల సినిమాలు, సంస్కృతికి ఆంధ్రప్రదేశ్ స్వాగతం పలుకుతోంది. తెలుగు రాష్ట్రాల ద్వారా దాదాపు 100 కోట్లమంది భారతీయ ప్రేక్షకులకు చేరువయ్యే అవకాశం ఉంది. బాహుబలి సినిమాను దేశవ్యాప్తంగా పరిచయం చేసినట్లే, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గాథను ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉందని రానా పేర్కొన్నారు.

31st CII PARTNERSHIP SUMMIT 2026 ® VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

ఏపీ అభివృద్ధి ప్రస్థానంపై 'టైమ్' ప్రత్యేక ప్రశంసలు

- ఏపీ ప్రగతి నమూనాను ప్రపంచానికి చాటుతాం
- 'టైమ్' ఇంటర్నేషనల్ ఎండీ డామియన్ డగ్లస్
- రాష్ట్రంలో శరవేగంగా ప్రాజెక్టుల ప్రారంభం
- ఆరు నెలల్లోనే 'గూగుల్' ఏఐ హబ్‌కు శంకుస్థాపన: సీఎం చంద్రబాబు



విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానం, పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం సాధిస్తున్న పురోగతిని అంతర్జాతీయ వేదికపై చాటిచెప్పేలా విశాఖపట్నంలో 'టైమ్ ఇంపాక్ట్ డిన్నర్' కార్యక్రమం నిర్వహించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా గురువారం రాత్రి ది పార్క్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'టైమ్' ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ డామియన్ డగ్లస్‌తో ప్రత్యేక ముఖాముఖిలో పాల్గొన్నారు. సుమారు 100 మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపార, ప్రభుత్వ రంగ ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులకు సానుకూల వాతావరణం, ప్రాజెక్టుల వేగవంతమైన అమలు తదితర అంశాలపై సీఎం చంద్రబాబు తన అభిప్రాయాలను పంచుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టుల వేగవంతమైన ప్రారంభానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ హబ్ ఏర్పాటుకు 2025 అక్టోబర్‌లో ప్రకటించగా, కేవలం ఆరు నెలల్లోనే 2026 ఏప్రిల్‌లో శంకుస్థాపన జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రభుత్వ నిర్ణయాల్లో వేగం, పెట్టుబడుల అమలులో చిత్తశుద్ధి ఎలా ఉంటాయో చెప్పడానికి ఇదొక ప్రత్యక్ష ఉదాహరణగా పేర్కొన్నారు.

అద్భుత నాయకత్వం.. అసాధారణ అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల పురోగతిని ప్రపంచానికి పరిచయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు 'టైమ్' ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది మరోసారి ఆంధ్రప్రదేశ్‌కు రావాలని, అప్పటికి రాష్ట్రం సాధించిన ప్రగతిని స్వయంగా పరిశీలించి ప్రపంచానికి తెలియజేయాలని 'టైమ్' సంస్థను ఆహ్వానించారు.

'టైమ్' ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ డామియన్ డగ్లస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం, రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న అసాధారణ అభివృద్ధి తనకు ఎంతో ఆసక్తి కలిగించాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న అనేక విజయాలు అద్భుత నాయకత్వం, దార్శనికతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విజయగాథను, రాష్ట్ర అభివృద్ధి నమూనాను ప్రపంచానికి పరిచయం చేస్తామని డగ్లస్ వెల్లడించారు.

'బిల్డ్ ద నెక్స్ట్ చాప్టర్ ఆఫ్ గ్రోత్'పై చర్చ

ముఖ్యమంత్రితో ముఖాముఖి అనంతరం 'బిల్డ్ ద నెక్స్ట్ చాప్టర్ ఆఫ్ గ్రోత్' అనే అంశంపై ప్రత్యేక చర్చ నిర్వహించారు. వరాహ క్లైమేట్‌ఏఐకి చెందిన మధుర్ జైన్, పబ్లిసిస్ గ్రూప్ సీఈఓ అనుప్రియ ఆచార్య, ఇసుజు మోటార్స్ ఇండియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ మిట్టల్, ఆసియా అభివృద్ధి బ్యాంకు దక్షిణాసియా విభాగం ఇండియా రెసిడెంట్ మిషన్ కంట్రీ డైరెక్టర్ మియో ఓకా పాల్గొన్నారు.

'టైమ్100 నెక్స్ట్ ఇండియా' సీనియర్ ప్రొడ్యూసర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ గాయత్రి రంగాచారి షా ఈ చర్చకు సంధానకర్తగా వ్యవహరించారు. ప్రపంచ వృద్ధికి దోహదపడే భాగస్వామ్యాలు, భవిష్యత్ అవకాశాలు, పెట్టుబడులు, సుస్థిర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.





పారిశ్రామికవేత్తలకు ఫోన్ కాల్ దూరంలో ప్రభుత్వం

ఏపీలో గ్రీన్ ఎనర్జీ, ఐటీ, క్రీడా రంగాల్లో విస్తృత అవకాశాలు - పెట్టుబడులకు ఆర్‌పీఎస్‌జీ గ్రూప్‌కు సీఎం చంద్రబాబు ఆహ్వానం



విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికవేత్తలకు ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వేగంగా అనుమతులివ్వడానికి యంత్రాంగం పూర్తిగా సహకారం అందిస్తుందని వెల్లడించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఆర్‌పీఎస్‌జీ గ్రూప్ ఎండీ శాశ్వత్ గోయెంకా ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందడానికి లీడర్‌షిప్ బ్యాండ్‌విడ్త్ కీలకమని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, ఐటీ సేవలు, క్రీడలు, వస్త్రాలు, ఫ్యాషన్ రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నట్టు వివరించారు.

పూర్వా గ్రీన్ పవర్ ద్వారా రాష్ట్రంలో ఇప్పటికే 349.8 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు, సుమారు రూ.3,286 కోట్ల పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో... సౌర విద్యుత్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల్లో అదనపు పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి వివరించారు. ప్రస్తుతం విజయవాడలోని మేధా ఐటీ టవర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆర్‌పీఎస్‌జీ గ్రూప్‌కు చెందిన ఫస్ట్‌సోర్స్ సంస్థను విశాఖపట్నం, తిరుపతికి విస్తరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందిస్తూనే, సామాజిక బాధ్యతగా పీ4 అనే ప్రతిష్ఠాత్మక కార్యక్రమం చేపట్టామని.. పేదలకు చేయూత అందించేందుకు ముందుకు రావాలని ఆర్‌పీఎస్‌జీ గ్రూప్‌ను సీఎం కోరారు.



ఏపీలో అందే సహకారం ఇంకెక్కడా లేదు: శాశ్వత్ గోయెంకా

పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు ఏపీలో అందుతున్న సహకారం దేశంలో ఇంకెక్కడా లేదని.. ఈ అంశంలో ఏపీ రోల్ మోడల్ అని ఆర్‌పీఎస్‌జీ గ్రూప్ ఎండీ శాశ్వత్ గోయెంకా ముఖ్యమంత్రితో అన్నారు. రాష్ట్ర వనరులు, పెట్టుబడి అవకాశాలపై సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రజెంటేషన్ అద్భుతంగా ఉందని ఆయన ప్రశంసించారు. ఏపీలో పెట్టుబడులకు, తమ కార్యకలాపాల విస్తరణకు సిద్ధంగా ఉన్నామని గోయెంకా వివరించారు.

31st CII PARTNERSHIP SUMMIT 2026 ® VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

పోర్టులు, పెట్రో కెమికల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు సహకరించండి

- అమరావతిలో ఖతార్ కార్యాలయం ఏర్పాటు చేయండి: సీఎం చంద్రబాబు
- ఏపీలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలిస్తాం..
- త్వరలో అధికారిక బృందం పర్యటన
- ఖతార్ రాయబారి మహ్మద్ హసన్ అల్ జబీర్



విశాఖపట్నం (చైతన్య రథం): సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో భారత్‌లో ఖతార్ రాయబారి మహ్మద్ హసన్ అల్ జబీర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, భవిష్యత్ ప్రాజెక్టులపై ఇరువురూ చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, లాజిస్టిక్స్ పార్కులు, ఆతిథ్య రంగంలో అత్యుత్తమ ప్రాజెక్టులు ఉన్నాయని హసన్ అల్ జబీర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. విమానయాన రంగంలో ఖతార్ అత్యంత ప్రీమియం సేవలను అందిస్తోందని ఆయన పేర్కొనగా... భారత్–ఖతార్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని, రాష్ట్రంలో వ్యవసాయం, ఆక్వా కల్చర్‌తో పాటు ఆహార పరిశ్రమలోనూ అత్యుత్తమ నాణ్యతను అందిస్తున్నామని సీఎం వివరించారు. సాంకేతికతను వినియోగించుకుని రాష్ట్రంలో సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. భారత్‌లో పెట్టుబడులకు ఖతార్ ఆసక్తి చూపడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల అభివృద్ధి పట్ల తమ దార్శనికతను అభినందించినందుకు రాయబారికి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలోని పోర్టులు, పెట్రో కెమికల్ ప్లాంట్లు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు ఖతార్ సహకారం అందించాలని కోరారు. ఖతార్ ఎయిర్‌వేస్ విమాన సర్వీసుల అనుసంధానత పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుందని చెప్పారు. అమరావతిలో ఖతార్ దేశ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని రాయబారి మహ్మద్ హసన్ అల్ జబీర్‌ను సీఎం చంద్రబాబు కోరారు.

ఖతార్ బృందం త్వరలో ఏపీ పర్యటన: హసన్ అల్ జబీర్

గతంలో భారత్‌లో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ఖతార్ ఆసక్తి ప్రకటించిందని రాయబారి మహ్మద్ హసన్ అల్ జబీర్ సీఎం చంద్రబాబుతో అన్నారు. ఏపీలో ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, భవిష్యత్ ప్రణాళికలపై మీరు ఇచ్చిన ప్రజెంటేషన్ అద్భుతంగా ఉందని సీఎం చంద్రబాబును ప్రశంసించారు.





ఖతార్ నుంచి అధికారిక బృందం త్వరలోనే ఏపీలో పర్యటిస్తుందని హామీ ఇచ్చారు. ఇతర దేశాల్లో పనిచేస్తున్న ఖతార్ కంపెనీలు ఏపీలోనూ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎయిర్‌వేస్ విమాన సర్వీసుల అనుసంధానతను దేశంలోని వివిధ నగరాలకు పెంచే విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. ఇప్పటికే ముంబైలో 'విజిట్ ఖతార్' కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని, అన్ని రాష్ట్రాల్లోనూ ఇటువంటి కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని రాయబారి వివరించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై జగన్ వ్యాఖ్యలకు లోకేశ్ కౌంటర్

బకాయిలు పెట్టింది మీరే..
రెండున్నరేళ్లలో రూ.5 వేల కోట్లు చెల్లించాం



అమరావతి (చైతన్య రథం): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. తప్పు చేయడం, ఆ నెపాన్ని ఇతరులపై నెట్టడం, అబద్ధాలతో తప్పించుకోవడం జగన్ మోడస్ ఆపరెండీ అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ప్రచారానికి, తన ఫొటోల ప్రచురణకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని విద్యార్థుల భవిష్యత్తుకు ఇచ్చి ఉంటే రూ.4,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మిగిలేవి కావని లోకేశ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టగా, ప్రస్తుత ప్రభుత్వం గడిచిన రెండున్నరేళ్లలోనే రూ.5,000 కోట్లు చెల్లించిందని తెలిపారు. ప్రస్తుతం ప్రతి నెలా క్రమపద్ధతిలో నిధులు విడుదల చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను చెల్లిస్తున్న తమపై నిందలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఫేక్ ప్రచారంతో వాస్తవాలను మార్చలేరని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న చరిత్రను చెరిపేయలేరని వ్యాఖ్యానించారు. ఒక విద్యార్థిని ఆత్మహత్యాయత్నాన్ని కూడా స్వార్థ రాజకీయాల కోసం ఉపయోగించుకోవడం జగన్‌కు అలవాటుగా మారిందని లోకేశ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు.







గ్వాటెమాలా విదేశాంగ శాఖ వైస్ మినిస్టర్ జూలియో ఎడ్వార్డో ఒరోజ్కో పెరెజ్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో హార్టికల్చర్ ఉత్పత్తులకు విలువ జోడింపు అంశంపై సమావేశంలో చర్చించారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణలో ఎంతో ముందున్న గ్వాటెమాలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగానికి సహకరించే అంశంపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రకృతి సేద్యం సాగు జరుగుతోందని... ఆ ఉత్పత్తులకు మరింత మంచి మార్కెట్ కల్పించేందుకు తగు సలహాలు, ప్రణాళిక అందించాలని పెరెజ్‌ను సీఎం చంద్రబాబు కోరారు. ఈ సందర్భంగా ఇంధన రంగంలో ఏపీ ప్రగతి గురించి విన్నామని ఎడ్వార్డో ఒరోజ్కో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించిన సీఎం... ఏపీలో పెట్టుబడులకు సహకరించాలని గ్వాటెమాలా విదేశాంగ శాఖ వైస్ మినిస్టర్‌ను కోరారు.





అనకాపల్లిలో సెయింట్-గోబెన్

ఫ్లోట్ గ్లాస్ తయారీ ప్లాంట్

- సీఎం చంద్రబాబుతో సెయింట్-గోబెన్ సీఈఓ శ్రీధర్ సమావేశం



విశాఖపట్నం (చైతన్య రథం): అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం వద్ద ఫ్లోట్ గ్లాస్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రముఖ ప్రీమియం గ్లాస్ తయారీ సంస్థ సెయింట్-గోబెన్ సిద్ధమైంది. రూ.1,750 కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సీఈఓ ఎన్. శ్రీధర్ ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రస్తుతం తమకు ఏపీలోని తడ, విశాఖపట్నం, కావలిలో తయారీ యూనిట్లు ఉన్నాయని సెయింట్-గోబెన్ సీఈఓ ముఖ్యమంత్రికి వివరించారు. భవిష్యత్తులో ప్లాస్టర్ బోర్డ్, జిప్సమ్ సిస్టమ్స్, ఇన్సులేషన్ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు ఉన్నట్టు తెలిపారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని, సంస్థకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. విశాఖపట్నంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుపై ఆలోచన చేయాలని సీఎం సూచించారు.

ఐఐటీ తిరుపతితో కలిసి నిర్మాణ రంగంలోని ఉత్పత్తులపై పరిశోధనలకు ఏపీని కేంద్రంగా ఎంచుకుని పనిచేయాలని సెయింట్-గోబెన్ సంస్థను ఆహ్వానించారు. ప్రస్తుతం రాజధాని అమరావతి నిర్మాణంలోనూ సెయింట్-గోబెన్ సేవలు అందించేందుకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులకు రక్షణ కల్పించేలా చట్టం తీసుకువచ్చే అంశం పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం కల్పించిందని సెయింట్-గోబెన్ సంస్థ సీఈఓ ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిపై విజన్ ప్రణాళికల ప్రజెంటేషన్ అద్భుతంగా ఉందని అన్నారు. తెనాలిలో ఓ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని సెయింట్-గోబెన్ ఏర్పాటు చేయనుందని వెల్లడించారు.



31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెండో రోజు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర విద్య, పౌరసరఫరాలు వినియోగదారుల వ్యవహారాలు, పునరుద్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు. రాష్ట్రంలోని జాతీయ రహదారుల ప్రాజెక్టులు, పీఎం సూర్యఘర్ సహా పునరుద్పాదక విద్యుత్ ప్రాజెక్టులపై సీఎం కేంద్ర మంత్రుల మధ్య చర్చ జరిగింది.




ఉప రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు

విశాఖపట్నం (చైతన్య రథం): సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం వచ్చిన భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఐఎన్ఎస్ డేగా వద్ద గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేష్, అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి ఘనంగా వీడ్కోలు పలికారు.

9.24 లక్షల బీసీ కుటుంబాలకు

సౌర విద్యుత్ దిశగా ఏపీ అడుగులు



- **రూ.5,544 కోట్ల కేంద్ర ఆర్థిక సాయానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి**
- **'పీఎం సూర్యఘర్'ను బీసీలకు వర్తింపజేయాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ**
- **రూ.1,848 కోట్ల సబ్సిడీని భరించనున్న రాష్ట్ర ప్రభుత్వం**



విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లోని 9,24,069 బీసీ కుటుంబాలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ప్రయోజనాలను విస్తరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సీఐఐ భాగస్వామ్య సదస్సులో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ సమర్పించారు.

తొలి విడతలో సుమారు 1,848 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయదలిచినట్టు సీఎం తెలిపారు. ప్రతి అర్హులైన బీసీ కుటుంబానికి కేంద్ర ఆర్థిక సహాయానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల సబ్సిడీ అందించనుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.5,544 కోట్ల కేంద్ర ఆర్థిక సహాయం, రూ.1,848 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ సహాయం అవసరమవుతాయని వివరించారు. మిగిలిన ప్రాజెక్టు వ్యయాన్ని సంస్థాగత రుణాల ద్వారా సమీకరించాలని ప్రతిపాదించినట్టు పేర్కొన్నారు. దీనివల్ల లబ్ధిదారులపై ముందస్తు ఆర్థిక భారం పడకుండా సౌర విద్యుత్ సదుపాయం కల్పించవచ్చని తెలిపారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదికలను ఈ ఏడాది సెప్టెంబరు 8న కేంద్రానికి సమర్పించినట్టు సీఎం వెల్లడించారు. వాటికి ఆమోదం తెలుపుతూ 9,24,069 బీసీ కుటుంబాలకు పథకం వర్తింపజేయాలని, దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే 4,56,235 గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేశామని, ఈ ఏడాది అక్టోబరు 13 నాటికి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో నాలుగో స్థానంలో ఉందని ముఖ్యమంత్రి తన లేఖలో పేర్కొన్నారు. తాజా ప్రతిపాదన ఆమోదం పొందితే రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వినియోగం మరింత విస్తరించడంతో పాటు బీసీ కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

31st CII PARTNERSHIP SUMMIT 2026 ® VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం



రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలను

పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం

- **ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధి**
- **సీఐఐ సదస్సు ప్రాంగణంలో ఎంఎస్ఎంఈ ప్రదర్శనను తిలకించిన మంత్రి లోకేష్**
- **సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పత్తులు, ఆవిష్కరణల పరిశీలన**



విశాఖపట్నం (చైతన్య రథం): రాష్ట్రంలో పెద్ద పరిశ్రమల స్థాపనతోపాటు ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా రెండో రోజు సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ప్రదర్శనను మంత్రి వీక్షించారు.

ఆయా పరిశ్రమల ఉత్పత్తులు, పరికరాలు, నూతన ఆవిష్కరణలను మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. ప్రెసిషన్ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రికల్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్, మెటీరియల్ అండ్ మొబిలిటీ సొల్యూషన్స్, ఆర్టీఐహెచ్ ఇన్నోవేటర్స్ అరేనా, అగ్రి-టెక్ అండ్ సర్క్యులర్ ఎకానమీ, ఎస్‌హెచ్‌జీ అండ్ ఉమెన్-లెడ్ ఎంటర్‌ప్రైజెస్, ఫార్మా అండ్ మెడ్‌టెక్, ఫుడ్ ప్రాసెసింగ్ స్టాళ్లను సందర్శించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సిరామిక్ ఇన్సులేటర్లు, స్టేషన్ హైడ్రాలిక్ పవర్ ప్యాక్, విద్యా రోబోట్, కండక్టివ్ గ్యాస్ కిట్లు, వేవ్ గైడ్స్, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాలు, క్షిపణి ఎజెక్షన్ మెకానిజం, ప్యాకింగ్ వస్తువులు, ఏసీపీ షీట్లు, లిథియం బ్యాటరీలు, లీబాంగ్ వాటర్‌ప్రూఫింగ్ ఉత్పత్తులు, వాయిస్ కమాండ్ ద్వారా పనిచేసే కృత్రిమ మేధ డ్రోన్, హెల్మెట్ శానిటైజింగ్ యంత్రం వంటి పలు నూతన ఆవిష్కరణలను మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. ఆయా ఆవిష్కరణలు, ఉత్పత్తులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేస్తాం

అనంతరం ఔత్సాహిక ఎంఎస్ఎంఈ పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. వారి ఆవిష్కరణలు, ఆదాయం, కల్పించిన ఉద్యోగాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామన్నారు. మీరంతా సొంత కాళ్లపై నిలబడ్డారని, ఇది ఎంతో గర్వకారణమని ప్రశంసించారు. మీరంతా పర్యావరణ వ్యవస్థ సృష్టికర్తలు. అభివృద్ధి చెందిన దేశాలను గమనిస్తే.. పర్యావరణ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తోంది. రాష్ట్రంలో కూడా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కే.రామ్మోహన్ నాయుడు, ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.





31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

అంతరిక్ష రంగంలో నూతన గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతాం

- అంతరిక్ష ఆర్థిక వ్యవస్థకు సమగ్ర పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి
- విడిభాగాల తయారీ సంస్థలను అంతరిక్ష రంగంలోకి తీసుకురావడమే లక్ష్యం
- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్.. రాష్ట్ర ప్రత్యేకత వేగం
- అంతరిక్ష ఆర్థిక వ్యవస్థపై ప్రత్యేక చర్చలో మంత్రి నారా లోకేష్





విశాఖపట్నం (చైతన్య రథం): అంతరిక్ష రంగంలో నూతన గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ సదస్సుల్లో భాగంగా రెండో రోజు 'కక్ష్య నుంచి అవకాశాల దిశగా: భారతదేశ నూతన అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ' అనే అంశంపై జరిగిన ప్రత్యేక చర్చలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. కార్యక్రమానికి బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ సీఈవో, సీటీవో రోహన్ గణపతి సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానాలు ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వం ప్రధానంగా నియంత్రించే అంతరిక్ష రంగంలో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర ఏమిటన్న ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలను ఎలా అభివృద్ధి చేస్తున్నామో పరిశీలిస్తే, ముందుగా ఒక రంగాన్ని ఎంపిక చేసుకోవడం, ఆ రంగంలో పనిచేస్తున్న సంస్థలు, భాగస్వాములను గుర్తించడం, క్రమపద్ధతిలో పెట్టుబడులను ఆకర్షించడం, ఆయా రంగాలకు చెందిన కంపెనీలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం మా విధానం. దీనినే నిలువు, సమాంతర అనుసంధానం అంటారు. నిలువు అనుసంధానం ద్వారా స్కైరూట్ వంటి అంతరిక్ష సంస్థలకు అవసరమైన విడిభాగాలను తయారు చేసే ఉపకరణాల తయారీ సంస్థలను ఒకే పర్యావరణ వ్యవస్థలోకి తీసుకురావడం లక్ష్యం. ఈ సంస్థలు తయారు చేసే విడిభాగాలు, ఉపవ్యవస్థల సహకారంతో స్కైరూట్ వంటి కంపెనీలు తమ రాకెట్ వాహనాలను రూపొందించి అంతరిక్షంలోకి ప్రయోగించగలుగుతాయి అన్నారు.

పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలి

సమాంతర అనుసంధానం విషయానికి వస్తే.. ఇక్కడ విద్యాసంస్థలు, పరిశ్రమలు కలిసి పనిచేయడం కీలకం. మన విద్యా పాఠ్యప్రణాళికను ఆధునీకరించడం, పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వడం, అత్యుత్తమ నైపుణ్య కేంద్రాల ద్వారా పరీక్షలు, ధ్రువీకరణ వంటి సదుపాయాలను అభివృద్ధి చేయడం ఇందులో భాగం. ఇప్పటికే ఇంధన రంగంలో ఒక అత్యుత్తమ నైపుణ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి ఐఐటీ తిరుపతితో కలిసి పనిచేస్తున్నాం. ఎందుకంటే ఆ ప్రాంతంలోని పారిశ్రామిక సముదాయానికి అనేక ఇంగాట్, సోలార్, వేఫర్, సెల్ తయారీ సంస్థలు వచ్చాయి అని వివరించారు.

అంతరిక్ష నగర అభివృద్ధికి అవసరమైన విధానాన్ని రూపొందించాలి

ప్రస్తుతం దేశానికి అవసరమైనది అంతరిక్ష నగర అభివృద్ధికి అనుసంధానమైన సమగ్ర విధానం. అంతరిక్ష పరిశ్రమల ఏర్పాటు, వాటికి సంబంధించిన సంస్థలన్నింటినీ ఒకే వ్యవస్థలో అనుసంధానించే విధానాన్ని భారతదేశం ఇప్పుడు రూపొందించాల్సిన అవసరం ఉంది. ఆ తర్వాత రాష్ట్రాలు దూకుడుగా ముందుకు వెళ్లాలి. స్కైరూట్ వంటి కంపెనీలను లక్ష్యంగా చేసుకుని రాష్ట్రాలకు తీసుకురావాలి. అనంతరం ఆ రంగానికి సంబంధించిన అన్ని సంస్థలు, విడిభాగాల తయారీదారులు, సరఫరాదారులను క్రమపద్ధతిలో గుర్తించాలి. వీరిలో అత్యధికులు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలే. ఈరోజు నేను ఒక ఎంఎస్ఎంఈ సంస్థను కలిశాను. వారు రాకెట్‌కు అవసరమైన కవచాన్ని తయారు చేస్తున్నారు. వారు ఎంఎస్ఎంఈ ప్రదర్శనలో కూడా పాల్గొన్నారు. ఇలాంటి సంస్థలన్నింటినీ ఒకే పర్యావరణ వ్యవస్థలోకి తీసుకురావడమే అసలైన మార్పును తీసుకొస్తుంది అని పేర్కొన్నారు.

ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది

ఏపీ ఎన్డీయే పాలిత రాష్ట్రం. రాజకీయంగా కూడా కేంద్ర ప్రభుత్వంలో మాకు భాగస్వామ్యం ఉంది. అందువల్ల రాష్ట్ర ప్రయోజనాలతో పాటు దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విధానాల్లో సానుకూల మార్పులు తీసుకురావడంలో మా వంతు పాత్ర పోషించే అవకాశం మాకు ఉంది. అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే, ఏపీలో మాత్రం డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఎందుకంటే ఇతర రాష్ట్రాలు అందుకోలేని వేగంతో ముందుకు వెళ్లగలిగే ఇద్దరు గొప్ప నాయకులు మనకు ఉన్నారు. మొత్తం అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం పోషించగలిగే పాత్ర ఇదేనని మంత్రి లోకేష్ వివరించారు.ఎర

స్పీడ్ ఏపీ ప్రత్యేకత

ఆంధ్రప్రదేశ్ అంతరిక్ష విధానం 4.0, ప్రతిపాదిత తిరుపతి అంతరిక్ష నగరం వంటి కార్యక్రమాల ద్వారా అంతరిక్ష, ఏరోస్పేస్ పరిశ్రమలకు ఒక ముఖ్యమైన గమ్యస్థానంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోంది. రాబోయే ఐదేళ్లలో భారతదేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ ఏ విధమైన గుర్తింపు పొందాలని మీరు కోరుకుంటున్నారు? అలాగే ఇతర ప్రాంతాలతో పోలిస్తే ప్రపంచస్థాయి అంతరిక్ష సంస్థలు ఏపీని ఎంచుకునేలా చేసే ఒక ప్రధాన ప్రత్యేకత ఏమిటి? అనే ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత వేగం. మేం పనులను చాలా వేగంగా పూర్తి చేస్తాం. ఎందుకంటే ఇక్కడ ఉన్న యువత అవకాశాల కోసం అన్వేషిస్తున్నారు. తమ కెరీర్‌ను నిర్మించుకోవాలని కోరుకుంటున్నారు. అందుకే ఇతర రాష్ట్రాలతో పోటీపడటంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమైన బలం మా పని వేగమే. ఇది మొదటి అంశం అన్నారు.

ప్రయోగ వ్యయాన్ని తగ్గించాలి

పాశ్చాత్య దేశాల్లో, అలాగే చైనాలో జరుగుతున్న పరిణామాలను మీరందరూ గమనిస్తూనే ఉంటారు. వారు అంతరిక్ష ప్రయోగాల ఖర్చును ఏ విధంగా తగ్గించగలుగుతున్నారు? ఈ అంశంపై మనమందరం కలిసి ఆలోచించాలి. సమష్టిగా ఒక వ్యూహాన్ని రూపొందించాలి. అంతరిక్ష ప్రయోగాల వ్యయాన్ని గణనీయంగా తగ్గించడానికి ప్రైవేటు రంగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధంగా కలిసి పనిచేయాలన్నది మనం నిర్ణయించుకోవాలి. ఎందుకంటే అంతరిక్ష రంగంలో అసలైన ప్రత్యేకత ఇదే. ఈ రంగం మధ్యకాలిక, దీర్ఘకాలిక అభివృద్ధికి, సుస్థిరతకు ఇది ఎంతో కీలకమని విశ్వసిస్తున్నట్టు వివరించారు.

అంతరిక్ష ఆర్థిక వ్యవస్థకు సమగ్ర పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయాలి

అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ చుట్టూ ఒక సమగ్ర పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి చెందాలని నేను కోరుకుంటున్నాను. ప్రస్తుతం మనం ఈ రంగంలో అవకాశాలను అర్థం చేసుకునే ప్రారంభ దశలోనే ఉన్నాం. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్భుతమైన అంకుర సంస్థలను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. ఈ రంగంలో మనం ఒక సానుకూల ఉత్సాహాన్ని, ఆసక్తిని సృష్టించగలిగామని నేను భావిస్తున్నాను. కేవలం ప్రోత్సాహకాలతో ఒక పర్యావరణ వ్యవస్థను నిర్మించలేం. ఇందుకు విధానపరమైన ఆలోచనలు, నాయకత్వం కలిగిన వారందరినీ ఒకచోట చేర్చడం అవసరం. పారిశ్రామికవేత్తలను ఒకే వేదికపైకి తీసుకురావాలి. విద్యాసంస్థలను భాగస్వాములుగా చేయాలి. పరిశ్రమలు, విద్యాసంస్థలు, పెట్టుబడిదారుల మధ్య సమన్వయం కల్పించాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ కలిసినప్పుడే ఒక బలమైన, అభివృద్ధి చెందుతున్న పర్యావరణ వ్యవస్థను సృష్టించగలం. ఆంధ్రప్రదేశ్‌లో మనం చూడబోయేది ఇదే. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక లక్ష్యాన్ని కలగంటే.. దాన్ని సాకారం చేస్తారు. ఆయన కలలను నిజం చేయడం మా బాధ్యత అని మంత్రి చెప్పారు.

కార్యక్రమంలో ఇస్రో వ్యోమగామి, ఎయిర్ కమోడోర్ ప్రశాంతి బి.నాయర్, అగ్నికుల్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో శ్రీనాథ్ రవిచంద్రన్, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కే.ఎన్.సత్యనారాయణ, గెలాక్సీ వ్యవస్థాపకుడు, సీఈవో సుయాష్ సింగ్, స్కైరూట్ ఏరోస్పేస్ సహ వ్యవస్థాపకుడు, సీటీవో డాకా నాగ భరత్ పాల్గొన్నారు.







31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం





రెండో రోజూ పెట్టుబడుల వెల్లువ

- **మంత్రి లోకేష్ సమక్షంలో రూ.1,05,634 కోట్ల విలువైన 24 అవగాహన ఒప్పందాలు**
- **ఈ పెట్టుబడులతో రాష్ట్రంలో 75,055 ఉద్యోగావకాశాలు**
- **ఏరోస్పేస్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, సెమీకండక్టర్ల రంగాల్లో భారీ పెట్టుబడులు**



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖలో జరుగుతున్న సీఐఐ 31వ భాగస్వామ్య సదస్సులో రెండో రోజు కూడా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయి. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ సమక్షంలో 24 కంపెనీలు రూ.1,05,634 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్ర యువతకు 75,055 ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయి. విమాన, అంతరిక్ష రంగం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా కేంద్రాలు, సెమీకండక్టర్లు, ఆరోగ్య సంరక్షణ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపారు. ఏఎం ఏఐ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.31,387 కోట్లతో సమీకృత కృత్రిమ మేధ డేటా కేంద్రం, పంచశీల్ రియాల్టీ సంస్థ రూ.37,000 కోట్ల పెట్టుబడికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మంత్రి లోకేష్ సమక్షంలో పెట్టుబడిదారులు కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలు, ప్రభుత్వ ఉత్తర్వుల మార్పిడి వివరాలు ఇలా ఉన్నాయి.

రెండో రోజు ఒప్పందాల వివరాలు

1. సాల్వో ఇండస్ట్రీస్ –రూ.800 కోట్ల పెట్టుబడి – 2,000 ఉద్యోగాలు.
2. బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ –రూ.550 కోట్ల పెట్టుబడి –565 ఉద్యోగాలు.
3. ఐజీ డిఫెన్స్ –రూ.500 కోట్ల పెట్టుబడి –1,000 ఉద్యోగాలు.
4. ఆర్చియన్ గ్రూప్ –రూ.2,000 కోట్ల పెట్టుబడి – 1,200 ఉద్యోగాలు.
5. కెయిన్స్ టెక్నాలజీ ఇండియా –రూ.3,145 కోట్ల పెట్టుబడి –2,000 ఉద్యోగాలు.
6. ఏఐఎల్ డిక్సన్ టెక్నాలజీస్ –రూ.450 కోట్ల పెట్టుబడి –7,000 ఉద్యోగాలు.
7. పంచశీల్ రియాల్టీ (అత్యాధునిక భారీ డేటా కేంద్రం) –రూ.37,000 కోట్ల పెట్టుబడి – 32,000 ఉద్యోగాలు.
8. వారీ ఎనర్జీస్ –రూ.10,000 కోట్ల పెట్టుబడి – 1,000 ఉద్యోగాలు.
9. క్లీన్‌మాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ – రూ.8,000 కోట్ల పెట్టుబడి –50 ఉద్యోగాలు.
10. ఈపాక్ డేటా సెంటర్ సొల్యూషన్స్ –రూ.570 కోట్ల పెట్టుబడి –2,565 ఉద్యోగాలు.
11. ఆఫీస్ స్పేస్ సొల్యూషన్స్ –రూ.10 కోట్ల పెట్టుబడి –100 ఉద్యోగాలు.
12. హోరిబా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ – ఉద్యోగుల నైపుణ్య శిక్షణకు అవగాహన ఒప్పందం.
13. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్ఈపీ) –వాతావరణ మార్పులకు ప్రతిస్పందించే పట్టణ ప్రణాళిక, అమరావతి అభివృద్ధికి అవగాహన ఒప్పందం.
14. సముద్ర సూర్య ఎల్ఎల్పీ –రూ.100 కోట్ల పెట్టుబడి –50 ఉద్యోగాలు.
15. పీవీఎస్ రామ్మోహన్ హెల్త్‌కేర్ –రూ.312 కోట్ల పెట్టుబడి –1,500 ఉద్యోగాలు.
16. సబ్‌స్టేట్ మాన్యుఫాక్చరింగ్ ఇండియా – రూ.931 కోట్ల పెట్టుబడి –4,000 ఉద్యోగాలు.
17. ఇన్ఫినిటీ –రూ.250 కోట్ల పెట్టుబడి –1,100 ఉద్యోగాలు.
18. సైయెంట్ డీఎల్ఎం, హిందుస్థాన్ షిప్‌యార్డ్ – రూ.1,000 కోట్ల పెట్టుబడి.
19. ఏఎం ఏఐ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.31,387 కోట్ల పెట్టుబడి –1,000 ఉద్యోగాలు.
20. కిమ్స్ ఆసుపత్రులు –రూ.1,500 కోట్ల పెట్టుబడి –2,000 ఉద్యోగాలు.
21. యోధ హెల్త్‌కేర్ అండ్ హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ –రూ.1,359 కోట్ల పెట్టుబడి –4,925 ఉద్యోగాలు.
22. పవన్ హాన్స్ –హెలీపోర్టుల అభివృద్ధికి అవగాహన ఒప్పందం.
23. స్మాక్స్ డిజిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఏపీ స్పోర్ట్స్ విలేజ్) –రూ.4,270 కోట్ల పెట్టుబడి – 8,000 ఉద్యోగాలు.
24. స్మాక్స్ డిజిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఏపీ జిల్లా క్రీడా క్లబ్‌లు, క్రీడా ప్రాంగణాలు) – రూ.1,500 కోట్ల పెట్టుబడి –3,000 ఉద్యోగాలు.
















సీఐఐ సదస్సు విజయవంతంలో

ప్రతి ఒక్కరిదీ కీలక పాత్ర

- **అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి సీఎం చంద్రబాబు అభినందనలు**
- **టీమ్ స్పిరిట్‌తో పనిచేసి అంతర్జాతీయ స్థాయిలో బెంచ్‌మార్క్ సృష్టించారని ప్రశంస**

విశాఖపట్నం (చైతన్య రథం): సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయడంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది సమష్టిగా చేసిన కృషి అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. స్థానిక ఎన్నికలతోపాటు అర్ణబ్, మురసు తుఫాన్ల సమయంలోనూ రాత్రింబవళ్లు పనిచేసి, ఆ వెంటనే సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేసేందుకు అంకితభావంతో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. సదస్సు విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు టీమ్ స్పిరిట్‌తో పనిచేయడమే ప్రధాన కారణమని సీఎం పేర్కొన్నారు. దేశ, విదేశాల నుంచి వచ్చిన అతిథులను ఆకట్టుకునేలా సదస్సు ప్రాంగణాన్ని తీర్చిదిద్దారని ప్రశంసించారు. సదస్సు నిర్వహణలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి, భవిష్యత్తులోనూ స్ఫూర్తిగా నిలిచేలా బెంచ్‌మార్క్ సృష్టించారని అభినందించారు. విశాఖ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమించిన పారిశుద్ధ్య కార్మికుల సేవలను కూడా సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. సదస్సు నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బందిని అభినందన కార్యక్రమంలో ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, కొండపల్లి శ్రీనివాస్, డీబీవీ స్వామి, నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.













విజనరీ లీడర్ చంద్రబాబు సారథ్యంలో..

అభివృద్ధిలో ఏపీ పరుగులు

- విభజన గాయాలను అధిగమించి ప్రగతి పథంలో..
- శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ అభివృద్ధి వెలుగులు
- స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్ర వికాసం
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్



విశాఖపట్నం (చైతన్యరథం): విభజన గాయాలను అధిగమించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతోందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. విశాఖపట్నంలో రెండు రోజులపాటు నిర్వహించిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు చివరిరోజు శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ఈ సదస్సు విజయవంతమైందన్నారు. రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలతో పాటు మేథోమథనం కూడా జరిగిందన్నారు.

ముందు వరసలో ఏపీ

76శాతం ఒప్పందాలు సఫలం అవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు లాంటి విజనరీ లీడర్ ఉన్నారు. సుదీర్ఘ సముద్ర తీరం ఉండటం ఈ రాష్ట్రానికి ఎంతో మేలు. పెట్టుబడిదారులను ఆకర్షించడంలో మిగతా రాష్ట్రాల కంటే ఏపీ చాలా ముందుంది. కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను ఏపీ అందిపుచ్చుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో 12 ఏళ్లుగా సుస్థిర అభివృద్ధి సాధిస్తున్నాం. మోదీ పాలన చూశాక.. ప్రపంచ దేశాల పెట్టుబడిదారులు భారత్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు ఆత్మవిశ్వాసానికి నిదర్శనం

వచ్చే ఏడాది నిర్వహించే సదస్సుకు కూడా పారిశ్రామిక వేత్తలను ఇప్పుడే సీఎం చంద్రబాబు ఆహ్వానించటం ఆయన ఆత్మవిశ్వాసానికి నిదర్శనం. విభజన తర్వాత రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ వేర్వేరు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయి. విభజన గాయాలతో తొలుత ఇబ్బందులు పడినా ఇప్పుడు అభివృద్ధిలో ఏపీ దూసుకుపోతోంది. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రూ.22 లక్షల కోట్ల పెట్టుబడిని ఏపీ ఆకర్షించటం అసాధారణ విషయం. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా స్వర్ణాంధ్ర సాధన వైపు ఏపీ పరుగులు తీస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఎలక్ట్రానిక్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం లాంటి రంగాల్లో పెట్టుబడుల్ని ఆకట్టుకుంటోంది. ప్రతీ సంక్షోభ సమయం..అంతే స్థాయిలో అవకాశాలను కూడా తీసుకువస్తుంది. ఈ సమయంలో భారత్ తో పాటు ఆంధ్రప్రదేశ్ కూడా అవకాశాలను అందిపుచ్చుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వికసిత్ భారత్ లక్ష్యాలను అందుకునేలా దేశం ముందుకు వెళ్తోంది. గ్రోత్ ఇంజిన్లుగా వేర్వేరు రంగాలు అభివృద్ధి పథంలో వెళ్తున్నాయి. సమీప భవిష్యత్తులో టెక్నాలజీ రంగమే ఓ డ్రైవింగ్ ఫోర్సుగా నిలుస్తుందనటంలో సందేహం లేదు. ఏపీలో ఏఐ లాంటి అధునాతన టెక్నాలజీని పాలన, పౌరసేవల కోసం వినియోగించటం అభినందనీయం. డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాను తయారు చేయటం ఓ కీలకమైన అంశంగా మారుతుంది. మన తయారీ రంగంతో పాటు దేశీయ పరిశ్రమలు అంతర్జాతీయ పోటీని తట్టుకునేలా సిద్ధం కావాలి. దేశం ఓ బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి అవసరమైన రంగాలపై మనమంతా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ సమయంలోనే ఎంఎస్ఎంఈలతో పాటు పరిశ్రమలు, పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పించాలి. మానవ వనరుల నైపుణ్యాలను పెంచుకుని భారతీయ మేధోసంపత్తిని ప్రపంచానికి చాటాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యా రంగం, ఆవిష్కర్తలు ఒక్కతాటిపైకి వచ్చి భారత్ ట్రాన్సఫర్మేషన్ కోసం పనిచేయాలి. కోవిడ్ సమయంలో ఆవిష్కరించి, ఉచితంగా ఇచ్చిన వాక్సిన్ 100 దేశాలకు ప్రాణం పోసి.. భారత్ సత్తా చాటింది. సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న విదేశీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అతిథులకు అందరికీ అభినందనలు. ఒప్పందాలకే పరిమితం కాకుండా అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని, కలిసి పనిచేద్దాం.. కలిసి ఎదుగుదాం.. సంపదను పంచుకుందాం అంటూ ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు.

ఆలయాల్లో భద్రత, పరిశుభ్రతకు ప్రాధాన్యం

- అధికారులకు మంత్రి ఆనం ఆదేశం
- శ్రీకాళహస్తి ఆలయంలో భద్రతా వైఫల్యాలపై మంత్రి ఆగ్రహం
- అదనపు లడ్డూ పోటులో అగ్నిప్రమాద ఘటనపై క్షేత్రస్థాయిలో పరిశీలన
- ఆలయాల్లో భక్తుల భద్రత విషయంలో నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టీకరణ



శ్రీకాళహస్తి (చైతన్యరథం): ఆలయాల్లో భద్రతా ఏర్పాట్లు, ప్రసాదాల తయారీలో నాణ్యత పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని శుక్రవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు, అర్చకులు, సిబ్బంది మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు మంత్రికి వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

అనంతరం ఆలయంలోని అదనపు లడ్డూ పోటులో గురువారం షార్ట్ సర్క్యూట్ కారణంగా చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటన జరిగిన ప్రాంతాన్ని మంత్రి ఆనం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును, ఘటనకు దారితీసిన పరిస్థితులను, ప్రస్తుతం చేపట్టిన భద్రతా చర్యలను దేవస్థానం అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే లక్షలాది మంది భక్తుల భద్రత దేవస్థాన అధికారుల ప్రథమ బాధ్యత అని స్పష్టం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదనపు లడ్డూ పోటులో అగ్నిప్రమాద ఘటన చోటుచేసుకోవడంపై అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.

ఆలయాల్లో భద్రత విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. భక్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా, భద్రతా ప్రమాణాల అమలులో అలసత్వం ప్రదర్శించినా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రత్యేకించి విద్యుత్ వైరింగ్, విద్యుత్ పరికరాలు, అగ్నిమాపక వ్యవస్థలను పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. ఆలయంలోని వంటశాలలు, లడ్డూ తయారీ కేంద్రాలు, ప్రసాదాల తయారీ ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉండటమే కాకుండా ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండేలా చూడాలన్నారు.

అదేవిధంగా భక్తులకు నాణ్యమైన ప్రసాదాలను సురక్షిత వాతావరణంలో తయారు చేసి అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన క్లౌడ్ కిచెన్ విధానాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వంటశాలలు, ప్రసాదాల తయారీ కేంద్రాల నిర్వహణలో పరిశుభ్రత, నాణ్యత, భద్రతకు పెద్దపీట వేయాలన్నారు.

ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం మరోసారి దేవస్థాన అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. అగ్నిప్రమాద ఘటనకు దారితీసిన కారణాలు, భద్రతా ఏర్పాట్లలో ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, బాధ్యులుగా తేలిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.


భక్తులు ఎంతో విశ్వాసంతో ఆలయాలకు వస్తారని, వారి విశ్వాసానికి భంగం కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మెట్టు సాయికుమార్, కార్యనిర్వహణాధికారి, దేవస్థానం పాలకమండలి సభ్యులు, స్థానిక బీజేపీ నాయకుడు కోలా ఆనంద్, పాలక మండలి సభ్యులు, దేవస్థానం అధికారులు, ఆలయ సిబ్బంది, దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు సంస్కరణలతో...

ఏపీ విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు

- రూఫ్‌టాప్ సోలార్‌లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రం
- ఏపీ ప్రభుత్వంతో పలు కంపెనీల ఎంఓయూలు సంతోషకరం
- సీఐఐ సదస్సులో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



విశాఖపట్నం (చైతన్యరథం): విద్యుత్ సంస్కరణలతో ఏపీలో సీఎం చంద్రబాబు విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కేంద్ర ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. విశాఖపట్నంలో ఈ నెల 12, 13వ తేదీల్లో నిర్వహించిన సీఐఐ సదస్సు చివరిజోజు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ ఈ సదస్సులో అనేక కంపెనీలు రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు ఎప్పుడూ భవిష్యత్తు గురించే ఆలోచిస్తారని.. దేశంలో పెర్ఫార్మర్ సీఎం అంటే చంద్రబాబేనని ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. విజనరీ సీఎం చంద్రబాబు.. ఇంధన కొరత గురించి ఆలోచించే.. సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారని ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. రూఫ్‌టాప్ సోలార్‌లో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శమని మంత్రి పొగిడారు. టెక్నాలజీతో వన్ ఫ్యామిలీ వన్ ఏఐ ఛాంపియన్ అన్న విధానాన్ని కూడా అమల్లోకి తీసుకువస్తారని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం ఉన్న మానవ వనరుల కొరత ఉంది. ఏపీలో యువత నైపుణ్యాలు పెంచేందుకు పెద్దఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. పునరుద్పాదక విద్యుత్ రంగంలో దేశంలో 500 గిగావాట్ల లక్ష్యం దిశగా ప్రయత్నిస్తున్నాం. టీమ్ ఇండియాగా అన్ని రాష్ట్రాలు పనిచేస్తే గ్రోత్ రేట్ లక్ష్యాన్ని సులభంగా అందుకోగలం. ప్రస్తుతం ప్రపంచ దేశాలు సంక్షోభంలో ఉంటే భారత దేశం, ఏపీ వంటి రాష్ట్రాలు పెర్ఫార్మింగ్ ప్రాంతాలుగా ఉన్నాయి . గతంలో నక్సల్స్ వల్ల దేశంలో శాంతిభద్రతల సమస్య ఉండేది.. ఏపీ లాంటి రాష్ట్రాలు కూడా ఇబ్బందులు పడ్డాయి. ప్రస్తుతం నక్సల్స్ సమస్య తగ్గి శాంతి భద్రతలు అదుపులో ఉండటం వల్ల పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. సీఐఐ సదస్సుల కారణంగా ఏపీకి వస్తున్న రూ. 20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు పెద్దఎత్తున గ్రౌండింగ్ అవుతున్నాయి. క్లీన్ ఎనర్జీ రంగంలో ఏపీ ఇప్పటికే 114 గిగావాట్ల ఉత్పత్తి కోసం ఒప్పందాలు కూడా చేసుకోవటం అభినందనీయం. గ్రీన్‌ఎనర్జీకి కేంద్రం కేటాయించిన రూ. 1 లక్ష కోట్లకు పైగా బడ్జెట్‌ను ఏపీ గరిష్ఠంగా వినియోగించుకుంటోంది. పీఎం సూర్యఘర్ యూనిట్లను ఇప్పటికే ఏపీకి 7.8 లక్షల కేటాయించామని తెలిపారు.

విశాఖ భాగస్వామ్య సదస్సు సక్సెస్

- ఏపీ ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తల్లో పూర్తి విశ్వాసం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో భారీగా పెట్టుబడులు
- రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్



విశాఖపట్నం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు పూర్తిస్థాయిలో విజయవంతమయిందని రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు చివరిరోజు శుక్రవారం కార్యక్రమానికి హాజరైన గవర్నర్ మాట్లాడుతూ 9వ సారి విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. విశాఖలో రెండు రోజుల పాటు జరిగిన 31వ భాగస్వామ్య సదస్సులో ఆసియా నుంచి ఆఫ్రికా వరకూ వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై పారిశ్రామిక వేత్తలు పూర్తి విశ్వాసం ఉంచారు. గడచిన రెండున్నరేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ఈ పెట్టుబడుల ద్వారా యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు వస్తాయి. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీల్, తూర్పు కోస్తా రైల్వే జోన్ వంటి ప్రాజెక్టులు కేంద్ర సహకారంతో సాకారం అయ్యాయి. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వచ్చిన దేశవిదేశీ ప్రతినిధులకు, ప్రభుత్వ ప్రతినిధులకు, పారిశ్రామిక వేత్తలకు గవర్నర్ అబ్దుల్ నజీన్ అభినందనలు తెలియజేశారు.

ఖనిజ రంగంలో ఏపీ-కెనడా భాగస్వామ్యం



- ఆ దిశగా కీలక ముందడుగు
- విశాఖ సీఐఐ సదస్సులో మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన కెనడా కాన్సుల్ జనరల్
- విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా సన్నాహాలు

విశాఖపట్నం (చైతన్యరథం): క్రిటికల్ మినరల్స్ వెలికితీత, శుద్ధి ప్రక్రియల్లో కెనడా కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో శుక్రవారం మంత్రి రవీంద్రతో బెంగళూరులోని కెనడా కాన్సుల్ జనరల్ రేయాన్ వార్డ్ బృందం సమావేశమైంది.

కెనడా దేశంతో జాతీయస్థాయిలో కుదిరిన ఒప్పందాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 27 నుండి మార్చి 2 మధ్య కెనడా ప్రధాని మార్క్ కార్నీ భారత పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య క్లిష్టమైన ఖనిజాలపై మొదటి అవగాహన ఒప్పందం కుదిరింది. దీనితో పాటు 2.6 బిలియన్ డాలర్ల యురేనియం సరఫరా ఒప్పందం కూడా జరిగింది. 2026లోనే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని పూర్తి చేయాలని ఇరు ప్రభుత్వాలు నిర్ణయించాయి. జాతీయ స్థాయిలో కుదిరిన ఈ ఖనిజ ఒప్పందాలను క్షేత్రస్థాయిలో వాస్తవ ప్రాజెక్టులుగా మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 211 మిలియన్ టన్నుల హెవీ బీచ్ శాండ్ ఖనిజాలున్నాయి. దేశంలోని మొత్తం మోనాజైట్ నిల్వలలో దాదాపు 30 శాతం ఏపీలోనే ఉన్నాయి. 2026-27 కేంద్ర బడ్జెట్ ఏపీని 'డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్'గా గుర్తించారు. నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్‌లో భాగంగా కడప బేసిన్‌లోని వేంపల్లె ప్రాంతంలో పెద్ద ఎత్తున లిథియం, గాలియం ఖనిజాల అన్వేషణ జరుగుతోంది. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 30 క్లిష్టమైన ఖనిజాలు, 24 చిన్న తరహా ఖనిజాల తవ్వకాల కోసం 2025లో ప్రత్యేక పాలసీని రూపొందించిందని మంత్రి పేర్కొన్నారు. ఏప్రిల్ 2025లో తెచ్చిన ఏపీ మైనర్ మినరల్ పాలసీ ద్వారా వేలం.. దరఖాస్తు, వాయిదా పద్ధతిలో ప్రీమియం చెల్లింపులు, దీర్ఘకాలిక లీజులు, ఆన్‌లైన్ ప్రాసెసింగ్ వంటి సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విలువైన ఖనిజాలున్న 126 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఖనిజ వనరుల మ్యాపింగ్ జరుగుతోంది. రాష్ట్ర స్థూల ఆదాయంలో మైనింగ్ వాటా 1.83% నుండి 2.41%కి పెరిగిందన్నారు. రాష్ట్రంలో లభించే ముడి ఖనిజాలను నేరుగా ఎగుమతి చేయకుండా, రాష్ట్రంలోనే వాటిని శుద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ఏపీఎండీసీ ముడిసరుకును సరఫరా చేస్తుండగా, ప్రైవేట్ భాగస్వామ్యంతో శుద్ధి, వేల్యూ యాడెడ్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నామని మంత్రి వివరించారు.

రాష్ట్రవ్యాప్త ఖనిజ మ్యాపింగ్, కడప లిథియం అన్వేషణలో కెనడాకు చెందిన జూనియర్ ఎక్స్‌ప్లోరర్లు, సర్వే సంస్థల సహకారం అందిస్తారని కెనడా కాన్సుల్ జనరల్ రేయాన్ వార్డ్ బృందం పేర్కొంది. ఏపీఎండీసీతో జాయింట్ వెంచర్ల ద్వారా అరుదైన ఖనిజాల విభజన, టైటానియం రిఫైనింగ్ నిర్వహిస్తామన్నారు. అదే సమయంలో ఆటోమేషన్, గనుల భద్రత, టైలింగ్స్ నిర్వహణ, తీరప్రాంత పర్యావరణ నిర్వహణకు అవసరమైన సాంకేతికతను అందిస్తామన్నారు. మైనింగ్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడంలో కెనడా పెన్షన్ ఫండ్స్, టొరంటో స్టాక్ ఎక్స్ఛేంజ్ అనుభవాన్ని ఉపయోగించుకుంటాం. అలాగే భారత్ లో ఏర్పాటవుతున్న ఐఐటీ ధన్‌బాద్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో కెనడా మైనింగ్ విశ్వవిద్యాలయాలను అనుసంధానించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని వివరించారు.

భారత్-కెనడా క్లిష్టమైన ఖనిజాల ఒప్పందం కింద ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, అరుదైన ఖనిజాలు, టైటానియం, లిథియం రంగాల్లో ఆసక్తి ఉన్న కెనడా కంపెనీల జాబితాను అందించాలని మంత్రి కోరారు. ఏపీలోని బీచ్ శాండ్, కడప బేసిన్ ప్రాంతాలను సందర్శించేందుకు ఆహ్వానించారు. త్వరలో ఏపీ--కెనడా క్రిటికల్ మినరల్స్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, టొరంటోలో జరిగే పీడీఏసీ- 2027 సదస్సుకు ఏపీ బృందం రానుందని తెలిపారు. పెట్టుబడిదారులకు సింగిల్ విండో విధానంలో సేవలు అందించేందుకు రాష్ట్ర మైనింగ్ శాఖ, ఏపీఎండీసీ, ఏపీఈడీబీ సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌గా ఉంటాయని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

అభివృద్ధిలో పోర్టులే కీలకం

- సుదీర్ఘ సముద్ర తీరం ఏపీకి వరం
- పోర్టులు, హైవేలు, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లతో రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం
- సీఐఐ సదస్సులో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



విశాఖపట్నం (చైతన్యరథం): దేశాభివృద్ధికి పోర్టులు చాలా ముఖ్యమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భవిష్యత్తులో ఏపీ అభివృద్ధిలో పోర్టులే కీలక పాత్ర పోషిస్తాయన్నారు. విశాఖ భాగస్వామ్య సదస్సు చివరిరోజు శుక్రవారం కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ పొడవైన సముద్రతీరం, పోర్టులు ఉండడం ఏపీకి చాలా ప్రయోజనకరమన్నారు. ఏపీలో పోర్టులను మరింత అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హైవేలు, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు ఏపీ అభివృద్ధిలో ఎంతో ఉపయోగంగా మారాయన్నారు. ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలను కలిపేందుకు కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. వచ్చే జనవరి నాటికి బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ వే పూర్తి చేస్తామని, ఈ ఎక్స్‌ప్రెస్ వేతో ఏపీతో పాటు తమిళనాడు, కర్ణాటకకూ లాభం చేకూరుతుందని చెప్పారు.

ఖరగ్‌పూర్-అమరావతి కారిడార్ వస్తే.. విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం పోర్టులకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి అన్నారు. రాజధాని అమరావతి చుట్టూ 192 కి.మీ. రింగ్‌రోడ్ వస్తోందని వెల్లడించారు. ఎగుమతులు, దిగుమతుల అభివృద్ధికి లాజిస్టిక్స్ ఖర్చు బాగా తగ్గాలి. బెంగళూరు-విజయవాడ కారిడార్‌తో 110 కిలోమీటర్ల దూరం తగ్గిందన్నారు. అలాగే దేశంలోనే అతిముఖ్య ప్రాజెక్టు రాయపూర్-విశాఖ కారిడార్ ప్రాజెక్టు 96 శాతం పూర్తయిందని తెలిపారు. ఈ కారిడార్‌తో ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు మేలు జరుగుతుందన్నారు. విశాఖ-మచిలీపట్నం కారిడార్ కూడా ఏపీ అభివృద్ధికి కీలకంగా మారుతుందన్నారు. విశాఖ-మచిలీపట్నం కారిడార్.. ఏపీ అభివృద్ధికి కీలకం. ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలను కలిపేందుకు అనేక కారిడార్లు నిర్మాణంలో ఉన్నాయని కేంద్రమంత్రి గడ్కరీ తెలిపారు.



సమ్మిట్.. సూపర్ సక్సెస్

- విశాఖ వేదికగా పెట్టుబడుల సత్తాచాటిన ఏపీ
- రూ.9.29 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు..
- 1.18 లక్షల ఉద్యోగాల అంచనా
- చంద్రబాబు దార్శనికత.. లోకేష్ కార్యాచరణ వేగం
- అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితులు, అంతర్జాతీయ వాణిజ్యంలో మారుతున్న సమీకరణాలు, పెట్టుబడుల కోసం వివిధ దేశాల మధ్య తీవ్ర పోటీ నెలకొన్న తరుణంలో.. విశాఖలో సాగిన సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ తన పారిశ్రామిక సామర్థ్యాన్ని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. కేవలం సమావేశాలు, ప్రసంగాలు, ఒప్పందాలకే పరిమితం కాకుండా.. రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక ముఖచిత్రాన్ని ఆవిష్కరించే వేదికగా సదస్సును తీర్చిదిద్దడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ చూపిన చొరవ ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అంశం.

ప్రతినిధులు, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు, పెట్టుబడిదారులు పాల్గొనేలా రూపొందించిన ఈ వేదిక ద్వారా విశాఖపట్నం మరోసారి అంతర్జాతీయ పారిశ్రామిక చర్చల కేంద్రంగా నిలిచింది. ఈ స్థాయిలో ప్రపంచ దృష్టిని ఆకర్షించడం, పెట్టుబడులపై చర్చలను కార్యాచరణ దిశగా తీసుకెళ్లడం సదస్సు సాధించిన ప్రధాన విజయం.

ఈ విజయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన నాయకత్వం పునాది అయితే, మంత్రి నారా లోకేష్ నిర్వహించిన సమన్వయం, కార్యాచరణ వేగం దానికి బలమైన చోదకశక్తి. పెట్టుబడుల ఆకర్షణలో చంద్రబాబుకు ఉన్న అనుభవం, అంతర్జాతీయ పారిశ్రామిక వర్గాలతో పరిచయాలు, సాంకేతికతపై అవగాహన, రాష్ట్రానికి సంబంధించిన దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలు సదస్సులో స్పష్టంగా గోచరించాయి. గతంలో హైదరాబాద్‌ను ఐటీ రంగానికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన చంద్రబాబు.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను తదుపరి తరం సాంకేతిక, పారిశ్రామిక పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోన్న దృశ్యం సీఐఐ సమ్మిట్‌తో మరోసారి ఆవిష్కృతమైంది. విశాఖలో ఏఐ కేంద్రం, భారీ డేటా సెంటర్లు, స్టీల్ సిటీ, రామాయపట్నం వద్ద పెట్రోకెమికల్ కాంప్లెక్స్ వంటి ప్రాజెక్టులను ప్రస్తావిస్తూ రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుపై స్పష్టమైన సంకేతాలిచ్చారు. పెట్టుబడిదారులకు కేవలం భూమి, విద్యుత్, నీరు వంటి వనరులు కల్పిస్తే సరిపోదని.. ప్రభుత్వ విధానాలపై నమ్మకం, అనుమతుల్లో వేగం, ఒప్పందాల అమలుపై భరోసా కూడా అవసరమని చంద్రబాబు గుర్తించారు. అందుకే పెట్టుబడిదారుల ప్రయోజనాలను ప్రభుత్వ మార్పులు, విధానపరమైన అనిశ్చితుల నుంచి కాపాడేందుకు ఇన్వెస్టర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలన్న ప్రతిపాదనను ప్రకటించారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు సకాలంలో

- మిగతా వివరాలు 21లో)

విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖపట్నం వేదికగా రెండు రోజుల పాటు జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రస్థానంలో మరో కీలక మైలురాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితులు, అంతర్జాతీయ వాణిజ్యంలో మారుతున్న సమీకరణాలు, పెట్టుబడుల కోసం వివిధ దేశాల మధ్య తీవ్ర పోటీ నెలకొన్న తరుణంలో.. విశాఖలో సాగిన సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ తన పారిశ్రామిక సామర్థ్యాన్ని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. కేవలం సమావేశాలు, ప్రసంగాలు, ఒప్పందాలకే పరిమితం కాకుండా.. రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక ముఖచిత్రాన్ని ఆవిష్కరించే వేదికగా సదస్సును తీర్చిదిద్దడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ చూపిన చొరవ ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అంశం. రెండు రోజుల సదస్సులో మొత్తం 84 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు), 16 ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా సుమారు రూ.9,29,940 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు ముందుకొచ్చాయి. వీటి ద్వారా దాదాపు 1,18,612 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. తొలి రోజైన నవంబర్ 12న 73 ఎంఓయూలు, 15 ప్రభుత్వ ఉత్తర్వుల రూపంలో రూ.5,84,355 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. వీటితో 1,07,693 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉంది. రెండో రోజైన నవంబర్ 13న మరో 11 ఎంఓయూలు, ఒక ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా రూ.1,41,585 కోట్ల పెట్టుబడులు, 10,919 ఉద్యోగాల అవకాశాలు నమోదయ్యాయి. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు కావు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలు, మౌలిక వసతులు, సాంకేతిక సంస్థలు, తయారీ కేంద్రాలు విస్తరించేందుకు ఉన్న అవకాశాలకు సూచికలు.

రిలయన్స్ ఇండస్ట్రీస్ తూర్పుగోదావరి జిల్లాలో భారీ పెట్టుబడి ప్రతిపాదన చేయడం, పునరుత్పాదక ఇంధన రంగంలో గ్రీన్‌కో, క్లీన్‌మ్యాక్స్ వంటి సంస్థలు ముందుకు రావడం, కియా మోటార్స్ పెనుకొండ యూనిట్ విస్తరణకు ప్రతిపాదించడం, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్, రాష్మి మెటలర్జికల్ వంటి సంస్థలు తయారీ రంగంలో ఆసక్తి చూపడం రాష్ట్రానికి వచ్చిన స్పందనకు నిదర్శనం. రెండో రోజు ఎయిర్‌ట్రంక్-జేసీకే ఇన్‌ఫ్రా సంస్థ డేటా సెంటర్ మౌలిక వసతుల కోసం రూ.1.03 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించడం విశేషం. జిందాల్ గ్రూప్, ఇండియన్ ఆయిల్, గ్రీన్‌జోన్ రెన్యూవబుల్ ఎనర్జీ, డిక్సన్ టెక్నాలజీస్, కాకినాడ సీపోర్ట్స్ వంటి సంస్థల ప్రతిపాదనలు కూడా రాష్ట్ర పారిశ్రామిక రంగానికి విస్తృత అవకాశాలను సూచిస్తున్నాయి. అంతరిక్ష సాంకేతిక రంగంలో అగ్నికుల్ కాస్మోస్, హాథర్ రాకెట్స్ వంటి సంస్థలు ముందుకు రావడం మరో ప్రత్యేకత. అంటే, ఆంధ్రప్రదేశ్ ఇక సంప్రదాయ పరిశ్రమలకే పరిమితమైన రాష్ట్రం కాదు; డేటా సెంటర్లు, కృత్రిమ మేధ, అంతరిక్ష సాంకేతికత, గ్రీన్ ఎనర్జీ, అధునాతన తయారీ వంటి భవిష్యత్ రంగాల్లోనూ పెట్టుబడులను ఆకర్షించగల సామర్థ్యం కలిగిన ప్రాంతంగా ఎదగాలన్న దిశగా అడుగులు వేస్తోంది. ఈ మార్పునకు విశాఖ సదస్సు ఒక బలమైన వేదికైంది. అంతర్జాతీయ వాణిజ్యం, సాంకేతికత, గ్లోబల్ వాల్యూ చైన్లు, క్వాంటం టెక్నాలజీ, సెమీకండక్టర్లు, స్వచ్ఛ ఇంధనం, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, ఆహార భద్రత వంటి అంశాలపై జరిగిన చర్చలు రాష్ట్రం పెట్టుబడుల విషయంలో ఎంత విస్తృత దృక్పథంతో ముందుకెళ్తోందో తెలియజేశాయి. సుమారు 58 దేశాల నుంచి



(20వ పేజీ తరువాయి)

అందేలా ఎస్క్రో ఖాతా విధానాన్ని ప్రారంభించడం ద్వారా మరో కీలక అడుగు వేశారు. ఇకపై పెట్టుబడిదారులు ప్రోత్సాహకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, అర్హత మేరకు నిర్ణీత సమయంలో నిధులు అందే విధానాన్ని అమలు చేయాలన్న ఆలోచన పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచే అంశం. ఈ విధంగా 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్లాలన్న చంద్రబాబు ఆలోచన సదస్సులో ప్రధాన ఆకర్షణైంది.

మరోవైపు మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల ఆకర్షణను ఒక నిరంతర ప్రక్రియగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. పరిశ్రమల ప్రతినిధులతో సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు, వివిధ రంగాలకు ప్రత్యేక ప్రణాళికలు, పెట్టుబడి ప్రతిపాదనల పురోగతిపై సమీక్షలు.. ఇలా ప్రతి అంశంలోనూ కార్యాచరణకు ప్రాధాన్యమిస్తున్నారు. గతంలో కుదిరిన ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పరిశ్రమలుగా రూపుదిద్దుకునేలా మంత్రులు, అధికారులతో కూడిన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం ఈ దిశలో కీలకమైన చర్య. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనల్లో ఇప్పటికే 272 ప్రాజెక్టులు సుమారు రూ.6 లక్షల కోట్ల పెట్టుబడితో కార్యకలాపాలు ప్రారంభించాయని, మరో రూ.17 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదాలు లభించాయని ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలు ఈ అమలు ప్రక్రియ ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్నాయి. 2025-26లో దేశానికి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ వాటా 25.6 శాతంగా ఉందన్న సమాచారం కూడా రాష్ట్రం సాధిస్తున్న పురోగతికి మరో సూచిక. లోకేష్ నాయకత్వంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, రియల్ టైమ్ గవర్నెన్స్, నైపుణ్యాభివృద్ధి రంగాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు, భవిష్యత్ సాంకేతికతల్లో రాష్ట్రానికి స్థానం కల్పించే సంస్థలు, స్థానిక పారిశ్రామికవేత్తలకు అవకాశాలు కల్పించే విధానాలపై ఆయన దృష్టి సారిస్తున్నారు. చంద్రబాబు అనుభవం, దూరదృష్టి.. లోకేష్ చొరవ, వేగం.. ఈ రెండింటి కలయిక పెట్టుబడిదారులకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది: ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడమంటే కేవలం ఒక ప్రాజెక్టును ప్రారంభించడం కాదు; దీర్ఘకాలిక అభివృద్ధి భాగస్వామ్యంలో చేరడం. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ కూడా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించేందుకు ఎస్క్రో ఖాతా విధానాన్ని ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రశంసించడం రాష్ట్ర విధానాలపై జాతీయస్థాయిలో వచ్చిన గుర్తింపుగా చూడాలి. పెట్టుబడిదారుల నమ్మకాన్ని చట్టపరమైన భరోసా, పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతుల ద్వారా బలోపేతం చేయాలన్న ప్రయత్నం ఈ సదస్సుకు ప్రత్యేకతను తీసుకొచ్చింది.

అయితే, ఒక పెట్టుబడి సదస్సు విజయాన్ని కేవలం ఎంఓయూల విలువతోనే కొలవలేం. ఒప్పందాలపై సంతకాలు చేయడం ఒక దశ మాత్రమే; ఆ పెట్టుబడులు భూమిపైకి రావడం, నిర్మాణాలు ప్రారంభం కావడం, ఉత్పత్తి మొదలవడం, స్థానిక యువతకు ఉద్యోగాలు లభించడం, అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందడం వంటి ఫలితాలే అసలైన విజయాన్ని నిర్ణయిస్తాయి. ఈ వాస్తవాన్ని గుర్తించిన చంద్రబాబు రెండో రోజు పారిశ్రామికవేత్తలకు స్పష్టమైన పిలుపునిచ్చారు. ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలు ప్రాజెక్టుల ప్రారంభానికి నిర్దిష్ట గడువులు ప్రకటించాలని, ప్రభుత్వం అనుమతులు, భూమి కేటాయింపుల విషయంలో వేగంగా సహకరిస్తుందని భరోసానిచ్చారు. అదే సమయంలో పెట్టుబడుల ద్వారా ఏర్పడే సంపద సమాజంలోని చివరి వ్యక్తికీ చేరాలన్న లక్ష్యంతో పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమానికి పారిశ్రామిక సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా తోడ్పడాలని కోరారు. హీరో మోటోకార్ప్, ఐటీసీ సంస్థలు పీ4 కార్యక్రమంలో భాగస్వాములుగా ముందుకు రావడం పరిశ్రమలు కేవలం లాభాలకే కాకుండా సామాజిక అభివృద్ధికీ తోడ్పడాలన్న ఆలోచనకు నిదర్శనం. ఈ దృక్పథమే పెట్టుబడుల వృద్ధిని సమగ్ర అభివృద్ధితో అనుసంధానించగలదు. విశాఖ సదస్సు ద్వారా వచ్చిన రూ.7.25 లక్షల కోట్ల ప్రతిపాదనలు, 1.18 లక్షల ఉద్యోగాల అంచనా రాష్ట్రానికి ఉత్సాహాన్నిచ్చే అంశాలే అయినప్పటికీ, వాటిని వాస్తవ పెట్టుబడులుగా మార్చే బాధ్యత ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగం, పారిశ్రామిక సంస్థలపై ఉంది. భూమి కేటాయింపులు, పర్యావరణ అనుమతులు, విద్యుత్, నీరు, రవాణా సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు.. ప్రతి అంశంలోనూ సమన్వయం అవసరం. ముఖ్యంగా భారీ పెట్టుబడులతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కూడా అవకాశాలు కల్పించాలి. పెద్ద పరిశ్రమల చుట్టూ స్థానిక సరఫరా వ్యవస్థలు, ఉపాధి అవకాశాలు, సేవారంగ సంస్థలు ఎదిగినప్పుడే అభివృద్ధి రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుంది. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ, కోస్తా ప్రాంతాల్లోనూ పరిశ్రమల విస్తరణకు సమతుల్య ప్రణాళిక అవసరం. సదస్సులో అంతర్జాతీయ వాణిజ్యం, గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు, అంతరిక్ష రంగం, అధునాతన తయారీపై జరిగిన చర్చలు రాష్ట్రానికి కొత్త అవకాశాలను తెరిచాయి. వాటిని అందిపుచ్చుకోవాలంటే విధానాల స్థిరత్వం, నైపుణ్య శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలన నిరంతరం కొనసాగాలి. ఈ నేపథ్యంలో విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సును ఒక 'సూపర్ సక్సెస్'గా అభివర్ణించడానికి బలమైన కారణాలున్నాయి. పెట్టుబడుల పరంగా గణనీయమైన స్పందన రావడం ఒకవైపు అయితే, రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు, పెట్టుబడిదారుల్లో విశ్వాసం, భవిష్యత్ రంగాలపై స్పష్టమైన దిశానిర్దేశం కల్పించడం మరోవైపు. చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి పెట్టుబడుల విషయంలో దిశను చూపిస్తే, లోకేష్ ఆ దిశను కార్యాచరణలోకి తీసుకెళ్లే బాధ్యతను భుజాన వేసుకుంటున్నారు. ఈ సమన్వయం కొనసాగి, ప్రతి ఒప్పందం ఒక పరిశ్రమగా.. ప్రతి పరిశ్రమ ఒక ఉపాధి కేంద్రంగా.. ప్రతి పెట్టుబడి ప్రజల జీవన ప్రమాణాలను పెంచే శక్తిగా మారితేనే విశాఖ సదస్సు నిజమైన చరిత్ర సృష్టించినట్లవుతుంది. సదస్సు ముగిసింది; కానీ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల ప్రయాణానికి ఇది ముగింపు కాదు, మరింత వేగంగా ముందుకు సాగాల్సిన కొత్త ఆరంభం.

- మహాదేవ

నాణ్యమైన గృహ నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలి

- బిల్డర్లు, డెవలపర్లకు అండగా ఉంటాం
- సీఐఐ సదస్సుతో యువతకు భారీగా ఉపాధి అవకాశాలు
- నరెడ్కో ప్రాపర్టీ షోలో మంత్రి నారాయణ



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందన్నారు. విశాఖపట్నంలోని గాదిరాజు ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న నరెడ్కో ప్రాపర్టీ షో-2026కు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాపర్టీ షోలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కొనుగోలుదారులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఇళ్లను నిర్మించేందుకు బిల్డర్లు, డెవలపర్లు కృషి చేయాలన్నారు. నరేడ్కో సభ్యులకు ఎలాంటి సహాయం అవసరమైనా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతున్న సమయంలోనే ప్రాపర్టీ షో నిర్వహించడం సంతోషకరమన్నారు. పెట్టుబడుల సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొస్తూ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి వివరించారు.

కూటమి విద్యారంగ ప్రగతికి దేశమే ఫిదా...

తప్పుడు ప్రచారాలతో వైసీపీ దగా

- ప్రభుత్వం చేసే మంచి పనులను చూసి ఓర్వలేక వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్
- జగన్ పెట్టిన రూ.4,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీరుస్తున్న కూటమి ప్రభుత్వం
- గొడ్డలిపార్టీ హయాంలో విద్యార్థులు, విద్యాసంస్థల ఇబ్బందులు వర్ణనాతీతం
- శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు విద్యార్థులు రోడ్డెక్కని రోజంటూ లేదు
- నేడు మంత్రి లోకేష్ సారథ్యంలో మేలైన సంస్కరణలతో దేశానికే ఆదర్శంగా ఏపీ విద్యావ్యవస్థ
- ప్రజల దృష్టిని మళ్లించేలా బురద రాజకీయాలే ధ్యేయంగా జగన్
- ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్ పర్సన్ పీతల సుజాత



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు పండుగ వాతావరణంలో ఎంతో విజయవంతంగా జరిగిందని ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్ పర్సన్ పీతల సుజాత పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు ఈ సదస్సు ఒక బలమైన పునాది వేస్తోందని అభిప్రాయపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుభవజ్ఞుమైన సారథ్యాన్ని, మంత్రి నారా లోకేష్ నాయకత్వ ప్రతిభను విశ్వసించి దేశ విదేశాల నుండి ఎందరో పారిశ్రామికవేత్తలు విశాఖ సదస్సుకు తరలివచ్చారని ఆమె తెలిపారు. లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడానికి ఇన్వెస్టర్లు ముందుకు రావడం కూటమి ప్రభుత్వ పాలనపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని ఆమె అన్నారు. ఈ భారీ పెట్టుబడుల వల్ల ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా,మన బిడ్డలకు,యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించి బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని పీతల సుజాత ఆశాభావం వ్యక్తం చేశారు. సీఐఐ సదస్సు విజయ వంతంగా జరుగుతుండటంతో రాష్ట్రంలోని యువత,ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అయితే, ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ప్రజల దృష్టిని మళ్లించేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. సదస్సు విజయాన్ని అడ్డు కోవడానికి వైసీపీ తమ సోషల్ మీడియా వేదికలను ఉపయోగించుకుంటూ రకరకాల తప్పుడు ప్రచారాలు, కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం కేవలం చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వం లోనే సాధ్యమైందని, ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించాలని చూసి నా రాష్ట్ర అభివృద్ధి ఆగదని ఆమె స్పష్టం చేశారు.

విద్యారంగంపై తప్పుడు ప్రచారం

రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పారిశ్రామికవేత్తల సదస్సు విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేక, ప్రజల దృష్టిని మరల్చేందుకే వైసీపీ విద్యారంగంపై తప్పుడు ప్రచారానికి తెరలేపిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సీఐఐ సదస్సును కనీస చిత్తశుద్ధి లేకుండా తూతూమంత్రంగా నిర్వహించారు. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించాలనే ఆలోచన కానీ, యువతకు ఉపాధి కల్పించాలనే నిబద్ధత కానీ లేకపోవడం వల్ల అసలు ఆ సదస్సు ఎప్పుడు జరిగిందో కూడా ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. కానీ నేడు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించి, మన బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోందని పేర్కొన్నారు. విద్యారంగం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని పీతల సుజాత స్పష్టం చేశారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరినీ చదివిస్తామని, వారికి అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి, కేవలం ఒక్కరికే అది కూడా అరకొరగా కొంతమందికి మాత్రమే రూ.13 వేలు వేసి విద్యార్థులను, తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మోసం చేశారు. ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో కనీస సదుపాయాలు కల్పించలేదు. టీచర్ల పోస్టులను భర్తీ చేయకపోగా, పిల్లలకు నాణ్యమైన భోజనం అందించలేదు. విద్యా సంవత్సరం సగం పూర్తయ్యే వరకు కూడా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు ఇవ్వకుండా విద్యావ్యవస్థను పూర్తిగా రాజకీయాలకు వేదికగా మార్చేశారని ఆమె ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు వచ్చాయని పీతల సుజాత కొనియాడారు. నేడు ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతూ, రాజకీయాలకు అతీతంగా పాఠశాలలను నడుపుతున్నామని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పిల్లలు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా, నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలను కూడా నేర్చుకునేలా విద్యాశాఖ కృషి చేస్తోందన్నారు. లోకేష్ సారథ్యంలో నేడు ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని, ప్రభుత్వ బడుల్లో చదివిన విద్యార్థులు నేడు పత్రికల మొదటి పేజీల్లో నిలిచేలా టాప్ ర్యాంకులు సాధించడమే ఇందుకు నిదర్శనమని పీతల సుజాత తెలిపారు.

విద్యావ్యవస్థలో సమూల సంస్కరణలు

ప్రభుత్వం ఏ మంచి పని చేసినా దాన్ని ఎలాగైనా పక్కదారి పట్టించడమే ధ్యేయం అన్నట్లుగా వైసీపీ ముందుగా ప్లాన్ చేసుకుని వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. గత వైసీపీ పాలనలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు విద్యార్థులు రోడ్డెక్కని రోజు అంటూ లేదు. నాణ్యమైన విద్య లేదని, టీచర్లు పాఠాలు సరిగ్గా చెప్పడం లేదని, టీచర్ పోస్టులు భర్తీ చేయలేదని, భోజనం సరిగ్గా పెట్టడం లేదని నిత్యం ఏదో ఒక సమస్య ఉండేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో రూ.4,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టి వెళ్లిపోయారని గుర్తు చేశారు. నాడు జగన్ మోహన్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగ్గొట్టడం వల్ల విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రజలెవరూ మర్చిపోలేదు. చిత్తశుద్ధి ఉన్న కూటమి ప్రభుత్వం ఆ బకాయిలన్నింటినీ తీరుస్తోంది. ప్రజలకు మంచి జరుగుతుంటే దాన్ని అడ్డుకోవడానికి డైవర్షన్ రాజకీయాలు చేయడం వైసీపీకి తగదని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి విద్యావ్యవస్థలో సమూల సంస్కరణలు తెచ్చి, ఎక్కడా ఎలాంటి సమస్యలు లేకుండా విద్యాశాఖను మంత్రి లోకేష్ ముందుకు నడిపిస్తున్నారు.

నేడు ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ దేశానికే రోల్ మోడల్‌గా నిలవడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం. విద్యార్థులు చదువుకునే వయసులో రాజకీయాల వైపు వెళ్లవద్దని, పార్టీల కండువాలు వేసుకోవద్దని ధైర్యంగా చెబుతూ పిల్లలకు మంచి విలువలు నేర్పిస్తున్నామని తెలిపారు. విద్యాశాఖతో పాటు ఐటీ రంగాన్ని కూడా బలోపేతం చేస్తూ, సీఐఐ సదస్సు వంటి కార్యక్రమాల ద్వారా, విదేశాలకు వెళ్లి మరీ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తూ పెట్టుబడులు రప్పిస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీకి అదనంగా మరో 5 లక్షలు కలిపి మొత్తం 25 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని వెల్లడించారు. వైసీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజల ఉజ్వల భవిష్యత్తును కాపాడటం, మన బిడ్డలకు బంగారు బాట వేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పీతల సుజాత స్పష్టం చేశారు.

రూ.32.49 లక్షల కోట్ల పెట్టుబడులతో... నూతన చరిత్ర

- **యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.. రాష్ట్రానికి పారిశ్రామిక ప్రగతి**
- **ప్రపంచ పెట్టుబడులకు చిరునామాగా ఏపీ.. యువతకు ఉద్యోగ భరోసా**
- **ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక విజయాలను సాధిస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. విశాఖపట్నంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రానికి రూ.9.89 లక్షల కోట్ల విలువైన 303 పెట్టుబడి ఒప్పందాలు కుదరడం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి మొత్తం రూ.32.49 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం సీఎం చంద్రబాబు దార్శనికతకు సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని కొనియాడారు.

గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పరిస్థితులను పూర్తిగా మార్చి పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కలిగించిందని



తెలిపారు. వేగవంతమైన అనుమతులు, పారదర్శకమైన విధానాలు, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ సహకారం, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోందని పేర్కొన్నారు.

పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం వల్ల రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు మార్గం సుగమం కావడమే కాకుండా లక్షలాది మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాలతో పాటు ఆధునిక సాంకేతిక రంగాల్లోనూ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందేందుకు ఈ పెట్టుబడులు దోహదపడతాయని అన్నారు.

సీఎం చంద్రబాబు అనుభవం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ పారిశ్రామిక రంగంలో చూపుతున్న చొరవతో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని జీవీ తెలిపారు. స్వర్ణాంధ్ర 2047లక్ష్య సాధనలో పెట్టుబడులే కీలక మైలురాళ్లు అని పేర్కొంటూ రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామి పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజల ఆర్థిక పురోగతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెడుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ధీమా వ్యక్తం చేశారు.

భాగస్వామ్య సదస్సులో భాగ్యరాశులు!

సాగరతీర నగరం విశాఖపట్నం వేదికగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చరిత్రలో సరికొత్త అధ్యాయం ఆవిష్కృతమైంది. ప్రపంచ పెట్టుబడులకు నవ్యాంధ్రను గమ్యస్థానంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో నిర్వహించిన 31వ సీఐఐ అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు అద్భుత విజయాన్ని సాధించింది. ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, వివిధ దేశాల మంత్రులు, దౌత్యవేత్తలు ఒకే వేదికపైకి రావడం రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుపై అంతర్జాతీయ సమాజానికి ఉన్న ఆసక్తిని చాటిచెప్పింది. 66 దేశాల నుంచి 1,850 మంది ప్రతినిధులు, 14 మంది విదేశీ మంత్రులు, 82 మంది దౌత్యవేత్తలు, 450 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొనడం ఈ సదస్సు అంతర్జాతీయ స్థాయిని ప్రతిబింబించింది. నవ్యాంధ్రను ప్రపంచ పారిశ్రామిక పటంలో కీలక కేంద్రంగా నిలబెట్టే బృహత్తర ఆర్థిక ప్రయత్నం.. గత అయిదేళ్ల పాలనలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని కోల్పోయిన రాష్ట్రానికి తిరిగి అంతర్జాతీయ గుర్తింపును తీసుకొచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు సాగిస్తున్న కృషికి విశాఖ సదస్సు అద్దం పట్టింది. ఈ సదస్సులో సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేయగా, రూ.9.98 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు రావడం, 194 ఒప్పందాలు కుదరడం రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుపై పారిశ్రామికవేత్తలకు ఉన్న నమ్మకాన్ని చాటుతున్నాయి.

ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాల చూపు ఏపీ వైపు!

ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసే స్థాయికి రాష్ట్రం చేరడం వెనుక పాలనాపరమైన మార్పులు కీలకంగా నిలిచాయి. విధానాల్లో స్థిరత్వం, పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ సహకారం, పెట్టుబడులకు భరోసా కల్పించడం వంటి అంశాలు పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచాయి. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో దెబ్బతిన్న పెట్టుబడిదారుల విశ్వాసాన్ని తిరిగి సంపాదించడం అంత సులభమైన విషయం కాదు. కానీ తన అపారమైన పరిపాలనా అనుభవం, దార్శనికత, కార్యదక్షతతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని మళ్లీ పెట్టుబడులకు అనుకూలమైన గమ్యస్థానంగా నిలబెట్టే ప్రయత్నంలో గణనీయమైన పురోగతి సాధించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రహదారులు, పోర్టులు, రవాణా సౌకర్యాలను సమకూర్చడంతో పాటు పారిశ్రామికవేత్తలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండటం పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించారు.

భారీ పెట్టుబడులు రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కొత్త ఊపు!.

విశాఖలో జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు మొదటి రోజే పెట్టుబడుల వెల్లువ కనిపించింది. మొత్తం రూ.5,84,355 కోట్ల విలువైన 73 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదరగా, 15 ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓలు) విడుదయ్యాయి. వీటి ద్వారా 1,07,693 మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది. సాధారణ తయారీ రంగంలో 23 ఎంఓయూలు, ఐదు జీఓల ద్వారా రూ.3,57,386 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఈ ఒక్క రంగంలోనే 44,838 మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉండటం గమనార్హం. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తూర్పుగోదావరి జిల్లాలో రూ.2,73,000 కోట్ల పెట్టుబడితో భారీ ప్రాజెక్టును చేపట్టనుంది. రష్మి మెటలర్జికల్ ఇండస్ట్రీస్ శ్రీకాకుళంలో రూ.18,500 కోట్లు, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ కడప జిల్లాలో రూ.15,000 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నాయి. ఈ భారీ పెట్టుబడులు రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కొత్త ఊపునివ్వనున్నాయి.

హరిత ఇంధనానికి భారీ ప్రోత్సాహం!

ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధనానికి పెరుగుతున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ఈ రంగంలోనూ భారీ పెట్టుబడులను ఆకర్షించింది. ఏడు ఎంఓయూలు, ఐదు జీఓల ద్వారా రూ.1,65,020 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. 16,600 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. గ్రీన్‌కో ఎనర్జీస్ రూ.45,000 కోట్లు, క్లీన్‌మాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ రూ.41,000 కోట్లు, మెఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.36,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్, ఎనర్జీ స్టోరేజ్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పారిశ్రామిక అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చే రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు ఈ పెట్టుబడులు బలం చేకూర్చనున్నాయి.

ఆటోమొబైల్ రంగంలో కియా విస్తరణ

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఇప్పటికే అంతర్జాతీయ గుర్తింపు పొందిన కియా సంస్థ తన కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ముందుకొచ్చింది. పెనుకొండలోని తయారీ కేంద్రంలో అదనంగా ఏటా రెండు లక్షల వాహనాలను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని పెంచేందుకు రూ.18,878 కోట్ల (2 బిలియన్ డాలర్లు) పెట్టుబడితో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విస్తరణ ద్వారా 12 వేల కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. దీంతో కియా మొత్తం వార్షిక ఉత్పత్తి సామర్థ్యం ఆరు లక్షల వాహనాలను మించనుంది. ఆటోమొబైల్, ఆటో కాంపోనెంట్స్, ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో మొత్తం రూ.21,285 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. హీరో మోటోకార్ప్ వంటి సంస్థలు కూడా పెట్టుబడులకు ముందుకు రావడం రాష్ట్రంలో వాహన తయారీ పరిశ్రమలకు మరింత విస్తృత అవకాశాలను కల్పించనుంది.

రసాయనాలు, పెట్రోకెమికల్స్‌కు కొత్త ఊపు!

రసాయనాలు, పెట్రోకెమికల్స్ రంగంలో ఆరు ఎంఓయూల ద్వారా రూ.19,995 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. వీటి ద్వారా 3,127 మందికి ఉపాధి లభించనుంది. గెయిల్ ఇండియా శ్రీకాకుళంలో రూ.13,500 కోట్లతో, ఎస్‌వీఎస్ మ్యాగ్నెటిక్ నెల్లూరులో రూ.3,000 కోట్లతో, ఎస్‌వీఎస్ సిలాక్స్ గ్రీన్‌మేట్ తిరుపతిలో రూ.1,800 కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నాయి. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల రంగంలోనూ రూ.4,300 కోట్ల పెట్టుబడితో 10 వేల ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదన రావడం సాంకేతిక పరిశ్రమల అభివృద్ధికి శుభసూచకం.

ఆహార శుద్ధి నుంచి అంతరిక్ష రంగం వరకు!

రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించే ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఐదు ఎంఓయూలు, రెండు ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా రూ.4,770 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. వీటి ద్వారా 2,847 ఉద్యోగాలు లభించనున్నాయి. ఎస్ఎల్ఎన్ కాఫీ నెల్లూరులో రూ.2,500 కోట్లు, హిందూస్థాన్ కోకా-కోలా బేవరేజెస్ రూ.1,127 కోట్లు, శ్రీ వసుధ ఫుడ్స్ అనంతపురంలో రూ.400 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఏరోస్పేస్, రక్షణ రంగంలోనూ ఎనిమిది ఎంఓయూలు, రెండు జీఓల ద్వారా రూ.3,406 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. వీటి ద్వారా 3,180 మందికి ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. వస్త్ర పరిశ్రమలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్, పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్, సర్క్యులర్ ఎకానమీ, పర్యాటకం, ఆతిథ్యం, ఓడరేవులు, నౌకా నిర్మాణం, పాదరక్షల తయారీ, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లోనూ పెట్టుబడులు రావడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విస్తృతమైన పునాది వేయనుంది.

రెండో రోజూ భారీ పెట్టుబడులు!

రెండో రోజు కూడా భారీ పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి ముఖ్యంగా డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, పోర్టులు, అంతరిక్ష పరిశోధన రంగాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎయిర్‌ట్రంక్ ఇండియా జేకేసీ ఇన్‌ఫ్రా, డేటా సెంటర్ క్యాంపస్‌లు, 1,400 మెగావాట్ల టెలికాం కేంద్రాల ఏర్పాటుకు రూ.1,03,018 కోట్లు, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్, ప్రకాశం జిల్లా కందుకూరులో మైనింగ్ కార్యకలాపాలకు రూ.15,000 కోట్లు, గ్రీన్‌జెన్ రెన్యూవబుల్ ఎనర్జీ, రూ.8,000 కోట్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, రూ.6,600 కోట్లు, కాకినాడ సీపోర్ట్స్ యాంత్రీకృత బెర్త్, రీగ్యాసిఫికేషన్ ప్లాంట్, నౌకా నిర్మాణం, మరమ్మతుల సముదాయానికి రూ.6,452 కోట్లు, డిక్సన్ టెక్నాలజీస్ రూ.700 కోట్లు, అగ్నికుల్ కాస్మోస్, తిరుపతిలో ఆర్బిటల్ డేటా సెంటర్, రాకెట్ తయారీ కేంద్రానికి రూ.510 కోట్లు, ఏరోస్పేస్, రక్షణ రంగంలో రూ.250 కోట్లు. రెండో రోజు ఒప్పందాల్లో ఎయిర్‌ట్రంక్ పెట్టుబడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు అవసరమైన డేటా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు పెరుగుతున్నాయనే సంకేతాన్ని ఈ ప్రతిపాదన ఇచ్చింది.

ప్రాజెక్టు ఉత్పత్తి ప్రారంభించే వరకు నిరంతర పర్యవేక్షణ

గత రెండున్నరేళ్ల పెట్టుబడి ప్రతిపాదనలు కలిపి రూ.32.49 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు సమాచారం. విశాఖ భాగస్వామ్య సదస్సు ద్వారా ప్రపంచానికి ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన సందేశం ఒక్కటే. పెట్టుబడులకు స్వాగతం పలికే రాష్ట్రంగా మాత్రమే కాకుండా, పెట్టుబడులకు భరోసా కల్పించే రాష్ట్రంగా ఎదగాలన్న సంకల్పం. అయితే ఈ భారీ ఒప్పందాలన్నీ కాలపరిమితితో కార్యరూపం దాల్చి, పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించి, యువతకు ఉద్యోగాలు అందించినప్పుడే ఈ విజయానికి సంపూర్ణ సార్థకత చేకూరుతుంది. సాధారణంగా పెట్టుబడుల సదస్సుల్లో ఎంఓయూలు కుదరడం, భారీ గణాంకాలు ప్రకటించడం కనిపిస్తుంటుంది. అయితే ఆ ఒప్పందాలు వాస్తవంగా పరిశ్రమలుగా రూపుదిద్దుకున్నప్పుడే వాటి అసలు ప్రయోజనం ప్రజలకు అందుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన చంద్రబాబు ప్రభుత్వం ప్రతి ఎంఓయూపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ప్రాజెక్టు ఉత్పత్తి ప్రారంభించే వరకు నిరంతర పర్యవేక్షణ చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదం పొందిన తర్వాతే సంబంధిత ప్రాజెక్టులకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయనున్నారు. పెట్టుబడుల అమలులో జాప్యం జరగకుండా చూడటం, పరిశ్రమల స్థాపనకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడం ఈ విధానంలోని ప్రధాన ఉద్దేశ్యం.

ప్రత్యేక పెట్టుబడుల రక్షణ చట్టం

పెట్టుబడిదారులకు వేగంగా అనుమతులు ఇచ్చేందుకు ఆటోమేటిక్ అప్రూవల్స్ విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రత్యేక పెట్టుబడుల రక్షణ చట్టాన్ని తీసుకొస్తున్నామని, రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం అనంతరం కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. ఈ పెట్టుబడులు కేవలం ఒప్పందాల పత్రాలకే పరిమితం కాకుండా, పరిశ్రమలుగా రూపుదిద్దుకొని యువతకు ఉద్యోగాలు, రైతులకు మార్కెట్ అవకాశాలు, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించినప్పుడే సదస్సు అసలైన విజయం సాధించినట్లవుతుంది. విశాఖలో మొదలైన ఈ పారిశ్రామిక సందడి రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు విస్తరించి, సంపద సృష్టితోపాటు సమాన అభివృద్ధికి బాటలు వేయాలని ఆశిద్దాం.

- నీరుకొండ ప్రసాద్

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో...

రూ.2,000 కోట్లతో ఫ్లోట్-గ్లాస్ తయారీ యూనిట్

- ఏర్పాటుకు సెయింట్ గోబెన్ సంస్థ ప్రతిపాదనలు
- సీఐఐ సదస్సులో మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన సంస్థ ప్రతినిధులు
- రాష్ట్రంలో గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగం బలోపేతానికి పూర్తిగా సహకరిస్తామని మంత్రి హామీ



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగం బలోపేతానికి పూర్తిగా సహకరిస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సీఐఐ సదస్సులో ప్రఖ్యాత ఫ్రెంచ్ నిర్మాణ సామగ్రి తయారీ సంస్థ 'సెయింట్-గోబైన్' సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సీఈఓ - ఆసియా-పసిఫిక్, ఇండియా ప్రతినిధి ఎన్.శ్రీధర్ బృందం శుక్రవారం మంత్రి రవీంద్రను కలిసింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో సుమారు రూ.2,000 కోట్ల అంచనా వ్యయంతో ఫ్లోట్-గ్లాస్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, అదే సమయంలో రానున్న ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా సుమారు రూ.11,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. పెట్టుబడులకు రాష్ట్రాన్ని ఎన్నుకోవడం పట్ల మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. అచ్యుతాపురంలో ఏర్పాటు చేయదలచిన ప్రాజెక్టుకు సంబంధించి పెట్టుబడి, భూ కేటాయింపు, ఉత్పత్తి సామర్థ్యం, ఉపాధి కల్పన వివరాలపై స్పష్టత ఇవ్వాలని మంత్రి కోరారు.

రాష్ట్రంలో కేవలం గ్లాస్ తయారీ మాత్రమే కాకుండా.. మరిన్ని రంగాల్లో కూడా పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను మంత్రి వివరించారు. ఆర్కిటెక్చరల్, కోటెడ్, సోలార్-కంట్రోల్.. స్పెషాలిటీ గ్లాస్, ప్లాస్టర్‌బోర్డ్‌లు, జిప్సం ప్లాస్టర్లు.. ఎకౌస్టిక్ సీలింగ్ సిస్టమ్స్, థర్మల్, అకౌస్టిక్.. ఫైర్ ప్రొటెక్షన్ కోసం గ్లాస్ వూల్, స్టోన్ వూల్, మోర్టార్లు, అడెసివ్‌లు, వాటర్‌ప్రూఫింగ్ మెటీరియల్స్, తక్కువ కర్బన ఉద్గారాలు వెలువడే గ్రీన్ బిల్డింగ్ మెటీరియల్స్ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న సానుకూలతలను వివరించారు.

రాష్ట్రంలో ఫ్లోట్-గ్లాస్ తయారీకి అవసరమైన ముడిసరుకులు, ఖనిజ వనరుల వివరాలు, వాటి నాణ్యత వార్షిక వినియోగంపై కూలంకషంగా చర్చించారు. భూకేటాయింపులు, మౌలిక వసతులు, నీరు, విద్యుత్, రోడ్డు కనెక్టివిటీ, చట్టబద్ధమైన అనుమతుల కోసం ఏపీఐఐసీతో సమన్వయం సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రాజెక్ట్ ఏర్పాటులో సహాయం అందించేందుకు ఒక సీనియర్ నోడల్ అధికారిని కూడా నియమిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, స్థానిక ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడం తమ లక్ష్యం అన్నారు. ఆయా పరిశ్రమల్లో స్థానిక యువతకు అవకాశాలు కల్పించాలని, అవసరమైతే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సంస్థ ప్రతినిధులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

ఏకగ్రీవ పంచాయతీలకు నజరానా మొత్తం పెంపు

- 5 వేల లోపు జనాభా ఉంటే రూ.15 లక్షలు
- ఆ పైన 10 వేల లోపు రూ.25 లక్షలు
- 10 వేల జనాభా దాటితే రూ.50 లక్షలు
- షరతులతో ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగిన వేళ, గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని ప్రోత్సహించేలా, ఏకగ్రీవాలను పెంచే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల గొడవలు లేకుండా సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకునే పంచాయతీలకు ఇచ్చే ప్రోత్సాహక నజరానాను భారీగా పెంచుతూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ కక్షలు తగ్గించి, అభివృద్ధి పనులకు పెద్దపీట వేయాలనే లక్ష్యంతో ఆర్థిక శాఖ ఖరారు చేసిన ఈ కొత్త నజరానాలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది.

తాజా జీవో ప్రకారం 5 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీ ఏకగ్రీవమైతే రూ.15 లక్షలు ఇస్తారు. 5,001 నుంచి 10 వేల మధ్య జనాభా ఉన్న పంచాయతీ లకు రూ.25 లక్షలు ఇస్తారు. 10 వేలకు పైగా జనాభా ఉన్న మేజర్ పంచాయతీలు ఏకగ్రీవమైతే ఏకంగా రూ. 50 లక్షల భారీ నగదు బహుమతిని ప్రభుత్వం అందించనుంది.

గ్రామాల్లో మొదలైన ఏకగ్రీవ సందడి

రాష్ట్రంలో మొత్తం 13,168 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది.

శుక్రవారం 4,180 పంచాయతీలకు సంబంధించిన తొలి విడత నోటిఫికేషన్ కూడా వెలువడింది. సరిగ్గా ఇదే సమయంలో ప్రభుత్వం నజరానాలను రెట్టింపు కంటే ఎక్కువగా పెంచుతూ జీవో ఇవ్వడంతో గ్రామాల్లో ఏకగ్రీవాలపై చర్చలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. గ్రామ పెద్దలు రచ్చబండల వద్ద సమావేశమై, ఎన్నికల ఖర్చును తగ్గించుకుని ప్రభుత్వ నజరానాతో ఊరిని అభివృద్ధి చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు.

గ్రామాభివృద్ధికి నేరుగా నిధులు

ప్రభుత్వం ప్రకటించిన నగదు ప్రోత్సాహకాలు నేరుగా ఆయా గ్రామ పంచాయతీల అభివృద్ధి నిధికి జమ కానున్నాయి. వీటితో గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను వేగంగా పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది.

ఎన్నికల పోరుతో గ్రామాలు విడిపోకుండా, ఐకమత్యంతో ముందుకు సాగితే ఆ ఊరికి ప్రభుత్వమే అండగా నిలుస్తుందన్న సీఎం చంద్రబాబు సంకేతం పట్ల గ్రామీణ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ నిర్ణయం తో రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో పంచాయతీలు ఏకగ్రీవమయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

అయితే ఈ ప్రోత్సాహకాలను పొందేందుకు ప్రభుత్వం కొన్ని షరతులు విధించింది.

సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యుల స్థానాలన్నీ అధికారికంగా ఏకగ్రీవమైతేనే ఈ ప్రోత్సాహకానికి అర్హత లభిస్తుంది. ఈ నజరానా నగదును కేవలం గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ పనులకు మాత్రమే ఉపయోగించాలి. ఏకగ్రీవమైన పంచాయతీల పదవీకాలంలోనే.. ఈ పెంచిన నగదును విడతల వారిగా ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఈ తాజా ఉత్తర్వులు కేవలం రాబోయే గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు-2026కు మాత్రమే వర్తిస్తాయి. ఏకగ్రీవాల పేరుతో పోటీ చేసే అభ్యర్థుల హక్కుకు గానీ, ఓటర్ల స్వేచ్ఛకు గానీ ఎలాంటి ఆటంకం కలిగించకూడదని స్పష్టం చేసింది.

కరెంటుపై జగన్ కాకి లెక్కలు!

- వాస్తవ వినియోగం దాచిపెట్టి తప్పుదారి పట్టించే యత్నం
- సోలార్, రెన్యువబుల్ ఎనర్జీ వాడకం విస్మరించి విష ప్రచారం
- ప్రజలు ఛీ కొడుతున్నా మారని గొడ్డలిపార్టీ తీరు
- జగన్ హయాంకన్నా విద్యుత్ వినియోగం ఎక్కువే: నీలాయపాలెం విజయ్ కుమార్



అమరావతి (చైతన్యరథం): వాస్తవాలతో పనిలేదు.. అసత్య ప్రచారమే వైసీపీ అజెండా. రంగం ఏదైనా సరే ప్రభుత్వం మీద బురదజల్లడమే ఏకైక లక్ష్యం. నిజాలు తెలిసి ప్రజలు ఛీకొడతారన్న వెరుపు కూడా లేకుండా గొడ్డలిపార్టీ అధినేత జగన్‌తోపాటు ఆ పార్టీ నాయకులు పదేపదే అబద్ధాలతో తప్పుడు ప్రచారానికి దిగుతున్నారు. తాజాగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగంపై కాకి లెక్కలతో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. డిస్కమ్‌ల పర్ఫార్మెన్స్ మీద ఎక్స్‌లో జగన్ చేసిన ఆరోపణ కూడా ఈ కోవలోకే వస్తుంది. ఏపీఈఆర్‌సీ ఆర్డర్ల ప్రకారం 2023-24లో డిస్కంల విద్యుత్ అమ్మకాలు 71,722 మిలియన్ యూనిట్లు (ఎంయూ), ఎనర్జీ డిస్పాచ్ 79,758 ఎంయూలు ఉండగా, 2025-26లో అవి వరుసగా 70,885 ఎంయూలు, 78,546 ఎంయూలకు తగ్గాయని జగన్ ఆరోపించారు. కొత్త పరిశ్రమల రాక, ఉన్న పరిశ్రమల పూర్తి సామర్థ్య వినియోగం, ప్రజల కొనుగోలు శక్తి పెరిగితే విద్యుత్ డిమాండ్ భారీగా పెరగాలని-కానీ రెండేళ్లలో విద్యుత్ డిమాండ్ పడిపోవడం కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక మందగమనానికి నిదర్శనమనేది జగన్ రెడ్డి సూత్రీకరణ.

అయితే ఆయన ఇక్కడ వాస్తవ వినియోగ లెక్కలను పూర్తిగా విస్మరించారు. జగన్ కేవలం డిస్కం మీటర్ల లెక్కలను మాత్రమే చూపించి మాయ చేసే ప్రయత్నం చేశారు. వాస్తవం ఏమిటంటే రాష్ట్రంలో 5.20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ (1,420 ఎండబ్ల్యూ- మెగావాట్), పరిశ్రమల ఓపెన్ యాక్సెస్ గ్రీన్ పవర్ (3,865 ఎండబ్ల్యూ ఆర్ఈ వినియోగం) కూడా కలిపితే 2025-26లో రాష్ట్ర వాస్తవ విద్యుత్ వినియోగం 1,600 నుండి 2,300 ఎంయూల వరకు పెరిగింది. డిస్కంల ఖర్చు తగ్గినందున విద్యుత్ వినియోగదారులకు రూ.629.35 కోట్లు వెనక్కి ఇవ్వాలని (ట్రూ డౌన్ రిఫండ్) ఏపీఈఆర్‌సీ ఆదేశించింది కూడా.

ఇక ఈ సంవత్సరంలో ఎల్ నినో ఎఫెక్ట్ కూడా తోడయి, వినియోగం ఇదే విధంగా గత 7 నెలల లాగా కొనసాగితే (ఇళ్ల పైన రూఫ్ టాప్ సోలార్ కనిష్టంగా 1194 ఎంయూ, పరిశ్రమల ఓపెన్ యాక్సెస్ వినియోగం కనిష్టంగా 4257 మిలియన్ యూనిట్లు, డిస్కం ద్వారా 84,500 మిలియన్ యూనిట్లు (అంచనా).. వెరసి 2026-27 లో కనిష్ఠ వినియోగం 89,951 మిలియన్ యూనిట్లు, గరిష్ట వినియోగం 91,557 మిలియన్ యూనిట్ల వరకు ఉంటుంది. ఇది జగన్ చివరి సంవత్సరం 2023-24 వినియోగంతో పోలిస్తే 22% ఎక్కువే అవుతుందని ఏపీ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు.

జోన్ - 1

(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

చైతన్యరథం

నిమ్మడలో కుటుంబ సమేతంగా నాగుల చవితి వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడు



నిమ్మడ (చైతన్యరథం): నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తన స్వగ్రామమైన నిమ్మడలో కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు నిర్వహించుకున్నారు. సతీమణి విజయ మాధవితో కలిసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సంప్రదాయ ఆచారాల నడుమ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్‌తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అమాంతం పెరిగిన కోడిగుడ్డు ధరలు



అమరావతి (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో సామాన్యుడికి కోడి గుడ్డు పెద్ద షాక్ ఇస్తుంది. కోడి గుడ్డు పేద, సామాన్యులకు అందుబాటులో ఉండే పోషకాహారం. ఈ కోడిగుడ్డు తినమని డాక్టర్లు సైతం సజెస్ట్ చేస్తుంటారు. కానీ ప్రస్తుతం కోడి గుడ్డు ధరకు రెక్కలు వచ్చాయి. మధ్య తరగతి జీవులకు అందనంతంగా రేటు పెరిగిపోయింది. మూడు నెలలుగా నిలకడగా ఉన్న గుడ్ల ధరలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. హోల్‌సేల్ మార్కెట్‌లో డజను కోడిగుడ్ల ధర గతంలో రూ.80లు ఉండగా.. నాలుగు ఐదు రోజుల క్రితం రూ.90లకి చేరింది. ప్రస్తుతం ఆ ధర ఏకంగా 96 రూపాయలకు చేరుకుంది. అతి తక్కువ వ్యవధిలోనే డజను గుడ్లు రూ.16 మేర ధర పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. మొన్నటి వరకు మార్కెట్‌లలో, రైతు బజార్‌లలో రూ.6ల నుంచి రూ.7ల మధ్య పలికిన ఒక్కో కోడిగుడ్డ ధర.. ప్రస్తుతం రూ.7.50 నుంచి రూ.8ల వరకు అమ్ముతున్నారు. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులవుతుంది.

సామాన్యులపై పెరిగిన అధిక భారం

నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (NECC) తాజా గణాంకాల ప్రకారం నవంబర్ 13వ తేదీ నాటికి టోకు మార్కెట్లో కోడిగుడ్ల ధరలు భారీగా పెరిగాయి. వంద కోడిగుడ్ల ధర హైదరాబాద్‌లో రూ.640 ఉండగా.. విశాఖపట్నంలో రూ.625గా ఉంది. ఇప్పటికే నిత్యావసరాలు, కూరగాయల ధరల మంటతో ఇబ్బంది పడుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలకు, చౌకగా లభించే ముఖ్యమైన పౌష్టికాహారమైన గుడ్డు ధర కూడా ఈ స్థాయిలో పెరగడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ రేటు పెరగడానికి స్పష్టమైన కారణాలు ఉన్నాయి. కొద్ది రోజులుగా మార్కెట్లో గుడ్లకు ఉన్న డిమాండ్ మేరకు తగినంత సరఫరా లేకపోవడం వల్లే ధరలో ఇంత మార్పు వచ్చినట్టు తెలుస్తుంది.

ఏపీలో తొలివిడత పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో తొలివిడత పంచాయతీ ఎన్నికలకు ఎస్ఈసీ నోటిఫికేషన్ విడుదలైంది. ఈనెల 15 నుంచి 17న (మంగళవారం) సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈనెల 21 వరకు నామినేషన్ల ఉపసంహరణకు తుదిగడువు ఉంటుంది. ఈనెల 26న పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించనున్నారు.. పోలింగ్ రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఒకవేళ ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే ఈనెల 27న నిర్వహించనున్నారు. పంచాయతీ ఎన్నికలు మొత్తం మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.. మొదటి విడతకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేశారు.

ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో చేరికలు



తుణుకు (చైతన్యరథం): మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బలగం సీతారాం కుమారులు బలగం బాబీ, బలగం రాజ్‌కుమార్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వ్యాఖ్యానించారు. రాష్ట్రాభివృద్ధిని కొరుకునే ప్రతి ఒక్కరూ పార్టీలోకి వస్తున్నారని వారందరిని పార్టీలోకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరడం శుభపరిణామమని, రాజకీయ అనుభవం కలిగిన బలగం సీతారాం కుటుంబం పార్టీలో చేరడం ద్వారా తణుకు పట్టణంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నాను. వారి అనుభవం, సేవలు పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షిస్తూ, పార్టీలో చేరిన కుటుంబ సభ్యులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.

కొత్త భోగీలతో తిరుపతి - విశాఖపట్నం డబుల్ డెకర్ రైలు



విశాఖపట్నం (చైతన్యరథం): ఏపీలో అత్యంత కీలకమైన రెండు స్టేషన్లు తిరుపతి, విశాఖపట్నం మధ్య నడిచే డబుల్ డెకర్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రయాణికులకు ఓ గుడ్ న్యూస్. గత కొంతకాలంగా ఈ రైలులో ప్రయాణిస్తున్నవారు నరకం చవి చూస్తున్నారు. దీనికి కారణం తుప్పుపట్టి పోయిన, విరిగిపోయిన కోచ్ లు, వాటి స్థానంలో అమర్చిన కొన్ని సాధారణ బోగీలు.. ఇలా రైలు లుక్కే మారిపోయింది. దీంతో పాటు ఈ రైల్లో ప్రయాణికులకు ఆరంభంలో దొరికిన అనుభూతి కూడా దొరకడం లేదు. దీంతో ఈ రైలు ఎక్కే వారి సంఖ్య తగ్గిపోతోంది. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ దీనిపై ఫోకస్ పెట్టింది. తిరుపతి-విశాఖపట్నం వంటి కీలకమైన మార్గంలో రాకపోకలు సాగిస్తున్న ఈ డబుల్ డెకర్ ఎక్స్ ప్రెస్ రైలుకు కొత్త బోగీలు అమర్చాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఈ రైలు కొన్ని డబుల్ డెకర్ బోగీలు, మరికొన్ని సాధారణ కోచ్ లతో ప్రయాణాలు సాగిస్తోంది. దీంతో ఇప్పుడు అవన్నీ మార్చేసి యూనిఫామ్‌గా ఆన్నీ డబుల్ డెకర్ బోగీలు అమర్చాలని నిర్ణయం తీసుకుంది. దీంతో పంజాబ్‌లోని కపుర్తలా రైల్వో కోచ్ ఫ్యాక్టరీ నుంచి కొత్త బోగీల్ని రప్పిస్తోంది. తిరుపతి-విశాఖపట్నం డబుల్ డెకర్ రైలుకు మొత్తం 9 డబుల్ డెకర్ బోగీలు ఉండాలి. ఆరంభంలో ఇవన్నీ కొత్తగా ఉంటూ ప్రయాణికులకు ఓ సరికొత్త అనుభూతి పంచేవి. ఇప్పుడు కాలక్రమేణా అవి పాడైపోయినా మార్పులు చేయకపోవడంతో ప్రయాణికులు ఈ రైలు ఎక్కేందుకు ఆసక్తి చూపడం లేదు. దీంతో త్వరలోనే కొత్త బోగీలు అమర్చి ఈ రైలును నడపాలని దక్షిణ కోస్తా రైల్వే అధికారులు భావిస్తున్నారు.

అయ్యప్ప భక్తులు రైల్వే బిగ్ అప్డేట్... 54 ప్రత్యేక రైళ్లు... బుకింగ్స్ ప్రారంభం !



అమరావతి (చైతన్యరథం): అయ్యప్ప భక్తులు రైల్వే బిగ్ అప్డేట్. తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో వెళ్లే శబరిమల భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈ రోజు నుంచి రిజర్వేషన్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ నెల నుంచి మకర సంక్రాంతి వరకు ఈ ప్రత్యేక రైళ్లు కొనసాగనున్నాయి. ఈ మేరకు రైళ్ల వివరాలతో పాటుగా స్టేషన్లు, షెడ్యూల్ ను అధికారులు వెల్లడించారు. దీని ద్వారా ఈ రెండు నెలల కాలంలో శబరిమలకు వెళ్లే భక్తులకు వెసులుబాటు కలగనుంది. తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమల మండల-మకరవిళక్కు సీజన్‌లో ప్రయాణించే భక్తుల సంఖ్య భారీగా ఉంటుంది. సాధారణ రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ భారీగా ఉండటంతో, దక్షిణ మధ్య రైల్వే 54 ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్, చర్లపల్లి టెర్మినల్స్‌తో పాటు నల్గొండ-గుంటూరు మరియు కాజీపేట-విజయవాడ రెండు ప్రధాన మార్గాలను కలుపుతూ 54 ప్రత్యేక రైళ్లను నడపేలా నిర్ణయించారు. శబరిమలకు గేట్‌వేగా పిలిచే చెంగన్నూర్, కొట్టాయం స్టేషన్లలో అన్ని ప్రత్యేక రైళ్లకు హాల్టింగ్ ఇవ్వడం వల్ల భక్తులకు సమయం, రవాణా వ్యయం ఆదా అవుతాయి. చర్లపల్లి - కొల్లం - చర్లపల్లి (07199/07200) మధ్య 6 ప్రత్యేక సర్వీసులను ప్రకటించారు. డిసెంబర్ 30, జనవరి 6, 13 తేదీల్లో చర్లపల్లి నుంచి బయల్దేరి; జనవరి 1, 8, 15 తేదీల్లో కొల్లం నుంచి తిరిగి వస్తాయి. ఈ రైలు భువనగిరి, జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు స్టేషన్లలో ఆగుతుంది.

07193: డిసెంబర్ 5, 12, 19, 26 తేదీల్లో (శనివారం) రాత్రి 11:10 గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరి సోమవారం ఉదయం 7:15 గంటలకు కొల్లం చేరుకుంటుంది. కాగా, 07194: డిసెంబర్ 7, 14, 21, 28 తేదీల్లో (సోమవారం) ఉదయం 10:55 గంటలకు కొల్లంలో బయల్దేరి మరుసటి రోజు సాయంత్రం 6:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. కాగా..చర్లపల్లి - కొల్లం - చర్లపల్లి (07180/07181) - 12 సర్వీసులు ఏర్పాటు చేసారు. 07180: నవంబర్ 20, 27, డిసెంబర్ 4, 11, 18, 25 తేదీల్లో (శుక్రవారం) రాత్రి 11:45 గంటలకు చర్లపల్లిలో బయల్దేరి ఆదివారం ఉదయం 7:55 గంటలకు కొల్లం చేరుకుంటుంది. ఈ 54 ప్రత్యేక రైళ్లకు సంబంధించి అడ్వాన్స్ రిజర్వేషన్ బుకింగ్స్ నవంబర్ 13 ఉదయం 8 గంటల నుంచి అందుబాటులోకి వచ్చాయి.

ఏపీ వైపు దూసుకొస్తున్న ఆక్వాన్ తుఫాను... పొంచి ఉన్న ముప్పు



ఏపీకి మరో తుఫాను ముప్పు ముంచుకొస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి 15న వాయుగుండగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది ఉత్తర-వాయవ్య దిశగా పయనిస్తూ, నవంబర్ 16వ తేదీ సాయంత్రానికి మధ్య బంగాళాఖాతంలో తుఫాన్‌గా తీవ్రతరం కావచ్చునని వాతావరణ కేంద్రం అంచనా వేస్తోంది. ఇప్పటికే ఈ తుఫానుకు ఆక్వాన్‌గా పేరు ఖరారు చేసారు. దీంతో.. అధికారులు కీలక సూచనలు చేసారు. ఏపీకి ఆక్వాన్ తుఫాను ముప్పు పొంచి ఉంది. ఆర్నాబ్ తుఫాను తరహాలో విరుచుకు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరో 48 గంటల్లో వాయుగుండంగా మారనుంది. ఈ నెల 16వ తేదీ సాయంత్రానికి బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ ప్రభావం తో 150 కిమీ వేగంతో గాలులు వీస్తాయని.. 19 లేదా 20న తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ తుఫాను కోస్తాంధ్ర వైపు దూసుకొస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీంతో, రానున్న మూడు రోజుల్లో కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచిస్తున్నారు. వాతావరణ శాఖ తాజా హెచ్చరికలు మరోవైపు, తెలంగాణలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ, సాయంత్రం వేళల్లో చలి తీవ్రత పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు. రానున్న మూడు రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దట్టమైన పొగమంచుకు అవకాశం ఉన్నందున వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

ఏపీ వైపు దూసుకొస్తున్న ఆక్వాన్ తుఫాను... పొంచి ఉన్న ముప్పు

అంబాజీపేట (చైతన్యరథం): ఆలయ సేవ కోసం ఉదయాన్నే ఇంటి నుంచి బయలుదేరిన ఓ వృద్ధుడిని మద్యం మత్తులో ఉన్న వ్యక్తి కత్తితో నరికి దారుణంగా హత్య చేశాడు. ఈ విషాద ఘటన అంబాజీపేట మండలం పుల్లేటికుర్రులో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానిక మార్కెట్ పాలానికి చెందిన మామిడిశెట్టి సత్యనారాయణ (71) రోజువారీ ఆచారం ప్రకారం శుక్రవారం ఉదయం గ్రామంలోని ఆలయంలో సేవ చేసేందుకు నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే సమయంలో కొబ్బరి దింపులు తీసే పనిచేసే పిట్ల ప్రసాద్ అనే వ్యక్తి మద్యం మత్తులో అటుగా వచ్చాడు. ఒక్కసారిగా సత్యనారాయణపై విచక్షణారహితంగా దాడికి దిగిన ప్రసాద్, తన వద్ద ఉన్న కొబ్బరికాయలు వలిచే కత్తితో ఆయన మెడపై (పీకపై) బలంగా నరికాడు. ఈ ఆకస్మిక దాడితో తీవ్ర రక్తస్రావమైన సత్యనారాయణ అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచారు. స్థానికులు వెంటనే స్పందించి నిందితుడు ప్రసాద్‌ను పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పి. గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, ఎస్సై సుభాని సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

ఎన్నిక ఏదైనా విజయం కూటమిదే : ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



దెందులూరు (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి పాలనకు ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని, ఎన్నికలు ఏవైనా విజయం కూటమిదేనని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించడంతో పాటు, విచ్చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇటీవల వెలువడిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో దెందులూరు నియోజకవర్గంలోని మొత్తం నాలుగు జడ్పీటీసీ స్థానాలను కూటమి కైవసం చేసుకోవడమే కాకుండా, 66 ఎంపీటీసీ స్థానాల్లో సైతం విజయదుందుభి మోగించి కూటమి సత్తా చాటిందని గుర్తుచేశారు. ఇదే ఉత్సాహంతో రాబోయే గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు ఎన్నికల్లోనూ కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేసి, తిరుగులేని మెజారిటీతో కూటమి మద్దతుగల అభ్యర్థులు విజయం సాధించి కూటమి సత్తా చాటడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నాం : ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించడంతో పాటూ నిధులు రాబట్టడంలోనూ విజయం సాధిస్తూ వస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇదంతా ప్రజల అదృష్టమని ఆయన వ్యాఖ్యానించారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నగర, పురపోరుతో పాటూ పరిషత్ పోరులోనూ కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇదేక్రమంలో పార్టీలకు అతీతంగా జరిగే పల్లెపోరులోనూ కూటమి మద్దతుదారులే విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనేక స్థానాలను ఏకగ్రీవాలు చేసి గ్రామాల్లో సుహృద్భావ వాతావరణాన్ని కల్పించేందుకు కృషిచేయాలని స్థానిక నాయకత్వాన్ని ఇప్పటికే ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ఏలూరుకు మంజూరైన 21కోట్ల అర్భన్ డెవలప్‌మెంట్ అథారిటీ గ్రాంట్స్ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నిధుల మంజూరు కోసం తాను శ్రమించిన విధానాన్ని వివరించిన ఎమ్మెల్యే చంటి,,, అడిగిన వెంటనే నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబుతో పాటూ రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి నారాయణకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కోడ్ అడ్డంకి లేకుంటే ఈ 21కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లు ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ మంత్రి మరడాని రంగారావు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, నాయకులు జుంజు మోజెస్, మల్లెపు రాము, త్రిపర్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పాదిలిలో కూటమి జయకేతనం సాగించాలి : ఎమ్మెల్యే కందుల



పొదిలి (చైతన్యరథం): మున్సిపాలిటీ లో కూటమి జయకేతనం ఎగురవేయాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. పొదిలి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పొదిలి పట్టణంలోని పొదిలి పట్టణ కూటమి ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం జిల్లా పరిశీలకులు మరియు ఎమ్మెల్సీ బీటి నాయుడు విచ్చేసి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గంలోని నాలుగు జడ్పీటీసీలకు నాలుగు జడ్పిటిసిలు 49 ఎంపీటీసీలుగాను 41 ఎంపీటీసీలు గెలుపొంది చరిత్ర సృష్టించామని అన్నారు. ఇదే వరవడిని వచ్చే పొదిలి మున్సిపల్ ఎన్నికల్లో చూపించాలని కూటమి 28 వార్డుల్లో విజయం సాధించాలని దానికి కాను ప్రతివార్డ్ నాయకులు, కార్యకర్తలు, శక్తి వంచన లేకుండా పనిచేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ధీటుగా ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత

●పేద, మధ్య తరగతి వర్గాల ఆరోగ్య సంరక్షణకు సీఎం విశేష కృషి చేస్తున్నారు

●ఉచిత కంటి వైద్యశిబిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ధీటుగా ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు పేద, మధ్య తరగతి వర్గాల ఆరోగ్య సంరక్షణకు విశేష కృషి చేస్తున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన చిలకలూరిపేటలోని 2వ వార్డులో ఎల్.వీ. ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో, స్థానిక కౌన్సిలర్ తుమ్మల బెనర్జీ ఆధ్వర్యంలో, వార్డులోని కూటమి నాయకులు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రోగులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. స్వయంగా దగ్గరుండి 200 మంది రోగులకు ఉచిత కంటి పరీక్షలు చేయించిన అనంతరం, ప్రత్తిపాటి శిబిరానికి హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడారు.

చంద్రబాబు వైద్యపథకాలతో... ప్రజల బలమైన ఆరోగ్య సంరక్షణకు పునాదులు

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన వైద్యపథకాలు, ప్రజల బలమైన ఆరోగ్య సంరక్షణకు పునాదులు వేస్తున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే మెరుగైన, అత్యంత ఖరీదైన వైద్యసేవలు సామాన్యప్రజలకు అందిస్తూ, హెల్తీ ఏపీ సాకారం దిశగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ, సీఎం.ఆర్.ఎఫ్ సాయంతో ఏపీ ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. ఆర్థిక సమస్యల వల్ల తమ ఆరోగ్య సమస్యల్ని ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన నుంచి పుట్టిన సంజీవని ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే, రాష్ట్రం ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మారుతుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రజలు ఆరోగ్య సమస్యల్ని నిర్లక్ష్యం చేయకుండా, ఎప్పటికప్పుడు రోగనిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, మంచి పౌష్టికాహారం, సరైన వ్యాయామం, సరిపడా నిద్రతో ప్రతి ఒక్కరి ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మై టీడీపీ యాప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ



గుంటూరు (చైతన్యరథం): "రెండేళ్ల నమ్మకం–ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి చేరవేసి మై–టీడీపీ యాప్ ద్వారా నమోదు చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణకు గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి అభినందించారు. మై టీడీపీ యాప్ ద్వారా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ చేసిన సేవలకు గుర్తిస్తూ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పంపిన జ్ఞాపిక మరియు ప్రశంశాపత్రాన్ని గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి రావిపాటి సాయి కృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా పార్టీ పిలుపు మేరకు రాష్ట్రంలో కేవలం 47 రోజుల్లో 1,10,24,319 ఇళ్లను సందర్శించేలా చేసిన యువనేత నారా లోకేష్ ఆలోచనలో నుండి ఉద్భవించిన మై టిడిపి యాప్ ద్వారా వచ్చే రియల్ టైం సమాచారం సద్వినియోగం చేసుకొని కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమం మరోపక్క ప్రభుత్వ సేవలకు సంబందించిన కచ్చితమైన సమాచారాన్ని సాంకేతికతను అందిపుచ్చుకొని వివిధ సామాజికమాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ తెలుగుయువత ఒక వారధిగా క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు.

రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... గడచిన రెండు నెలల కాలంలో యువనేత నారాలోకేష్ నుండి జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు అందుకోవటం ఇది రెండవ సారి అని MyTDP యాప్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రెండేళ్ల నమ్మకం – ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంతో కరపత్రాలను KSS ద్వారా తనకు కేటాయించిన ఇంటింటికి చేరవేయటమే గాక సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పరిచయం చేస్తూ పార్టీ క్యాడర్‌ని పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయటమే గాక తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకుగా పనిచేస్తున్న రావిపాటి సాయి కృష్ణ పాత్ర కీలకం అంటూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ అభినందనలు తెలియజేస్తూ మరోసారి ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను పంపటం పార్టీ కోసం మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడానికి ప్రోత్సాహం అవుతుందని సాయి కృష్ణ ఆనందం వ్యక్తం చేశారు.

సర్పంచ్ ఎన్నికలకు టీడీపీ శ్రేణులు సమాయత్తం

●ఆరు మండలాల్లో పటిష్ట కార్యాచరణకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దిశానిర్దేశం



గిద్దలూరు (చైతన్యరథం): రాబోయే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గిద్దలూరు నియోజకవర్గంలో రాజకీయ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామ పంచాయతీలో స్థానిక పరిస్థితులు, ప్రజల అభిప్రాయాలు, అభ్యర్థుల ప్రజాదరణను పరిగణనలోకి తీసుకొని సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఎన్నికల కార్యాచరణను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఆరు మండలాల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించి, నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు.

నంద్యాల మండల టీడీపీ నేతలతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ కీలక సమీక్ష

నంద్యాల (చైతన్యరథం): రానున్న సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో నంద్యాల మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, నంద్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ నాయకులతో మాట్లాడుతూ మండలంలోని గ్రామాల వారీగా పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఎన్నికల సన్నద్ధత మరియు అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలందరూ పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల ప్రక్రియలో విజయవంతంగా ముందుకు సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

కౌన్సిలర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి

●వినుకొండ 35, 36వ వార్డు కౌన్సిలర్లకు ఘనంగా ఆత్మీయ అభినందన సభ



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణం కాల్వ కట్ట వద్ద శుక్రవారం నిర్వహించిన 35, 36వ వార్డు కౌన్సిలర్ల ఆత్మీయ అభినందన సభ లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు అన్న ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేదికపై 35, 36వ వార్డుల కౌన్సిలర్లలను జీవీ శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జీవీ అంజనేయులు మాట్లాడుతూ... ప్రజా తీర్పుతో గెలుపొందిన ప్రతి కౌన్సిలర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన సేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు. మౌలిక సదుపాయాల సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, కౌన్సిలర్లు కూడా అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు సభా కార్యక్రమం అనంతరం అల్పాహారం పంపిణీ చేశారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ షమీంఖాన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

కంచికచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని సాంబశివరావుకు పరామర్శ

గొల్లపూడి (చైతన్యరథం): మాజీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని నరసింహారావుని కంచికచర్లలోని వారి స్వగృహంలో మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న నరసింహారావుని స్థానిక నాయకులతో కలిసి కలుసుకుని కంచికచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని సాంబశివరావుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరామర్శించారు. శుక్రవారం నాడు కంచికచర్లలోని వారి స్వగృహంలో స్థానిక నేతలతో కలిసి సాంబశివరావుని పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న ఉమా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీడీపీ నేత బుద్దా వెంకన్న



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ బ్రాహ్మణ వీధిలోని ప్రసిద్ధ బుద్ధ గుడి వద్ద కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్దా వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యాలయాన్ని ప్రారంభించి, ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించడంలో దేవాలయాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా ప్రజల మధ్య ఐక్యత, భక్తిభావం, సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించే పవిత్ర ప్రదేశాలని అన్నారు. కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యాలయం ద్వారా కమిటీ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని, భక్తులకు మరియు స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు, భక్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పిల్ల సుదర్శన్, కార్పొరేటర్లు గడ్డం రవికుమార్, ఈగల సాంబశివరావు, పత్తి నాగేశ్వరరావు, పెద్ది రమేష్, షేక్ ఆషా, కుంచం దుర్గారావు, డివిజన్ పార్టీ అధ్యక్షులు అమర మురళి, సోలాంకి రాజ్ మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి పెమ్మసాని చొరవతో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌కు మహర్దశ

●రూ.4 కోట్లతో రెండో అంతస్తు నిర్మాణానికి ప్రభుత్వ పరిపాలనా అనుమతులు

●వైసీపీ హయాంలో అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదని ఎంపీ పెమ్మసాని మండిపాటు



గుంటూరు (చైతన్యరథం): గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక చొరవతో గుంటూరులోని డా. బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధునిక సదుపాయాలతో త్వరలోనే అందుబాటులోకి రానుంది. పెమ్మసాని రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనలకు స్పందిస్తూ.. అదనపు వసతుల కల్పనకుగానూ ప్రభుత్వం రూ.4 కోట్ల నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులను శుక్రవారం విడుదల చేసింది. ఈ బి.ఆర్. అంబేద్కర్ భవన్-కమ్-స్టడీ సర్కిల్ అభివృద్ధి ద్వారా ఉన్నత విద్యను అభ్యసించి, పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలనుకునే పేద విద్యార్థుల కలలకు మరో అడుగు ముందుకు పడినట్టయింది. గుంటూరు నగరంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్-కమ్-స్టడీ సర్కిల్‌కు రెండో అంతస్తు (జీ +2) నిర్మాణం చేపట్టి, విశాలమైన లైబ్రరీ హాల్‌తో పాటు ఆధునిక సదుపాయాలను కల్పించనున్నారు. ఈ మేరకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సోషల్ వెల్ఫేర్ శాఖ బడ్జెట్‌లో అందుబాటులో ఉన్న నిధుల నుంచి రూ.4 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. వాస్తవానికి 2019 ఎన్నికలకు ముందే టీడీపీ ప్రభుత్వం ఈ స్టడీ సర్కిల్ అభివృద్ధి నిమిత్తం రూ 6.4 కోట్ల నిధులను మంజూరు చేసింది. కాగా ఎన్నికల అనంతరం ఈ ప్రాజెక్టును వైసిపి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టింది. వైసిపి హయాంలో పట్టించుకోని కారణంగా ఈ స్టడీ సర్కిల్ అభివృద్ధి మూధనపడి, పేద విద్యార్థులకు నిరుపయోగంగా మారింది. తిరిగి పెమ్మసాని చొరవతో ఈ స్టడీ సర్కిల్‌కు రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెమ్మసాని స్పందిస్తూ.. ఈ సదుపాయాల కల్పనతో ముఖ్యంగా పేద విద్యార్థులకు మెరుగైన అధ్యయన వాతావరణం అందుబాటులోకి రానుందన్నారు. ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వసతులు, అవకాశాలు లేక వెనుకబడుతున్న విద్యార్థులకు ఈ స్టడీ సర్కిల్ ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, పోటీ పరీక్షల సాధన దిశగా విద్యార్థులకు ఇది ఒక మంచి వేదికగా మారనుందని ఆయన పేర్కొన్నారు.

అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే నసీర్ నేరుగా అర్జీలు స్వీకరించారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. అనంతరం సంబంధిత అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి నేతలు ప్రజల సమస్యలకు జవాబుదారీగా ఉంటారని చెప్పారు. స్థానిక నెహ్రూ నగర్ లోని ఎండోమెంట్ భూమిలో నివాసం ఉంటున్న వారికి నోటీసులు జారీ చేశారని తెలిపారు. నోటీసులు అందుకున్న వారు తమ వద్దకు వచ్చి న్యాయం చేయాలని అర్జీలు అందించారన్నారు. నగర కమిషనర్‌తో సంప్రదించి బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జీవో నంబర్ 30 ద్వారా ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి రెగ్యులరైజేషన్ చేస్తామని తెలిపారు. దీంతోపాటు పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన స్థాయిలో ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. వైజాగ్‌లో సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించబోతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చారని తెలిపారు. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ బిజినెస్ డూయింగ్ విధానం అమలు చేస్తున్నారని చెప్పారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశాల మేరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో కార్పొరేటర్లు ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి వినతులు, అర్జీలు స్వీకరించారు. కార్పొరేటర్లు గుర్రం ప్రసాద్, బెజ్జం అనిల్, గంటా మౌళిక, తెలుగు మహిళా అధ్యక్షురాలు ముత్తినేని శివలీలలు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను నమోదు చేసుకుని ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇలాంటి గ్రీవెన్స్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని వారు తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు అందజేసిన గుంటూరు మేయర్ కోవెలమూడి

గుంటూరు (చైతన్యరథం): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు పట్టణ ఫ్యాన్సీ, స్టేషనరీ, జనరల్ మెడికల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జెడ్పీ కాంపౌండ్‌లోని శ్రీ సత్యసాయి విద్యావిహార్ పాఠశాలలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల కార్యక్రమానికి గుంటూరు నగర మేయర్ కోవెలమూడి లక్ష్మీ అపర్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 125 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు రూ.2,500, రూ.2,000, రూ.1,500 నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, రచనా నైపుణ్యాలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాల నిర్వహణను అభినందించారు.

మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్



మోపిదేవి (చైతన్యరథం): నాగులచవితి సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సమేతంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం మోపిదేవిలోని శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలోని నాగపుట్టలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్- విజయలక్ష్మి దంపతులు, ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.

మంత్రాలయం టీడీపీలోకి భారీ చేరికలు



మంత్రాలయం (చైతన్యరథం): రానున్న సర్పంచ్ ఎన్నికల్లో పరమాన్ దొడ్డి గ్రామంలో టీడీపీ అభ్యర్థి విజయానికి కృషి చేసి, సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని రాఘవేంద్రరెడ్డి వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు పార్టీ పట్ల ఆకర్షితులౌతున్నారని అన్నారు. కాబట్టే నిత్యం పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి, వారి సోదరులు ఎన్.రఘునాథ్‌రెడ్డి సమక్షంలో మంత్రాలయం మండలం పరమాన్ దొడ్డి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పులికొండ, భాష, నాగరాజు, భూషణ్, ఆదిలక్ష్మి, లక్ష్మి, రాజు, శంకర్, రంగమ్మ, రమ్య, ఎల్లప్ప, ఈరన్న, వంశీ, ఆనంద్, రంగా, జ్యోతి, కేశవ, నరసమ్మ, శేఖర్,రంగనాయక్, శంకర్ నాయక్, హరిబాబు తదితరులు ఉన్నారు.

పసుపు సైనికులతో దద్దరిల్లిన కళ్యాణదుర్గం

●పసుపుమయమైన దుర్గం రోడ్లు... భారీ జనసందోహం మధ్య విజయోత్సవ ర్యాలీ



కళ్యాణదుర్గం (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఓట్లు వేసి ప్రజలు గెలుపును అందించారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు ఆమిలినేని సురేంద్రబాబు, కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెస్ రాజు అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులతో కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక వాల్మీకి సర్కిల్ నుంచి టీ సర్కిల్ వరకు పెద్దఎత్తున ర్యాలీ చేశారు. అనంతరం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. 2028 నాటికి కాల్వ పనులు పూర్తి చేసి నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకొస్తామన్నారు. 2029 ఎన్నికల్లో మరోసారి సురేంద్రబాబు భారీ మెజారిటీతో గెలుస్తారని చెప్పారు. పుర ఎన్నికల్లో మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు, స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీలు, ఎంపీటీసీలు గెలిచారు. వైసీపీ పాలనలో ఎన్నికలు జరిగితే మహిళలు, వృద్ధులను భయభ్రాంతులకు గురిచేసి నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. మా నాయకుడు వాళ్లలా ఆలోచించి ఉంటే ఒక్కరు కూడా నామినేషన్ వేసేవారు కాదని ఎంపీ అంబికా పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలి



కమలానగర్(అనంతపురం): బాలికలకు మహిళా చట్టాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా జడ్జి రాజశేఖర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, ఐద్వా మహిళా, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, ఈవోజింగ్, మహిళలపై దాడులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ చేశారు. ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు ఈ ర్యాలీ సాగింది. ర్యాలీలో విద్యార్థులతో పాటు న్యాయవాదులు మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు. ఈనెల 10 నుంచి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా విద్యార్థినులపై దాడులు జరగడం బాధాకరమని, వాటిని అరికట్టేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలన్నారు. బాలికలపై దాడులు, అత్యాచారాలు చేస్తే న్యాయపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైజాగ్ ప్రాపర్టీ ఎక్స్‌పోలో వీఎంఆర్‌డీఏకు చెందిన ప్రత్యేక స్టాల్

విశాఖపట్నం (చైతన్యరథం): గాదిరాజు ప్యాలెస్ ఆవరణలో జరుగుతున్న నరెడ్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైజాగ్ ప్రాపర్టీ ఎక్స్‌పోలో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కేతన్‌గార్గ్ పర్యవేక్షణలో వీఎంఆర్‌డీఏకు చెందిన ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం వైజాగ్ ఎక్స్‌పోను విశాఖ ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, రాష్ట్ర పట్టణ పురపాలక శాఖమంత్రి పి.నారాయణ, వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గౌతు శిరీష, పట్టణ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ తదితరులతో కలిసి వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ వైజాగ్ ప్రాపర్టీ షోను సందర్శించారు. ప్రధానంగా వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టబోయే పలు ప్రాజెక్టులను మంత్రులకు, ఎమ్మెల్యేలకు వివరించారు. వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ... విశాఖలో ఉన్న అన్ని రియల్ ఎస్టేట్ సంస్థలవారు ఒకే తాటి పైకి వచ్చి ఇక్కడ ఈ ప్రాపర్టీ షో ను ఏర్పాటు చేయడమనేది ఎంతో ముదావహమని, ఇంత చక్కగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

అనంతపురాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ సిటీగా తీర్చిదిద్దుతాం

●నూతన కార్పొరేటర్లు, ఎంపీటీసీల సన్మాన సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

●కూటమి తరపున గెలిచిన 41 మంది కార్పొరేటర్లు, 9 మంది ఎంపీటీసీలకు ఘన సత్కారం

●గత ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగరానికి చేసిందేమీ లేదని విమర్శ



అనంతపురం (చైతన్యరథం): అనంతపురం నగరాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ సిటీగా అభివృద్ధి చేసి చూపిస్తామని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం నగరపాలక సంస్థ మరియు నియోజకవర్గ రూరల్ పరిధిలో కూటమి తరపున నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమాదేవి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, జనసేన నగర అధ్యక్షుడు బాబురావుతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. నగరపాలక సంస్థలో కూటమి తరపున విజయం సాధించిన 41 మంది కార్పొరేటర్లను, రూరల్ పరిధిలో గెలిచిన 9 మంది ఎంపీటీసీలను నాయకులంతా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన 41 మంది కార్పొరేటర్లు, 9 మంది ఎంపీటీసీలు నగర మరియు గ్రామాల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతపురం నగరాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ సిటీగా అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే, మేయర్ అభ్యర్థి ఓటమికి గల పరిస్థితులను సమీక్షించుకుంటామని, ఎక్కడ లోపాలు జరిగాయో పరిశీలించి సరిదిద్దుకుంటామని తెలిపారు.

పటిష్టమైన నాయకత్వంతో రాష్ట్రానికి పెట్టుబడులు

గత వైసీపీ పాలనపై, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తీరుపై ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం నగరంలో కనీసం ఒక్క కొత్త రోడ్డు గానీ, డ్రైనేజీ గానీ వేయలేదన్నారు. ఆయన కేవలం టవర్ క్లాక్ మీదుగా ఉన్న రోడ్డు మాత్రమే వేశారని.. అది కూడా 2018లో టీడీపీ హయాంలో మంజూరైన రోడ్డు అని అన్నారు. 40ఏళ్ల ఇండస్ట్రీ అని గొప్పలు చెప్పుకునే ఆయన, నగరానికి చేసిందేమీ లేదని.. కేవలం ఆయన తండ్రి విగ్రహం పెట్టుకోవడం తప్ప ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని వివరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో సమర్థవంతమైన పనితీరు వల్ల రాష్ట్రానికి రూ.20లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, తద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతోందన్నారు. ఒక్క అనంతపురం నగరంలోనే రూ.1,400 కోట్లతో భారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో మరింత వేగంగా అభివృద్ధి పనులు చేస్తామని వివరించారు.

రాయలసీమలో హార్టీకల్చర్ హబ్‌ను ప్రోత్సాహిస్తాం

రాయలసీమ ప్రగతి గురించి ప్రస్తావిస్తూ.. మదనపల్లిలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ప్రారంభించామని, పుట్టపర్తిలో లక్ష కోట్ల పెట్టుబడులతో డిఫెన్స్ ఇండస్ట్రీస్‌ను తీసుకువచ్చామని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో రైతులకు ఒక్క డ్రిప్ కూడా ఇవ్వలేదని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలోనే రూ. 300 కోట్ల సబ్సిడీతో అనంతపురం జిల్లా రైతులకు డ్రిప్ సౌకర్యం కల్పించామన్నారు. అలాగే హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 1,800 క్యూసెక్కుల నుంచి 3,500 క్యూసెక్కుల వరకు పెంచి సాగునీరు అందించామన్నారు.

ఎమ్మెల్సీ రమాదేవి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, జనసేన నగర అధ్యక్షుడు బాబురావు గారు మాట్లాడుతూ.. నూతనంగా గెలిచిన కార్పొరేటర్లు, ఎంపీటీసీలందరికీ అభినందనలు తెలిపారు. ప్రజలు కూటమిపై ఎంతో నమ్మకంతో ఈ విజయాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.

ఏపీలో స్టార్టప్ స్టార్ట్ చేస్తున్న మంచు మనోజ్ - భూమా మౌనిక



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ ఎన్నో కీలక పరిణామాలకు వేదిక అవుతోంది. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడానికి ఏర్పాటు చేసిన ఈ సదస్సులో పలు దిగ్గజ కంపెనీలు ప్రభుత్వంతో పరస్పర అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటోన్నాయి. వీటిల్లో ఓ స్టార్టప్ ప్రాజెక్ట్ అందరి దృష్టినీ ఆకర్షించింది. ప్రముఖ నటుడు మంచు మనోజ్, ఆయన భార్య భూమా మౌనిక దీనికి కేంద్రబిందువు అయ్యారు. ప్రభుత్వంతో ఓ ఎంఓయూను కుదుర్చుకున్నారు. భూమా మౌనిక స్థాపించిన నమస్తే వరల్డ్ స్టార్టప్‌కు చెందిన ఒప్పందం ఇది. కర్నూలు జిల్లాలో సుమారు రూ. 36 కోట్ల అంచనా వ్యయంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నారామె. భారతీయ ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా బొమ్మల తయారీ, హస్తకళల ఉత్పత్తుల ప్రాసెస్ యూనిట్‌ను జిల్లాలో నిర్మించనున్నారు. స్థానిక కళాకారుల ద్వారా హస్తకళలను ఉత్పత్తి చేయడం, దీనికి అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించడమే ఈ స్టార్టప్ ప్రధాన ఉద్దేశం. ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ రంగానికి, స్వదేశీ కళాకారులకు ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది. ప్లాస్టిక్ బొమ్మల ఆధిపత్యానికి అడ్డుకట్ట వేస్తూ, స్వదేశీ హస్తకళలకు మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని భూమా మౌనిక భావిస్తోన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక మహిళలు, యువతకు పెద్ద సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుంది. రాయలసీమ ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం లభిస్తుంది.

యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహం

ఎంఓయూ కుదుర్చుకున్న అనంతరం పలువురు పలువురు మంత్రులు, పారిశ్రామిక రంగానికి చెందిన ప్రముఖులు మంచు మనోజ్, భూమా మౌనికను అభినందించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో స్వదేశీ ఉత్పత్తుల తయారీ, యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంలో భాగంగా ఈ ప్రాజెక్ట్‌కు అవసరమైన మౌలిక వసతులు, అనుమతులను వేగవంతం చేస్తామని మంత్రి టీజీ భరత్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య



చీరాల (చైతన్యరథం): చీరాల మండలం సాల్మన్ సెంటర్ గ్రామ సర్పంచి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున గుంటూరు వెంకటసుబ్బారావు కోడలు గుంటూరు మేఘనను ఖరారు చేస్తూ చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య నిర్ణయం తీసుకున్నారు. ఆమె అభ్యర్థిత్వానికి ఎమ్మెల్యే ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మార్పు మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి అవసరాలను తెలుసుకుని సంబంధిత అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ సాల్మన్ సెంటర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.



సకుటుంబ సపరివార సమేతంగా...

ఖతార్‌లో సమైక్యత చాటిన వన భోజనాలు

కాకతీయ ఆడపడుచుల ఆధ్వర్యంలో అద్భుత నిర్వహణ, అపూర్వ ఆతిథ్యం

దోహాలోని ఆస్పైర్ పార్క్‌లో ఆటపాటలు, ఆనందోత్సాహాల నడుమ మరపురాని వేడుక

25 రకాల వంటకాలతో ఘనమైన విందు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

దోహా (ఖతార్): ఖతార్‌లో నివసిస్తున్న కాకతీయ కుటుంబాల ఐక్యతకు, ఆత్మీయ అనుబంధాలకు ప్రతీకగా నిలిచే '2026 కాకతీయ వన భోజనాలు' దోహాలోని ఆస్పైర్ పార్కులో వైభవంగా జరిగాయి. ఉదయం 8 గంటలకే ప్రారంభమైన ఈ వేడుకలకు ఖతార్‌లోని కాకతీయ కుటుంబ సభ్యులు సకుటుంబ సపరివార సమేతంగా తరలివచ్చాయి. ప్రతి ఏటా నిర్వహించే సంప్రదాయ పద్ధతికి భిన్నంగా ఈసారి వనభోజనాల కార్యక్రమాన్ని పూర్తిగా కాకతీయ ఆడపడుచులే ముందుండి నిర్వహించడం విశేషం. "రోజూ ఇంట్లో నలుగురికి వండిపెట్టే చేత్తోనే, ఈరోజు పది మందిని పోగేసి సరైన ప్రణాళిక అంటే ఎలా ఉంటుందో చూపించారు." చక్కటి సమన్వయానికి అద్భుతమైన అంకితభావాన్ని జతచేసి, ప్రతి ఒక్కరికీ ఆప్యాయంగా ఆతిథ్యమిచ్చారు. ఉదయాన్నే నాలుగు రకాల అల్పాహారంతో మొదలై మధ్యాహ్నం ఏకంగా 25 రకాల వంటకాలతో ఘనమైన బఫే విందును ఏర్పాటు చేశారు. సాయంత్రం మూడు రకాల ప్రత్యేక స్నాక్స్‌తో తమ ఆతిథ్యంతో అందరినీ కట్టిపడేశారు. ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా చక్కటి సమయపాలనతో చేసిన ఏర్పాట్లు వారి అంకితభావానికి నిదర్శనంగా నిలిచాయి. ఆడపడుచులు చూపిన నాయకత్వం, ధైర్యం, ఆత్మవిశ్వాసం, సమష్టి కృషిని చూస్తుంటే వీరనారి రాణి రుద్రమదేవి స్ఫూర్తి ప్రతి ఒక్కరిలోనూ కనిపించిందని కుటుంబ సభ్యులు కొనియాడారు.

ఆటలు... పాటలు... చిన్నారుల అల్లరి

వనభోజనాలంటే కేవలం కలిసి భోజనం చేయడం మాత్రమే కాదని... వందలాది మనసులను ఒకే కుటుంబంగా కలిపే ఆత్మీయ వేడుక అని వినోదభరిత కార్యక్రమాల ద్వారా నిరూపించారు. అన్ని వయసుల వారికి నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు, సరదా ఆటలలో చిన్నపెద్దా తేడా లేకుండా పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా అమ్మలను, అక్కలను ఆటపట్టిస్తూ చిన్నారులు చేసిన చిలిపి చేష్టలు అందరినీ కడుపుబ్బ నవ్వించాయి. ఆస్పైర్ పార్కు రోజంతా నవ్వులు, కేరింతలతో మార్మోగింది.

కొత్తగా ఖతార్‌లోని కాకతీయ కుటుంబంలో చేరిన సభ్యులను అందరికీ పరిచయం చేస్తూ ఆత్మీయంగా స్వాగతించారు. ఆడపడుచులు ముందుగా రూపొందించిన నియమాలు, సూచనలను కుటుంబ సభ్యులంతా బాధ్యతగా పాటిస్తూ కార్యక్రమం విజయవంతం కావడానికి ఎంతగానో సహకరించారు. చాలాకాలం తర్వాత కలుసుకున్న స్నేహితుల చిరునవ్వులు, కొత్త పరిచయాలు, మహిళల సమష్టి కృషితో సాగిన ఈ వనభోజనాలు కాకతీయ బంధానికి మరో మైలురాయిగా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన కాకతీయ ఆడపడుచులకు, సహకరించిన పురుష సభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, చిన్నారులకు నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ ఆధ్వర్యంలో

గ్రాండ్‌గా దివాళీ మేళా

ఫ్రిస్కో: ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (IANT) ఫ్రిస్కో దివాళీ మేళా–2026 గ్రాండ్‌గా జరిగింది. DFW గుజరాతీ సమాజ్, ఇంక్ సంస్థలు హోస్ట్‌గా వున్నాయి. ఫ్రిస్కోలోని కాలిడోస్కోప్ పార్క్‌లో జరిగిన ఈ అద్భుతమైన వేడుకకు భారతీయులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ అద్భుతమైన కార్యక్రమం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యత, దీపావళి స్ఫూర్తిని జరుపుకోవడానికి వేలాది మంది సమాజ సభ్యులను ఒకచోట చేర్చింది. దీని ద్వారా యావత్ ప్రపంచానికి భారతీయ పర్వదినాల గొప్పదనం మరోసారి చాటినట్లయ్యింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఇందుకు తగ్గట్టుగానే నిర్వాహకులు అన్ని రకాల సౌకర్యాలు, వసతులు కల్పించి కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు. DFWGS నాయకత్వానికి, నిర్వాహక కమిటీకి, అంకితభావంతో పనిచేసిన వాలంటీర్లకు, స్పాన్సర్‌లకు, కొరియోగ్రాఫర్‌లకు, ప్రదర్శకులకు, తెర వెనుక అవిశ్రాంతంగా పనిచేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇది కేవలం దీపావళి పండగ మాత్రమే కాదని, సమాజం ఎంత ఐక్యంగా వుంది, సంఘటిత శక్తి ప్రదర్శనలా కూడా జరుపుకున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.





డల్లాస్‌లోని రాధాకృష్ణ ఆలయంలో దీపావళి వేడుకలు

డల్లాస్: డల్లాస్ (అలెన్)లోని రాధాకృష్ణ దేవాలయంలో దీపావళి వేడుకగా జరిగింది. డల్లాస్–ఫోర్ట్ వర్త్ మెట్రోప్లెక్స్ నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు, సందర్శకులు తరలివచ్చారు. సంగీతం, సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సాహభరితంగా జరిగాయి. అందరూ కలిసి బాణసంచా కాల్చారు. అలెన్ మేయర్ క్రిస్ ఎ.షుల్‌మీస్టర్ ఇతర నగర అధికారులతో కలిసి ఆలయాన్ని సందర్శించి వేడుకలో పాల్గొన్నారు. దీపావళి అందమైన సంప్రదాయాలను, సాంస్కృతిక అవగాహన, సమాజ ఐక్యతను ప్రోత్సహించడంలో రాధాకృష్ణ ఆలయం చేసిన కృషిని గుర్తిస్తూ... అలెన్ నగరం అధికారికంగా నవంబరు 5–7, 2026 తేదీలను Diwali-Festival of Lights Weekగా ప్రకటించారు. బాణసంచాతో



పాటు భజన్ క్లబ్బింగ్ కచేరీ విశేషంగా ఆకర్షించింది. శ్రీరాముడు, సీత, హనుమంతునికి అంకితం చేసిన భజన పాటలను భక్తులు ఉత్సాహంగా పాడి నృత్యం చేశారు. 'రామలీల' నాటక ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీరాముని పవిత్రమైన కథ తమలో ఉత్సాహం నింపిందని ప్రేక్షకులు సంతృప్తి వ్యక్తం చేశారు. 'గోవర్ధన అన్నకూట్ పూజ, గుజరాతీ నూతన సంవత్సరం" కూడా దీపావళి ఉత్సవాలకు భక్తి, ఆధ్యాత్మికతల ప్రత్యేక స్పర్శను జోడించింది. బ్రజ వాసులను రక్షించడానికి శ్రీకృష్ణుడు తన చిటికెన వేలిపై గోవర్ధన పర్వతాన్ని ఎత్తుతున్న దృశ్యాన్ని అందంగా చిత్రిస్తూ... ఆలయంలో ఒక అద్భుతమైన గోవర్ధన జానకిని (అలంకార ప్రదర్శన) ఏర్పాటు చేశారు.

ఎన్విడియా సీఈవో రేసులో...

ముగ్గురు భారత సంతతి టెక్ దిగ్గజాలు

జెన్సన్ హువాంగ్ రాజీనామాతో పూర్తిస్థాయి సారథి కోసం బోర్డు కసరత్తు

11 మందితో కూడిన పరిశీలన జాబితాలో సంజయ్ మెహ్రోత్రా, నికేశ్ అరోడా, థామస్ కురియన్

ముందంజలో మైక్రాన్ టెక్నాలజీ సీఈవో సంజయ్ మెహ్రోత్రా



శాంతాక్లారా (అమెరికా): కృత్రిమ మేధ (ఏఐ) చిప్‌ల తయారీ అగ్రగామి సంస్థ 'ఎన్విడియా' పూర్తిస్థాయి సీఈవో పదవి రేసులో ముగ్గురు భారత సంతతి టెక్ దిగ్గజాలు నిలిచారు. సంస్థ సీఈవో పదవికి జెన్సన్ హువాంగ్ రాజీనామా చేయడంతో ప్రస్తుతం సీఎఫ్‌వో కొలెట్ క్రెస్ తాత్కాలిక సీఈవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో జెన్సన్ స్థానంలో శాశ్వత సారథిని నియమించేందుకు ఎన్విడియా బోర్డు ముమ్మర కసరత్తు చేస్తోంది. సంస్థకు చెందిన వారితో పాటు బయటి రంగాల ప్రముఖులతో కలిపి మొత్తం 11 మంది పేర్లను బోర్డు పరిశీలిస్తుండగా... అందులో భారత సంతతికి చెందిన సంజయ్ మెహ్రోత్రా, నికేశ్ అరోడా, థామస్ కురియన్ ఉన్నట్టు అమెరికా మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

సంజయ్ మెహ్రోత్రా: ఎన్విడియా సీఈవో రేసులో అమెరికా చిప్ తయారీ సంస్థ 'మైక్రాన్ టెక్నాలజీ' సీఈవో సంజయ్ మెహ్రోత్రా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. 2017 నుంచి మైక్రాన్‌కు సారథ్యం వహిస్తున్న ఆయన, ఏఐ చిప్ మార్కెట్లో సంస్థ విస్తరణకు విశేష కృషి చేశారు. 1988లో 'శాన్‌డిస్క్' సహ వ్యవస్థాపకుల్లో ఒకరిగా ఉండి ఆ సంస్థ సీఈవోగానూ పని చేశారు. సెమీ కండక్టర్ రంగంలో ఉన్న అపార అనుభవం, ఎన్విడియాతో మైక్రాన్‌కు ఉన్న వ్యాపార సంబంధాలు ఆయనకు కలిసొచ్చే అంశాలు.

నికేశ్ అరోడా: సైబర్ సెక్యూరిటీ దిగ్గజం 'పాలో ఆల్టో నెట్‌వర్క్స్' సీఈవో నికేశ్ అరోడా పేరు కూడా జాబితాలో ఉంది. 2018 నుంచి ఈ సంస్థలో పనిచేస్తున్న ఆయన గతంలో సాఫ్ట్ బ్యాంక్, గూగుల్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

థామస్ కురియన్: గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ సైతం ఎన్విడియా చీఫ్ రేసులో ఉన్నారు. అయితే నికేశ్ అరోడా, థామస్ కురియన్‌లకు ఆయా రంగాల్లో విశేష నైపుణ్యం ఉన్నప్పటికీ చిప్ డిజైనింగ్‌లో నేరుగా అనుభవం లేకపోవడం గమనార్హం.

పరిశీలనలో ఉన్న ఇతర ప్రముఖులు:

భారత సంతతి వ్యక్తులతో పాటు ఎన్విడియా తాత్కాలిక సీఈవో కొలెట్ క్రెస్, ఎన్విడియా వైస్ ప్రెసిడెంట్ ఇయాన్ బక్, గతంలో ఇదే సంస్థలో పనిచేసిన బ్రిటన్‌కు చెందిన రెనే హాస్, లిసా సూ, జానీ స్రౌజీల పేర్లు కూడా బోర్డు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది.



బెంగళూరులో పింక్ లైన్ మెట్రో

సీఎంతో కలిసి ప్రారంభించిన ప్రధాని మోదీ

బెంగళూరులో పింక్ లైన్ మెట్రోను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన మెట్రో ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. తావరెకెరె మెట్రో స్టేషన్‌లో మోదీ, డీకే శివకుమార్ పచ్చజెండా ఊపడంతో ఈ పింక్ లైన్ ప్రారంభమైంది. ఆ తర్వాత తావరెకెరె నుంచి ఐఐఎంబీ వరకు ఇద్దరు నాయకులూ మెట్రోలోనే ప్రయాణించారు. బెంగళూరు మెట్రో చరిత్రలో పింక్ లైన్ మరో కీలక మైలురాయిగా మారనుంది. దీని ప్రారంభంతో ఆ మెట్రో నెట్‌వర్క్ 103.6 కిలోమీటర్లకు చేరింది. తొలి విడతలో భాగంగా 7.5 కిలోమీటర్ల ఎలివేటెడ్ పింక్ లైన్ ప్రారంభమైంది. ఏడు మెట్రో స్టేషన్లు అందుబాటులోకి వచ్చాయి. మొత్తం 21.25 కిలోమీటర్ల మేర పింక్ లైన్ నిర్మాణం జరుగుతోంది. ఈ లైన్‌లో మొత్తం 18 స్టేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఈ ఎలివేటెడ్ మార్గం నిర్మాణానికి సుమారు రూ.3,470 కోట్ల వ్యయం కానుంది. కాగా రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ చెప్పారు.

అసోంలో ఘోర రోడ్డు ప్రమాదం

23 మంది దుర్మరణం



గువాహటి: అసోంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రఖ్యాత కజీరంగా నేషనల్ పార్క్ సమీపంలోని రంగాజన్ వద్ద (జాతీయ రహదారి-715పై) ఓ ప్రయాణికుల మినీ బస్సు, కంటైనర్ ట్రక్కు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది కళాశాల విద్యార్థులు ఉండటం తీవ్ర విషాదాన్ని నింపింది. బోకాఖాత్ నుంచి నాగావ్ వైపు వెళ్తున్న మినీ బస్సు.. కజీరంగా నేషనల్ పార్క్ పరిధిలోని రంగాజన్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కంటైనర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. వన్యప్రాణుల రక్షణ దృష్ట్యా ఈ ప్రాంతంలో వేగ నియంత్రణ నిబంధనలు ఉన్నప్పటికీ, మినీ బస్సు నిబంధనలను ఉల్లంఘించి అతివేగంతో ప్రయాణించినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. ప్రమాద తీవ్రతకు మినీ బస్సు పూర్తిగా నుజ్జునుజ్జయింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న వారు లోపలే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న అస్సాం పోలీసులు, సహాయక బృందాలు, స్థానికులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద స్థలంలోనే 15 మంది మృతి చెందగా ఆసుపత్రికి తరలిస్తుండగా మరికొందరు ప్రాణాలు విడిచారు.

సీఎం దిగ్భ్రాంతి.. కొనసాగుతున్న సహాయక చర్యలు

క్షతగాత్రులను తొలుత కోహోరా మోడల్ ఆసుపత్రికి, పరిస్థితి విషమంగా ఉన్నవారిని మెరుగైన వైద్యం కోసం జోర్హాట్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గోలాఘాట్ ఎస్పీ స్వప్ననీల్ దేకా వెల్లడించారు. రాష్ట్ర మంత్రి అతుల్ బోరా ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కేంద్రీయ విద్యాలయ డిజిటల్ డ్యాష్ బోర్డ్

ప్రారంభించిన కేంద్ర విద్యా శాఖ మంత్రి



న్యూఢిల్లీ: కేంద్రీయ విద్యాలయ సంఘటన్ మూడు ప్రధాన డిజిటల్ ఫ్లాగ్‌షిప్‌లను కంద్ర విద్యా శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రారంభించారు. వీటిలో ఏఐ ఇంటిగ్రేటెడ్ విద్యా సమీక్ష కేంద్ర, విత్ ది సమీక్ష ఏఐ బాట్, కేవీఎస్-సంవాద్ పేరెంట్ కనెక్ట్ యాప్, కేవీఎస్-అలూమ్ని కనెక్ట్ పోర్టల్ ఉన్నాయి. టెక్నాలజీ ఆధారిత, పారదర్శక, సమర్థవంతమైన పరిపాలన దిశగా కేంద్రీయ విద్యాలయాలు తమ పాఠశాలల నెట్‌వర్క్‌లోని విద్యార్థుల హాజరు, విద్యా పనితీరు, మౌలిక సదుపాయాలను పర్యవేక్షించడానికి ఇవి ఉపయోగపడతాయి.

విద్యార్థుల అభ్యసన ఫలితాలను పర్యవేక్షించి లోపాలను గుర్తించడంతో పాటు సకాలంలో స్పందించడానికి, తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసేందుకు, పూర్వ విద్యార్థుల అనుభవాలను వివరించి, మార్గదర్శకత్వం ఇచ్చేందుకు ఈ డిజిటల్ పోర్టల్‌లు ఉపయోగపడతాయని మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను మరింత అనుసంధానంగా, ప్రతిస్పందించేది, ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేందుకు ప్రధాన ముందడుగుగా నిలుస్తాయి అని మంత్రి అన్నారు.

అన్ని తరగతులు, అన్ని ప్రాంతాలను కలుపుకుని ప్రతి కేంద్రీయ విద్యాలయంలో ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని మంత్రి పిలుపునిచ్చారు. నిరంతర అభ్యసన విధానాన్ని అవలంబించాలని, ఫలితాలను అంచనా వేయాలని, మెరుగుపరచాల్సిన అంశాలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. టీచర్ల సామర్థ్యాన్ని, సమగ్ర శిక్షణ ఉపాధ్యాయ శిక్షణసమాచారాన్ని పోర్టల్‌లో పొందుపరచాలని ఆదేశించారు. టీచర్ల శిక్షణ పనితీరు, గత శిక్షణ రికార్డులు, ఇంకా శిక్షణ అవసరాల వివరాలను ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో పొందుపరచాలని తెలిపారు. ఏఐ ఇంటిగ్రేటెడ్ విద్యా సమీక్ష కేంద్ర ద్వారా విద్యార్థులు, టీచర్లు, ఇతర సిబ్బంది హాజరు, అకడమిక్ పనితీరు, పాఠశాల మౌలిక సదుపాయాలు, అడ్మిషన్ల గురించి సమాచారం తెలుసుకుంటుంది. ఈ సమాచారాన్ని విశ్లేషించి లోపాలను గుర్తించి, తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తుంది. దీంతో సకాలంలో నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కలుగుతుంది.

కేవీఎస్ సంవాద్ పేరెంట్ కనెక్ట్ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, సిలబస్ పురోగతి, అకడమిక్ ఫలితాలు, అభ్యసన వనరులు, డిజిటల్ ఐడీ కార్డుల వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తారు. దీనిద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలు చేరువ అవుతాయి. వారు విద్యార్థులు, టీచర్ల దినచర్యలు తెలుసుకోవచ్చు. విద్యార్థుల బోనఫైడ్, సీఈఏ సర్టిఫికెట్, సెలవులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. కేవీఎస్ అలూమ్ని పోర్టల్ పూర్వ విద్యార్థులతో మాట్లాడేందుకు వీలుకలుగుతుంది. దీనివల్ల వారి విజయాలు, అనుభవాలను పంచుకోవడంతోపాటు మెంటార్‌షిప్, కెరీర్ గైడెన్స్ అందిస్తారు.

ఆగ్నేయాసియా దేశాలకు 'బ్రహ్మోస్'

'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచానికి తెలిసిన మన క్షిపణి సత్తా



హైదరాబాద్/న్యూఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్' సమయంలో శత్రు స్థావరాలను నేలమట్టం చేసి తన తిరుగులేని సత్తా చాటిన భారత సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి 'బ్రహ్మోస్'... ఇప్పుడు తన సేవలను ఆగ్నేయాసియా దేశాలకు మరింతగా విస్తరిస్తోంది. ఇప్పటికే ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను సరఫరా చేయగా తాజాగా వియత్నాంతో కొనుగోలు ఒప్పందం కుదిరింది. మరికొన్ని ఆగ్నేయాసియా దేశాలుకూడా భారత్ నుంచి ఈ శక్తిమంతమైన క్షిపణులను కొనుగోలు చేసేందుకు తీవ్ర ఆసక్తి చూపుతున్నాయని బ్రహ్మోస్ ఏరోస్పేస్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జైతీర్థ ఆర్.జోషి వెల్లడించారు.

హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ జోషి మాట్లాడుతూ ఆసక్తి గల దేశాలతో జరుగుతున్న చర్చలు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. 'ఆయా దేశాలతో ఒప్పందాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే తదుపరి కార్యాచరణ ప్రారంభిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

'ఆపరేషన్ సిందూర్'తో పెరిగిన డిమాండ్:

బ్రహ్మోస్ క్షిపణులను భారత్ దాదాపు 15-20 ఏళ్ల క్రితమే అభివృద్ధి చేసిందని, ఊహించని పరిస్థితుల్లో వాటిని 'ఆపరేషన్ సిందూర్'లో ప్రయోగించడంతో వాటి కచ్చితత్వం, శక్తి ప్రపంచానికి తెలిసిందని జోషి పేర్కొన్నారు. క్షిపణి విడిభాగాలకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా వాటి పనితీరును, విశ్వసనీయతను నిర్ధారించడంలో 'నాన్-డిస్ట్రక్టివ్ టెస్టింగ్' కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అభినందించారు.

హైదరాబాద్‌లో 'ఎన్‌డీఈ-2026' సదస్సు

ఈ నెల 15 నుంచి 17 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా 'నాన్-డిస్ట్రక్టివ్ ఎవాల్యుయేషన్ అండ్ ఎనేబులింగ్ టెక్నాలజీస్' 36వ వార్షిక సదస్సు జరగనుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించనున్న ఈ సదస్సుకు దేశ, విదేశాల నుంచి 2వేల మందికి పైగా నిపుణులు, పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు హాజరు కానున్నారు. ఈ వేదిక ద్వారా రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో రూ.3వేల కోట్లకు పైగా విలువైన వాణిజ్య ఒప్పందాలు, సాంకేతిక మార్పిడి జరిగే అవకాశం ఉందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

నా మొబైల్ ట్యాప్ చేస్తున్నారు

రాహుల్ గాంధీ సంచలన ఆరోపణ

ప్రధాని నరేంద్ర మోదీ తన ఫోన్‌ను ట్యాప్ చేయిస్తున్నారంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణ చేశారు. శుక్రవారం ఇన్ స్టాగ్రామ్ వేదికగా నిర్వహించిన 'ఆస్క్ మీ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు తన మొబైల్‌ను పైకి ఎత్తి చూపిస్తూ.. ట్యాపింగ్ జరిగినట్లు తన దగ్గర పక్కా ఆధారాలు ఉన్నాయన్నారు. ఈ విషయం ప్రధానికి కూడా బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఇదే వేదికగా ప్రధాని మోదీ బహిరంగ చర్చ జరపాలని రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ముఖాముఖి చర్చ జరిగితే ఎవరు దేశద్రోహి, విదేశీ శక్తుల నియంత్రణలో ఎవరూ ఉన్నారో అర్థమవుతుందని రాహుల్ పేర్కొన్నారు. కాగా గతంలో కూడా పెగాసస్ స్పైవేర్ ద్వారా తనతో పాటు పలువురు ప్రతిపక్ష నేతల ఫోన్లను కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలు ట్యాపింగ్ చేస్తున్నాయని ఆయన ఆరోపించిన విషయం తెలిసిందే. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఈ వాదనలను తీవ్రంగా ఖండించింది. ఇదే అంశాన్ని



శుక్రవారం రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. ఏదేమైనప్పటికీ... రాహుల్ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

మైక్రోసాఫ్ట్ సర్వర్లలో అంతరాయం

అమెరికా జైలులో ఖైదీల విడుదలకు బ్రేక్

ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్పొరేట్ సంస్థలను, ఉద్యోగులను మాత్రమే కాదు.. అమెరికాలోని ఓ జైలు ఖైదీలను కూడా మైక్రోసాఫ్ట్ సర్వర్లలో అంతరాయం ఇబ్బంది పెడుతోంది. బెయిల్ డబ్బులు చెల్లించినప్పటికీ కొందరు ఖైదీలు బయటకు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం కారణంగా ఆన్‌లైన్ బెయిల్ చెల్లింపుల ధ్రువీకరణ ఈ జైలులో నిలిచిపోయింది. దీంతో ఖైదీలను విడుదల చేయాలంటే బెయిల్ మొత్తాన్ని నేరుగా జైలుకు వచ్చి చెల్లించాలని అధికారులు సూచించారు.

అమెరికాలోని కొలరాడో రాష్ట్రం అరాపాహో కౌంటీ డిటెన్షన్ ఫెసిలిటీలో ఈ విచిత్ర పరిస్థితి ఏర్పడింది. మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్ సేవల్లో అంతరాయం కారణంగా ఖైదీల బెయిల్ చెల్లింపులకు సంబంధించిన ఈ-మెయిళ్లు జైలు అధికారులకు అందడం లేదు. సాధారణంగా ఖైదీల తరపున కుటుంబ సభ్యులు లేదా ఇతరులు ఆన్‌లైన్‌లో బెయిల్ మొత్తం చెల్లిస్తారు. ఆ చెల్లింపు పూర్తయినట్లు సంబంధిత ఈ-మెయిల్ సమాచారం జైలుకు చేరిన తర్వాత విడుదల ప్రక్రియ కొనసాగుతుంది. అయితే ఔట్‌లుక్ సేవలు పనిచేయకపోవడంతో ఈ ప్రక్రియకు ఆటంకం ఏర్పడింది.

ఈ సమస్యపై అరాపాహో కౌంటీ షెరీఫ్ కార్యాలయం సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో అధికారిక ప్రకటన విడుదల చేసింది. మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం కారణంగా ఆన్‌లైన్ బెయిల్ చెల్లింపులకు సంబంధించిన ఈ-మెయిల్ నోటిఫికేషన్లు అందట్లేదని వెల్లడించింది. ఔట్‌లుక్ సేవలను పునరుద్ధరించే వరకు ఖైదీలను విడుదల చేయడం కుదరదని, ఒకవేళ వెంటనే విడుదల చేయించాలనుకుంటే బెయిల్ మొత్తాన్ని నేరుగా జైలుకు వచ్చి చెల్లించాలని సూచించింది.



భూమిలో పాతిపెట్టిన 11 నెలల చిన్నారి

24 గంటల తర్వాత ప్రాణాలతో...



కరోలినా: కన్న తండ్రే భూమిలో పాతిపెట్టిన 11 నెలల చిన్నారి సరిగ్గా 24 గంటల తర్వాత ప్రాణాలతో బయటపడిన అద్భుత ఘటన అమెరికాలోని సౌత్ కరోలినా రాష్ట్రంలో చోటుచేసుకుంది. లెక్సింగ్టన్ కౌంటీ పోలీసు అధికారి జే కూన్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. గత సోమవారం తల్లి పని నిమిత్తం బయటకు వెళ్లగా ఇంట్లో తండ్రితో పాటు ఉన్న చిన్నారి ఒక్కసారిగా అదృశ్యమయ్యాడు. తల్లి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అదే రోజు రాత్రి దొంగతనం ఆరోపణల కింద బాలుడి తండ్రి మైకేల్ కామర్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తండ్రి ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు వారి ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతకడం ప్రారంభించారు. ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో కొత్తగా తవ్వినట్లుగా ఉన్న ఒక గుంత పోలీసుల కంటపడింది. వెంటనే అక్కడ మట్టిని తొలగించి చూడగా హృదయవిదారక దృశ్యం బయటపడింది. చిన్నారిని ఒక తువాలులో చుట్టి, కుక్కల బోనులో ఉంచి భూమిలో పాతిపెట్టినట్లు పోలీసులు గుర్తించారు. అదృష్టవశాత్తు బాబు ఏడుపు వినిపించడంతో పాటు గుంత మరీ లోతుగా లేకుండా పైపైనే పాతిపెట్టడం వల్ల చిన్నారి ఆచూకీ సులువుగా గుర్తించగలిగామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆ బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్నట్లు జే కూన్ వెల్లడించారు.

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో లోయలో పడిన వాహనం

- 11 మంది మృతి

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్‌గిత్-బాల్టిస్తాన్ ప్రాంతంలో ఓ వాహనం లోయలో పడింది. పర్వత ప్రాంతాల్లోని రోడ్డు మీద నుంచి ఆ వాహనం జారి లోయలో పడడంతో సుమారు 11 మంది మృతి చెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. గురువారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు అధికారులు చెప్పారు. డ్రైవర్ అదుపు తప్పడంతో ప్రమాదం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. శుక్రవారం ఉదయం కూడా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. 11 మృతదేహాలతో పాటు గాయపడ్డ ప్రయాణికులను సమీప ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన పట్ల స్థానిక మంత్రి అంజద్ హుస్సేన్ సంతాపం తెలిపారు. గాయపడ్డవారికి ఉత్తమ వైద్యం అందించాలని ఆదేశించారు. ఆక్రమిత్ కశ్మీర్ రోడ్డు రవాణా వ్యవస్థ మరీ దుర్భరంగా ఉంది. చట్టాల అమలు సరిగా ఉండదు, డ్రైవింగ్ పద్ధతులు కూడా అదుపులో ఉండవు. గత వారం తూర్పు పాకిస్థాన్‌లో బస్సు, ట్రక్కు ఢీకొన్న ఘటనలో 11 మంది మృతి చెందగా 33 మంది గాయపడ్డారు.



‘చైనా చిప్స్’ వివాదం

- **అమెరికా వాణిజ్య మంత్రి పదవికి ఎసరు!**
- **ఎన్విడియా మాజీ సీఈవో జెన్సన్ హువాంగ్ వ్యవహారంతో శ్వేతసౌధంలో ప్రకంపనలు**



వాషింగ్టన్: టెక్ దిగ్గజం ఎన్విడియా సీఈవో పదవికి జెన్సన్ హువాంగ్ రాజీనామా వ్యవహారం ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గంలోని ఓ కీలక మంత్రి మెడకు చుట్టుకుంటోంది. అత్యంత శక్తిమంతమైన ఏఐ చిప్స్‌ను చైనాకు ఎగుమతి చేయకుండా అడ్డుకోవడంలో అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ కాలయాపన చేశారంటూ తీవ్ర విమర్శలు చెలరేగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను పదవి నుంచి తొలగించే అంశంపై శ్వేతసౌధంలో అంతర్గతంగా చర్చలు జరుగుతున్నట్టు అంతర్జాతీయ వార్తా సంస్థలు కథనాలు వెలువరించాయి.

అసలేం జరిగింది?

చైనా గూఢచారిగా అనుమానిస్తున్న ఓ మహిళతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో... జాతీయ భద్రతా కారణాల రీత్యా ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే సదరు మహిళ పనిచేస్తున్న సంస్థకు బిలియన్ల డాలర్ల విలువైన అధునాతన చిప్స్ విక్రయించేందుకు వాణిజ్య శాఖ అనుమతించడం, ఆ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడంలో లుట్నిక్ జాప్యం చేయడం ఇప్పుడు వివాదాస్పదమైంది. చిప్స్ ఎగుమతుల నియంత్రణ విషయంలో లుట్నిక్ వ్యవహరించిన తీరును అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ సైతం తప్పుపట్టారు. రిపబ్లికన్ పార్టీ సెనెటర్ జాన్ కెన్నెడీ స్పందిస్తూ... “లుట్నిక్ పదవిలో కొనసాగాలా, వద్దా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. కానీ, దేశ భద్రతకు జరిగిన నష్టంపై ఆయన కచ్చితంగా కాంగ్రెస్ (పార్లమెంట్) ఎదుట హాజరై వివరణ ఇవ్వాల్సిందే” అని స్పష్టం చేశారు. మరో సెనెటర్ టామ్ కాటన్ స్పందిస్తూ.. చైనా సంస్థ సీఎక్స్ఎంటీని అమెరికా మార్కెట్ నుంచి తక్షణం నిషేధించాలని లుట్నిక్‌ను కోరారు.

వైట్‌హౌస్ వివరణ: లుట్నిక్ ఉద్వాసనపై ఊహాగానాలు జోరుగా సాగుతున్న వేళ, శ్వేతసౌధం ప్రతినిధి ఒకరు స్పందిస్తూ... మంత్రి లుట్నిక్ పనితీరుపై అధ్యక్షుడు ట్రంప్‌నకు పూర్తి విశ్వాసం ఉందని పేర్కొనడం గమనార్హం. మరోవైపు ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు కాంగ్రెస్ కమిటీలు సిద్ధమవుతున్నాయి.

రక్షణ మంత్రిని మందలించిన సైనికుడికి...

ఆర్మీ అత్యున్నత పురస్కారం



వాషింగ్టన్: అమరుల సమాధి వద్ద మాట్లాడుతుండగా తనను వారించిన సాధారణ సైనికుడికి అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ అత్యున్నత పురస్కారం అందజేశారు. ‘జాయింట్ సర్వీస్ కమెండేషన్ మెడల్’ను ఆ సైనికుడికి బహుకరించినట్లు పెంటగాన్ వెల్లడించింది. ఈ నెల 11న అజ్ఞాత సైనికుల సమాధి వద్ద తన విధులను అత్యంత నిబద్ధతతో నిర్వహించినందుకు గాను ఈ గౌరవం దక్కినట్లు అధికారులు తెలిపారు. ఆర్లింగ్టన్‌లోని నేషనల్ సెమిట్రీలో వెటరన్స్ డే అత్యంత వైభవంగా జరిగింది. ఇందులో అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, ఆయన సతీమణి జెన్నిఫర్, చీఫ్ ఆఫ్ స్టాఫ్ రికీబురియా, డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ప్యాట్రిక్ వీపర్ తదితరులు పాల్గొన్నారు. వీరంతా కలిసి అమరుల సమాధి వద్ద నివాళులు అర్పించి గ్రూప్ ఫొటో దిగారు. అనంతరం వారంతా ఏదో మాట్లాడుకుంటూ బిగ్గరగా నవ్వారు. ఇది గమనించిన అక్కడ గార్డ్‌గా ఉన్న సైనికుడు, ఆ పవిత్ర స్థలంలో నిశ్శబ్దంగా ఉండాలంటూ రక్షణ మంత్రి బృందాన్ని మందలించాడు. ఆ సైనికుడు చూపిన వృత్తి ధర్మం, నిబద్ధతకు ముగ్ధుడైన రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్వయంగా ఆయన్ను అభినందించి ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఆ తర్వాత అక్కడ విధులు నిర్వహిస్తున్న ఆర్మీ యూనిట్ సభ్యులందరినీ కలిసి హెగ్సెత్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

అంతరిక్షంలో అద్భుతం

90 కోట్ల గెలాక్సీలను ఆవిష్కరించిన ‘యూక్లిడ్ టెలిస్కోప్’



పారిస్: విశ్వాంతరాళంలో దాగివున్న మహా అద్భుతాలను యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ‘యూక్లిడ్ టెలిస్కోప్’ కళ్ళకు కట్టినట్లు ఆవిష్కరించింది. ఈ టెలిస్కోప్ సుమారు 13 నెలల పాటు సేకరించిన విలువైన సమాచారాన్ని క్రోడీకరించి శాస్త్రవేత్తలు ‘డేటా రిలీజ్-1 ఫౌండేషన్’ పేరిట విడుదల చేశారు. విశ్వం యొక్క అతిపెద్ద 3డీ మ్యాప్‌ను రూపొందించే దిశగా ఇది ఒక కీలక మైలురాయి అని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ భారీ డేటాలో ఏకంగా 90 కోట్లకు పైగా గెలాక్సీల దృశ్యాలు స్పష్టంగా దర్శనమిచ్చాయి. వీటితో పాటు సుమారు 6 కోట్ల క్వాసార్లు, 15వేలకు పైగా గ్రావిటేషనల్ లెన్సింగ్ ఆనవాళ్లను గుర్తించారు. భూమికి దాదాపు 1.20 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న ‘మెస్సియర్ 81’ అనే స్పైరల్ గెలాక్సీ దృశ్యాలు ఈ విడుదలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భూమికి సుమారు 80 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న వందలాది గెలాక్సీల సమూహం ‘అబెల్ 3128’ కూడా అత్యంత స్పష్టంగా కనిపిస్తోంది. ఆకాశంలో దాదాపు 9,500 పూర్ణ చంద్రుల విస్తీర్ణానికి సమానమైన ప్రాంతాన్ని స్కాన్ చేసి ఈ సమాచారాన్ని సేకరించారు. డార్క్ మ్యాటర్, డార్క్ ఎనర్జీ రహస్యాలను ఛేదించడానికి ఈ డేటా ఎంతగానో దోహదపడుతుందని అంతరిక్ష పరిశోధకులు వెల్లడించారు.

ఆరేసిన మ్యాట్ హెన్రీ

89 పరుగులకే కుప్పకూలిన భారత్ - నాలుగో వన్డేలో 244 రన్స్‌తో కివీస్ భారీ విజయం

మౌంట్ మౌంగనుయి: భారత్‌తో జరిగిన నాలుగో వన్డేలో న్యూజిలాండ్ జట్టు 244 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 2-1తో నిలిచింది. కివీస్ బౌలర్ మ్యాట్ హెన్రీ షాకిచ్చాడు. తొలి ఓవర్‌లోనే అతను ముగ్గురు బ్యాటర్లను డకౌట్ చేసి ఇండియా ఆశల్ని దెబ్బతీశాడు. సూపర్ బౌలింగ్‌తో ఆకట్టుకున్న హెన్రీ ఈ మ్యాచ్‌లో ఆరు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 333 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కివీస్ బ్యాటర్ యంగ్ అత్యధికంగా 125 రన్స్ చేసి ఔటయ్యాడు. అయితే ఛేజింగ్‌లో భారత్ చితికిలపడింది. హెన్రీ తన ఫస్ట్ ఓవర్‌లోనే రోహిత్, కోహ్లీ, అయ్యర్‌లను డకౌట్ చేశాడు. ఇక ఆ తర్వాత ఇండియా కోలుకోలేకపోయింది. ఇషాన్ కిషన్ అత్యధికంగా 27 రన్స్ చేశాడు. అక్షర్ 21, నమన్ 21 రన్స్ చేసినా.. ఇండియా క్రమంగా వికెట్లను కోల్పోయింది. భారీ లక్ష్య ఛేదనలో వెనుకబడ్డ భారత్.. 26.4 ఓవర్లలో 89 రన్స్‌కే ఆలౌటైంది. భారీ తేడాతో భారత్ ఓడడం చాన్నాళ్ల తర్వాత చోటుచేసుకుంది. వన్డే మ్యాచ్‌లో చివరిసారిగా 2000 అక్టోబరులో శ్రీలంక చేతిలో ఇండియా 245 రన్స్ తేడాతో ఓటమి చవిచూసింది. 26 ఏళ్ల తర్వాత మళ్లీ ఇవాళ భారీ తేడాతో ఓడింది.





యూత్ ఒలింపిక్స్‌లో 'స్వర్ణ' భారత్

చరిత్ర సృష్టించిన బాక్సర్లు అంబేకర్, గుంజన్

డకార్ (సెనెగల్): యూత్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు సాధించిన భారత బాక్సర్లుగా లైరెన్‌లక్‌పమ్ అంబేకర్ మీటీ, గుంజన్ చరిత్ర సృష్టించారు. గురువారం హోరాహోరీగా జరిగిన పురుషుల 50 కిలోల ఫైనల్లో అంబేకర్ 3-2తో క్రిస్టియన్ జుబాని (ఐర్లాండ్)ని ఓడించి దేశానికి తొలి బంగారు పతకాన్ని అందించాడు. 2010లో శివ థాపా రజతం తర్వాత యూత్ ఒలింపిక్స్ బాక్సింగ్‌లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన. మహిళల 48 కిలోల ఫైనల్లో గుంజన్ 5-0తో బౌతైనా బెన్సెలా (అల్జీరియా)ని చిత్తు చేసింది. ఈ క్రీడల్లో పతకం సాధించిన తొలి భారత మహిళా బాక్సర్‌గా 17 ఏళ్ల గుంజన్ రికార్డులకెక్కింది.

వావ్... వివాన్

రజతంతో మెరిసిన భారత షూటర్

ఒలింపిక్ బెర్త్ కన్ఫర్మ్



దోహా: భారత షూటర్ వివాన్ కపూర్‌కు ప్రపంచ టైటిల్ త్రుటిలో చేజారింది. అయితేనేం ఇక్కడ జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో రజతంతో మెరిసిన వివాన్ 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ బెర్త్‌ను అందించాడు. ట్రాప్ విభాగం ఫైనల్లో కపూర్, కువైట్‌కు చెందిన అబ్దుల్ రహ్మాన్... 29 పాయింట్లు స్కోరు చేసి సమంగా నిలిచారు. దాంతో షూటాఫ్ అనివార్యం కాగా 2-3తో ఓడిన వివాన్ రజతంతో సరిపెట్టుకున్నాడు. అయితే కపూర్ రజత పతకం దరిమిలా 2028 విశ్వ క్రీడల్లో భారత్‌కు బెర్త్ లభించింది. క్వి యింగ్ (చైనా) కాంస్యం సొంతం చేసుకున్నాడు. రాబోయే ఒలింపిక్స్‌కు షూటింగ్‌లో భారత్‌కిది మూడో బెర్త్ కావడం విశేషం. కాగా... కర్ణీసింగ్ (రజతం), మానవ్‌జీత్ సింగ్ సంధూ (స్వర్ణం), జొరావర్ సింగ్ సంధూ (కాంస్యం) తర్వాత ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పతకం నెగ్గిన నాలుగో భారత ట్రాప్ షూటర్‌గా వివాన్ కపూర్ రికార్డు నెలకొల్పాడు.

బ్యాటర్లపై గంభీర్ అసంతృప్తి... వైఫల్యంపై ఆందోళన

న్యూజిలాండ్‌తో నాలుగో వన్డేలో టీమిండియా ఘోర పరాజయంపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. భారత బ్యాటర్లు కేవలం 89 పరుగులకే ఆలౌట్ అవ్వడంపై స్పందించాడు. సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ డకౌట్‌గా వెనుదిరగడంపై పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ బౌలర్ మ్యాట్ హెన్రీ 6 వికెట్లతో చెలరేగిన సంగతి తెలిసిందే. అతడు వేసిన బంతులు ఆడలేనివేమీ కాదని.. బ్యాటర్లే వాటిని ఎదుర్కోవడంలో విఫలమయ్యారని గంభీర్ స్పష్టం చేశాడు.

మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన గంభీర్... హెన్రీ బౌలింగ్‌ను సాకుగా చూపించేందుకు నిరాకరించాడు. 'అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడలేని బంతులంటూ ఏమీ ఉండవు. తొలి పది ఓవర్లను జాగ్రత్తగా ఎదుర్కోవాల్సింది. మ్యాట్ హెన్రీ అద్భుతంగా బౌలింగ్ వేశాడు. కానీ వాటిని ఎదుర్కొనే సామర్థ్యం మన బ్యాటర్లకు ఉండాలి. 89 పరుగులకే ఆలౌట్ అయితే



ఆందోళన చెందకుండా ఎలా ఉంటాం? ఇవి ప్రపంచ కప్‌లో ఎదురయ్యే పరిస్థితులకు దగ్గరగా ఉండే పిచ్‌లు. గత మ్యాచ్‌లోనూ ఏడు వికెట్లు కోల్పోయాం. ఇది కచ్చితంగా ఆందోళన కలిగించే విషయమే. రెండో వన్డేలోనూ 111 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయాం. ఇది కొంత ఆందోళన కలిగిస్తోంది. మానసికంగా, నైపుణ్యపరంగా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ఇలాంటి పరిస్థితుల్లో 35-40 పరుగులకు వికెట్ కోల్పోకుండా ఉండటం కూడా మంచి ఆరంభమే. మనకు అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. చివరి మ్యాచ్‌లో పరిస్థితులకు తగ్గట్టుగా ఆడతారని ఆశిస్తున్నా' అని గంభీర్ పేర్కొన్నాడు.

బౌలర్లపై ప్రశంసలు..

'ఆకిబ్ నబీ దురదృష్టవశాత్తూ విల్ యంగ్ వికెట్‌ను తీయలేకపోయాడు. ఆ క్యాచ్ పట్టి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ ఇప్పుడు వెనక్కి తిరిగి ఆలోచించడం వల్ల ప్రయోజనం లేదు. మనం క్యాచ్‌లు వదిలేశాం. దానికి మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. మన బౌలింగ్ విభాగం పట్ల ప్రతి ఒక్కరూ గర్వపడాలి. నేను సాంకేతిక అంశాల్లోకి వెళ్లదలచుకోలేదు. బంతి పెద్దగా పక్కకు కదలలేదు. బంతి కదలికను ఎదుర్కోవడం బ్యాటర్ బాధ్యత. సీమ్ కంటే బౌలర్లు బంతులు వేసిన ప్రాంతాలు, లెంగ్త్‌లే మనకు సమస్యలు సృష్టించాయి. కివీస్ బౌలర్లు సంధించిన బంతులకు బ్యాటర్లు క్రీజులోనే ఉండిపోయారు' అని గంభీర్ వ్యాఖ్యానించాడు.

అరుదైన గౌరవం.. హర్మన్‌ప్రీత్ కౌర్ మైనపు విగ్రహం ఆవిష్కరణ

భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, 2025 వన్డే ప్రపంచ కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అరుదైన గౌరవం దక్కింది. జైపూర్‌లోని నహర్‌గఢ్ హిస్టారికా మ్యూజియంలో ఆమె మైనపు విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హర్మన్ ప్రత్యేక అతిథిగా హాజరైంది. కాగా త్వరలోనే ఈ మైనపు విగ్రహాన్ని మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచనున్నారు. తన మైనపు విగ్రహాన్ని చూసిన హర్మన్‌ప్రీత్ కౌర్ ఆనందం వ్యక్తం చేసింది. ఇది తనకు ఎంతో గర్వకారణమైన సందర్భమని పేర్కొంది. ఈ విగ్రహాన్ని ఎంతో శ్రద్ధతో రూపొందించిన కళాకారులు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపింది. 2025 నవంబరులో హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో భారత మహిళల జట్టు తొలిసారిగా వన్డే ప్రపంచ కప్‌ను ముద్దాడిన సంగతి తెలిసిందే. ఈ విజయంతో భారత మహిళల క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ చారిత్రాత్మక విజయానికి గుర్తుగా జైపూర్ వ్యాక్స్ మ్యూజియం ఆమె మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్టు అప్పట్లో ప్రకటించింది. ఆ ప్రకటనకు అనుగుణంగా ఇప్పుడు విగ్రహాన్ని రూపొందించి ఆవిష్కరించారు. త్వరలోనే నహర్‌గఢ్ మ్యూజియంలో సందర్శకులకు ఇది అందుబాటులోకి రానుంది.





అర్జున్, ప్రజ్ఞానంద గేమ్‌లు డ్రా

బుడాపెస్ట్: టోటల్ చెస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టూర్ పైలట్ టోర్నీలో ఫాస్ట్ క్లాసికల్ విభాగాన్ని అర్జున్ ఇరిగేశి, ప్రజ్ఞానంద డ్రాలతో మొదలుపెట్టారు. గ్రూప్-డిలో హన్స్ నీమన్ (అమెరికా)తో రెండు గేమ్‌లను అర్జున్ డ్రాగానే ముగించాడు. గ్రూప్-బిలో విన్సెంట్ కీమర్ (జర్మనీ)తో ప్రజ్ఞానంద రెండు గేమ్‌ల్లో పాయింట్ పంచుకున్నాడు. గ్రూప్-డిలో మాక్సిమ్ లాగ్రెవ్ (ఫ్రాన్స్)తో తొలి గేమ్‌లో ఓడిన వైశాలి.. రెండో గేమ్‌ను డ్రా చేసుకుంది. ప్రపంచ నెం.1 మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే).. అనీష్ గిరి (నెదర్లాండ్స్)తో తొలి రెండు గేమ్‌లను డ్రాగా ముగించాడు.

హెన్రీకి కోహ్లీ గిఫ్ట్

మైదానంలో ప్రత్యర్థులపై ఆధిపత్యం ప్రదర్శించే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. మైదానం బయట మాత్రం తన స్పోర్ట్స్‌మన్‌షిప్‌తో మరోసారి అభిమానుల మనసులు గెలుచుకున్నాడు. న్యూజిలాండ్‌తో నాలుగో వన్డేలో తనను అద్భుతమైన బంతితో బోల్తా కొట్టించిన కివీస్ పేసర్ మ్యాట్ హెన్రీకి కోహ్లీ స్పెషల్ గిఫ్ట్ ఇచ్చాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం హెన్రీని కలిసిన విరాట్.. తన జెర్సీని అతడికి బహూకరించాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



అదృష్టం కలిసొచ్చింది: హెన్రీ

మ్యాచ్ అనంతరం మ్యాట్ హెన్రీ తన ప్రదర్శనపై స్పందించాడు. బౌలింగ్‌కు వాతావరణ పరిస్థితులు కూడా సహకరించాయని తెలిపాడు. 'అవును.. ఇది కొంచెం విచిత్రంగా అనిపిస్తోంది కదా! గాలి చాలా బలంగా వీస్తోంది. అందుకే నా ప్రణాళికను సాధ్యమైనంత సులభంగా అమలుపర్చాను. కొంత అదృష్టం కూడా కలిసొచ్చింది. ఒక బంతి కొంచెం తక్కువ ఎత్తులో వచ్చింది. గాలి కూడా నా బౌలింగ్‌కు సహకరించి ఉండొచ్చు. గాలి దిశను బట్టి చూస్తే బంతి స్వింగ్ గురించి నేను మరీ ఎక్కువగా ఆలోచించలేదు. తొలి బంతి నుంచే నా బలాలను నమ్ముకుని వికెట్లను లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేయాలనుకున్నాను. కొత్త బంతితో బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టడానికి మాకు చిన్న అవకాశం ఉంటుందని తెలుసు. తొలి ఓవర్లో బంతి ఇలా అనూహ్యంగా కదిలితే బ్యాటర్లకు ఎదుర్కోవడం చాలా కష్టం' అని హెన్రీ వివరించాడు.

చైతన్య రథం
సినిమా
శనివారం 14 నవంబరు 2026 IX

నా పాదాలకు నమస్కరించారు..

ఆ క్షణం కన్నీళ్లు ఆగలేదు: సాయిపల్లవి



ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించిన 'రామాయణ' చిత్రంలో సీత పాత్రలో ఒదిగిపోయిన ప్రముఖ నటి సాయిపల్లవి ఆ సినిమా షూటింగ్ సమయంలో ఎదురైన ఓ అరుదైన, భావోద్వేగపూరిత అనుభవాన్ని తాజాగా పంచుకున్నారు. ఒక కీలక సన్నివేశం చిత్రీకరణ పూర్తయిన వెంటనే తన డైలాగ్ కోచ్ వచ్చి తన పాదాలకు నమస్కరించారని, ఆ ఊహించని ఘటనతో తాను కన్నీళ్లు పెట్టుకున్నట్లు సాయిపల్లవి వెల్లడించారు. 'నా డైలాగ్ కోచ్ చేసిన పనికి నేను ఒక్కసారిగా ఆశ్చర్య పోయాను. ఎదుట ఉన్నది నటి సాయి పల్లవి అని ఆమెకుతెలుసు. కానీ తాను ప్రతిరోజూ భక్తితో పూజించే సీతాదేవి రూపంలో నన్ను చూసినప్పుడు ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆ సమయంలో ఆమె నన్ను ఒక నటిగా కాకుండా,కేవలం ఆపవిత్రమైన పాత్రపై ఉన్న అపారమైన ప్రేమను, భక్తిని మాత్రమే చాటుకోవాలనుకున్నారు' అని వివరించారు.

'ఆమె అలా నా పాదాలకు నమస్కరించగానే నాకు కన్నీళ్లు ఆగలేదు. 'మీరు అసలు ఏం చేస్తున్నారు?' అని ఆమెను అడిగాను. సరిగ్గా ఆ క్షణమే ఈ సీత పాత్ర ఎంతోమంది ప్రేక్షకుల మనసులకు లోతుగా హత్తుకుంటుందని నాకు అర్థమైంది. ఇంతటి గొప్ప ప్రేమను, గౌరవాన్ని పొందడం నిజంగా నా అదృష్టం" అంటూ సాయిపల్లవి ఆనందం వ్యక్తం చేశారు. కాగా, ప్రేక్షకుల విశేష ఆదరణతో 'రామాయణ' చిత్రం ఇప్పటికే రూ.1,000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రికార్డులు సృష్టిస్తోంది.


ఎన్టీఆర్ 'గాడ్ ఆఫ్ వార్'పై క్లారిటీ..



టాలీవుడ్‌లో ప్రస్తుతం భారీ అంచనాలు నెలకొల్పిన ప్రాజెక్టుల్లో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కనున్న 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచే అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. భారీ బడ్జెట్‌తో, విభిన్నమైన కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే కొంతకాలంగా ఈ ప్రాజెక్ట్ విషయంలో పలు రకాల వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాణ సంస్థ హారికా హాసిని క్రియేషన్స్ మధ్య విభేదాలు వచ్చాయని, ఆయన ఈ సినిమా నుంచి తప్పుకున్నారనే ప్రచారం అభిమానులను కలవరపెట్టింది. తాజాగా మేకర్స్ విడుదల చేసిన ఓ ఫొటోతో ఈ వార్తలకు చెక్ పడినట్లయింది.

ఇంట్లో కూర్చొని విశ్రాంతి తీసుకుంటే ఎలా?

తాతయ్య మాటలే నన్ను నడిపించాయి: ఉపాసన



విశాఖపట్నం: వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి, నేడు అపోలో హాస్పిటల్స్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా రాణించడానికి తన తాతయ్య (డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి) చెప్పిన స్ఫూర్తిదాయక మాటలే ప్రధాన కారణమని ప్రముఖ పారిశ్రామికవేత్త, సినీ నటుడు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల తెలిపారు. విశాఖపట్నంలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా 'యంగ్ ఆంధ్ర –థ్రైవింగ్ ఆంధ్ర' అంశంపై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ వేదికపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో నిర్వహించిన ముఖాముఖిలో తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన వ్యాపార ప్రయాణం గురించి ఉపాసన మాట్లాడుతూ.. 'నువ్వు ఈ కుటుంబంలో పుట్టావు. పెళ్లి చేసుకుని మరో కుటుంబంలోకి వెళ్తావు. నీకు అవకాశాలు వచ్చినప్పుడు వాటిని సద్వినియోగం చేసుకోకుండా ఇంట్లో కూర్చొని విశ్రాంతి తీసుకుంటే ఎలా? వచ్చిన అవకాశాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని సమాజంపై నీదైన ముద్ర వేయాలి, ప్రభావం చూపించాలి' అని మా తాతయ్య నాతో చెప్పారు అని గుర్తు చేసుకున్నారు.

ఆస్తుల విభేదాలు రాకూడదనే....

"తాతయ్య చెప్పిన ఆ మాటలు నాపై ఎంతో ప్రభావం చూపాయి. అప్పటి నుంచీ ఇంట్లో ఖాళీగా ఉండకుండా ప్రతిరోజూ ఎంతో ఉత్సాహంతో పనిచేయాలని గట్టిగా నిర్ణయించుకున్నాను. అంతే కాకుండా కుటుంబ సభ్యుల మధ్య ఆస్తుల విషయంలో భవిష్యత్తులో ఎలాంటి విభేదాలు రాకూడదనే ఉద్దేశంతోనే మా తాతయ్య ఈ పని విధానాన్ని తీసుకొచ్చారు" అని ఉపాసన వివరించారు. ఈ సందర్భంగా ఇద్దరి తాతయ్యల గొప్పతనాన్ని గుర్తుచేసుకుంటూ లోకేష్, ఉపాసన మధ్య సాగిన సరదా సంభాషణ సభికులను విశేషంగా ఆకట్టుకుంది.

22 కిలోల బరువు తగ్గిన కీరవాణి

ప్రశంసలు కురిపించిన అనుపమ్ ఖేం



ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఏకంగా 22 కిలోల బరువు తగ్గి సరికొత్త మేకోవర్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయనలో వచ్చిన ఈ అనూహ్య మార్పును చూసి బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ విస్మయం వ్యక్తం చేశారు. ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ఆయన తన మిత్రుడు కీరవాణిని ప్రత్యేకంగా కలుసుకున్నారు.

కీరవాణి బరువు తగ్గక ముందు, తగ్గిన తర్వాత తీసిన ఫొటోలతో పాటు ఆయనతో కలిసి దిగిన చిత్రాలను అనుపమ్ ఖేర్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ ఆసక్తికరవ్యాఖ్యలు చేశారు. "నా ప్రియమైన స్నేహితుడు కీరవాణి ఏకంగా 22 కిలోల బరువు తగ్గారు. ఆయన పట్టుదల నిజంగా ఎంతో స్ఫూర్తిదాయకం. హైదరాబాద్ పర్యటనలో ఆయన్ను కలవడం ఎంతో ఆనందాన్నిచ్చింది. మునుపటి కంటే ఎంతో ఉత్సాహంగా, కొత్త శక్తితో కనిపించారు. ఆయన్ను ఇంత సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో చూడటం నాకు గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు.

"కీరవాణి గారూ.. సంగీతంలో మీరు ఒక మేధావి. ఏకాగ్రత, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమేనని ఇప్పుడు నిరూపించారు. మీ జీవితంలో ప్రారంభమైన ఈ కొత్త అధ్యాయం ఇలాగే ఎందరికో స్ఫూర్తినివ్వాలని కోరుకుంటున్నా" అంటూ అనుపమ్ ఖేర్ అభినందనలు తెలిపారు.

కంగనా-రవిబాబు మూవీ

టైటిల్ టీజర్ రిలీజ్



నటి కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో టాలెంటెడ్ డైరెక్టర్ రవిబాబు దర్శకత్వంలో ఓ హారర్ సినిమా తెరకెక్కుతోంది. 'స్కేరీ పిక్చర్' పేరుతో రానున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై డి.సురేష్‌బాబు నిర్మిస్తుండగా ప్రముఖ హీరో కమ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటి కీలక భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. న్యూఢిల్లీలో జరిగిన'హారర్‌కాన్ ఇండియా' వేదికగా రానా ఈ సినిమా వివరాలను వెల్లడించగా తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కంగనా రనౌత్ చివరిసారిగా 2009లో ప్రభాస్ సరసన పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఏక్ నిరంజన్' చిత్రంలో నటించారు. సరిగ్గా 17 ఏళ్ల తర్వాత ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండటంతో ఇది టాలీవుడ్‌లోకి ఆమె రీఎంట్రీగా ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఇది ప్రముఖ తెలుగు దర్శకుడు రవిబాబు తెరకెక్కిస్తున్న హిందీ చిత్రంగా తెలుస్తోంది. ఈ సినిమా ద్వారా రవిబాబు కూడా బాలీవుడ్ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. విభిన్నమైన హారర్, థ్రిల్లర్ చిత్రాలు తీయడంలో ప్రత్యేక గుర్తింపు ఉన్న రవిబాబు దర్శకత్వంలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను 2027లో థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

'దాదా ధమాకా' వచ్చేసింది



నందమూరి బాలకృష్ణ కథా నాయకుడిగా, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'దాదా'. ఈ సినిమాలో బాలయ్యకు జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తుండగా మంచు మనోజ్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. డిసెంబరు 24న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం మూవీ ఫస్ట్ సింగిల్ 'దాదా ధమాకా' పాటను మేకర్స్ విడుదల చేశారు. ఈ ప్రత్యేక గీతంలో బాలీవుడ్ భామ నర్గీస్ ఫక్రీ తన డ్యాన్స్‌తో మెరిశారు. మాస్ బీట్‌తో సాగే ఈ పాట విడుదలైన కొద్దిసేపటికే అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో సందడి చేస్తోంది.